తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-11-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 278, పేజీలు : 10+4 వెల : 6.50





సోమవారం న్యూఢిల్లీలో నర్సింగ్ సిబ్బందికి నేషనల్ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులు ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# కోటా సబబే

≫ తమున్న 50 శాతం రిజర్వేషన్ల పరిధి దాటుతుందన్నది ప్రధాన అభ్యంతరం. రిజర్వేషన్లపై ఇందిరాసాహ్నీ తీర్పుద్వారా విధించిన 50 శాతం సీలింగ్ పరిమితిని అగ్రవర్ణపేదలకోటా ఉల్లంఘించలేదని ముగ్గురు న్యాయమూర్తులు పేర్కొన్నారు. రాష్ట్రం అన్నింటిని కలుపుకొని సమానత్వసమాజం కోసం మార్చిలో ఎప్పటికప్పుడుప్రత్యేకనిబంధనలు చేయవచ్చని, ఇడబ్ల్యుఎస్‌కోటా పై ఈముగ్గురు కూడా పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన చర్యను సమర్థించదగినదేనన్నారు. ప్రైవేట్ అన్ ఎయిడెడ్ సంస్థలకు అగ్రవర్ణ పేదలకోటాను వర్తింపచేయడం రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణక్రమాన్ని ఉల్లంఘించలేదని వారన్నారు. చీఫ్‌జస్టిస్ యుయులలిత్ తన చివరి పనిదినంరోజున కీలక తీర్పును వెలువరించే బెంచ్‌కు అధ్యక్షత వహించారు. జస్టిస్ ఎస్ రవీంద్రభట్‌యొక్క మైనార్టీ అభిప్రాయంతో ఆయన ఏకీభవించారు. ఆర్థిక ప్రనమాణాల ఆధారంగా రిజర్వేషన్లను ప్రత్యేకంగా అనుమతించదగినవేనని అన్నారు. అయితే సమానత్వంతో పేదలను మినహాయించినందున రాజ్యాంగసవరణలను కొట్టివేయాలని, వారన్నారు. అయితే దీనివల్ల వెనుకబడిన తరగతులకు డబుల్ ప్రయోజనాలుంటాయన్న వాదనను కూడా తెచ్చారు. అయితే ప్రభుత్వం విచక్షణతో అధ్యయనంచేసి నిరుపేదలకు ఆర్థికంగా బలహీనవర్గాలకు ఈ రిజర్వేషన్ల ప్రత్యేకకేటాయింపులు చేయవచ్చని అభిప్రనాయపడ్డారు. ఇది ఎంతమాత్రం రాజ్యాంగ ఉల్లంఘన కిందకు రాదని పేర్కొన్నారు. ఏడురోజులపాటు రాజ్యాంగధర్మాసనం వివిధ వర్గాల వాదనలనువిన్నతర్వాత సెప్టెంబరు 27వ తేదీన తీర్పుకోసం వాయిదావేసింది. తదనంతరం సుదీర్ఘ విచారణ తర్వాత సోమవారం తన తీర్పును వెల్లడించింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ ఎన్నికల్లో అధికార బిజెపి ఓటమి తర్వాత వెంటనే 103వ రాజ్యాంగసవరణద్వారా 2019 జనవరిలో కేంద్రం ఆమోదించింది. ఈ కోటాను పలువురు సుప్రీంకోర్టులో సవాల్‌చేసారు. ఐదుగురు న్యాయమూర్తుల విస్తృత ధర్మాసనం సుదీర్ఘవిచారణజరిపింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయులలిత్; జస్టిస్ దినేశ్ మహేశ్వరి, జస్టిస్ ఎస్?రవీంద్రభట్, జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ జెజి పార్దీవాలాలతోకూడిన ఐదుగురుసభ్యుల రాజ్యాంగ ధర్మాసనం విచారణనుపూర్తిచేసి తీర్పును రిజర్వులో ఉంచింది. ధర్మాసనంలోని నలుగురు న్యాయమూర్తులు 10శాతం కోటాను సమర్థించగా మరొక్క న్యాయమూర్తిమాత్రం భిన్నమైన తీర్పురాసారు. చివరిగా ధర్మాసనం మెజార్టీ న్యాయమూర్తులు సమర్థించడంతో తీర్పు కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగానే వచ్చింది.

# వ్యవసాయంలో 'ప్లాంట్ డాక్టర్లు'

≫హేతుబద్ధతతో వాటిని అందుబాటులోకి తీసుకురావాలి దీనిపై మ్యాపింగ్ చేయాలని అధికారులకు సిఎం పెట్టండి. జిల్లాకు ఒక ప్రాసెసింగ్ యూనిట్ కూడా పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు.,విత్తనం నుంచి పంట అమ్ముకునే వారికే కాకుండా విత్తనం వేసినా పండని పరిస్థితులు ఉన్నప్పుడు కరువు,వర్షాలు, వరదల వల్ల పంట నష్టపోయినా రైతుకు అండగా ఉండేందుకు ప్రభుత్వం మనస్సు పెడుతుందన్నారు.తమది రైతు పక్షపాత ప్రభుత్వమని నిస్సందేహంగా చెబుతున్నామన్నారు.అందుకే రైతులకు తమ ప్రభుత్వం ఖర్చుకు వెనుకంజ వేయకుండా అండగా నిలిచివుంటుందన్నారు. ఏమాత్రం పంట నష్టం జరిగినప్పటికి ప్రభుత్వమే ఆ నష్టాన్ని భరిస్తోందన్నారు.పంటల బీమా చెల్లించడమనేది రైతులకు గుదిబండ మాదిరిగా మారకూడదనే ఉద్దేశంతో రైతుల బీమా మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు.ప్రభుత్వం రైతులకు అన్ని సమయాల్లోను అండగా ఉంటుందన్నారు.రాష్ట్రంలోని కోటి ఎకరాలను పంటల బీమా పరిధిలోకి తీసుకుని వచ్చామన్నారు, రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు బహుళ ప్రయోజనాన్ని కల్పిస్తున్నామన్నారు,.రైతులకు పంట సాగు ప్రణాళిక,పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పింపు,మార్కెటింగ్ వ్యవస్థ విషయంలో పూర్తి స్వేఛ్చను ఇస్తున్నామన్నారు.రైతులు తాము పండించిన పంటకు స్థానికంగా మార్కెటింగ్ కల్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు,ప్రత్యమ్నాయ పంటలపై రైతులకు అవగాహన, సాగు చేసేవారికి తగిన తోడ్పాటు అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. బోర్ల కింద వరికి బదులు ప్రత్యమ్నాయ పంటలు సాగు అయ్యేలా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యమ్నాయ పంటల వల్ల రైతులకు మంచి ఆదాయం వచ్చేలా చూడాలి. వరి పండిస్తే.. వచ్చే ఆదాయం మిల్లెట్స్ పండిస్తే కూడా వచ్చేలా చూడాలి. దీనికోసం రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ఈ అంశంపై సరైన అధ్యయనం చేసి రైతులకు అండగా నిలవాలి. మిల్లెట్స్ పండించినా రైతులకు మంచి ఆదాయం వచ్చే విధానాలు ఉండాలి. మిల్లెట్స్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి. మిల్లెట్స్‌ను అధికంగా సాగుచేస్తున్న ప్రాంతాల్లో ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. దీంతోపాటు సహజ పద్ధతుల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వాలని" సిఎం వైఎస్ జగన్ అన్నారు. సేంద్రియ, ప్రకృతి సేద్యంపై రైతుల్లో అవగాహన పెంచాలి. రసాయన ఎరువులు, పురుగుమందులు స్థానే ప్రత్యమ్నాయంగా సేంద్రీయ పద్దతుల ద్వారా పంటసాగును ప్రోత్స హించాలి. రసాయనాలు లేని సాగుమీద మంచి విధానాలను తీసుకురండి. ఆర్బీకే యూనిట్‌గా ఆర్గానిక్ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలి.ఆర్బీకే పరిధిలో ఏర్పాటు చేస్తున్న సిహెచ్‌సిలో కూడా ఆర్గానిక్ వ్యవసాయానికి అవసరమైన పరికరాలను ఉంచాలి. సేంద్రియ వ్యవసాయానికి అవసరమైన పరికరాలు, మందులు, సేంద్రీయ ఎరువుల తయారీ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు.ధాన్యం కొనుగోలులో మిల్లరుల పాత్రను పూర్తిగా తీసివేసామన్నారు.రైకొనుగోళ్ళు కచ్చితంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా జరగాల్సి వుందన్నారు.రైతులకు గరిష్ట ప్రయోజనం జరిగే విధంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు.ఇందుకు ఇ– క్రాపింగ్‌ను డేటాను వాడుకోవాల్సి వుందన్నారు.వచ్చే రెండేళ్ళలో రైతు భరోసా కేంద్రాలన్నింటికి డ్రోన్లు అందుబాటులోకి తీసుకుని రావాలనా న్నరు.వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పౌరసంబంధాల శాఖా మంత్రి కారుమూరు నాగేశ్వరరావు, అగ్రిమిషన్ వైఎస్ చైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి, సీఎస్ పూనం మాలకొండయ్య, మార్కెటింగ్ అండ్ కోఆపరేషన్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి చౌదరి, మార్కెటింగ్ శాఖ కమీషనర్ ప్రద్యుమ్న, ఆర్థికశాఖ కార్యదర్శి ఎస్.గుల్జార్, పౌరసంబంధాల శాఖ కమీషనర్ హెచ్ అరుణ్‌కుమార్, వ్యవసాయ శాఖ కమీషనర్ హరికిరణ్, సివిల్ సప్లయి కార్పోరేషన్ విసి అండ్ ఎండి జీ.వీరపాండ్యన్,ఏపీఎస్ఎస్‌డీసీఎల్ వీసీ అండ్ ఎండీ జి.శేఖరబాబు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# 'సుప్రీం'లో ఊరట

≫ ముందు సుప్రీంకోర్టు జార్ఖండ్ హైకోర్టు జారీచేసిన ప్రసీడింగ్స్‌ను కూడా పెండింగ్‌లో ఉంచింది. సోరెన్‌ప్రజాప్రాతినిథ్యచట్టం నిబంధనలను కూడా ఉల్లంఘించారని కేసులు దాఖలయ్యాయి. విచారణకు అనుమతించడం అన్న అంవాలపై దాఖలయిన రిట్‌పిటిషన్లను కొట్టివేయలేమని జార్ఖండ్ హైకోర్టు వెల్లడించింది. అంతకుముందు మే 24వ తేదీ టాప్‌కోర్టు హైకోర్టును ముందు ప్రాథమిక అభ్యంతరాలను విచారించాలని, ఆ తర్వాతనే పిటిషన్లు విచారణయోగ్యమా కాదా అన్నది నిర్ధారించాలన్నారు. వివిధ సంక్షేమ నిధులను డొల్లకంపెనీల సాయంతో దారిమళ్లించారని ఆయనపై అభియోగాలు దాఖలయ్యాయి. సోరెన్; మరికొందరు ఈ డొల్లకంపెనీలతోనే అవకతవకలు, అవినీతికి పాల్పడ్డారని అభియోగాలు ఎదురయ్యాయి. తనపై దాఖలయిన అవినీతి, దారిమళ్లింపు, మనీలాండరింగ్ ఆరోపణలను ముఖ్యమంత్రి సోరెన్ కొట్టివేసారు.ప్రత్యర్థులకుట్రలేనని ప్రత్యారోపణలుచేసారు.



సోమవారం తెలంగాణలో యాత్ర పూర్తి సందర్భంగా సదర్ ఉత్సవాలలో పాల్గొన్న రాహుల్‌గాంధీ

# చంద్ర గ్రహణం

≫ గంటల 26 నిమిషాలకు ముగుస్తుంది. భారత్‌లో మంగళవారంనాడు చంద్రోదయం సాయంత్రం ఐదుగంటల 59 నిమిషాలకు అవు తుంది. అంతకు ముందే గ్రహణం మొదలై విడిచే సమయం అవుతుండడంతో చంద్రోదయం సమయంలోనే గ్రహణం వుంటుంది. భారత్‌లోని అన్ని నగరాలలో ఒక్కో సమయంలో గ్రహణం కని పిస్తుండడం గమనార్హం.సూర్యుడు, చంద్రుడి మధ్య భూమి వచ్చినపుడు చంద్ర గ్రహణం ఏర్పడుతుంది సూర్యుడినుంచి వచ్చే కిరణాలు చంద్రుడిపై పడ కుండా భూమి ఆపుతుంది. దీన్నే చంద్ర గ్రహణంగా పిలుస్తారు. ఇలాంటి పాక్షిక సుదీర్ఘ చంద్ర గ్రహణం 1440లో సంభవించిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆ తరువాత ఇదే తొ లిసారి. దీని తరువాత 2489లో మళ్లీ ఇలాంటి చంద్ర గ్రహణం ఏర్పడనుందని వారం టున్నారు. ఈ గ్రహణం ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, ఆస్ట్రేలియా, ఈశాన్య ఆసియా దేశాలలో బాగా కనిపించనుంది. సంపూర్ణ చంద్రగ్రహణం నేప థ్యంలో ప్రసిద్ధ తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రంతో పాటు శ్రీశైలం క్షేత్రం, యాదాద్రి సహా అన్ని దేవాలయాలు ఉదయం తొమ్మిది గంటలకే మూసి వేస్తున్నారు. తిరిగి రాత్రి శుద్ధి కార్య క్రమాలు జరిగాక రాత్రి తొమ్మిది గంటలకు తెరుస్తారు. కాగా ఇళ్లలో పూజా గృహాలు కలిగిన వారు కూడా ఉదయం తొమ్మిది గంటలకే పూజాదికాలు పూర్తి చేసి, మూసివేయాలని, ఆతరువాత ఎట్టి పరిస్థితు ల్లోనూ తెరవకూడదని ప్రముఖ ఆగమన పండితులు శేషం రామచంద్రా చార్య తెలిపారు. ఈ సారి వచ్చే చంద్ర గ్రహణం మేష రాశి వారిపై ప్రభావం చూపనుందని ఇదేసమయంలో వృశ్చికం, వృషభ రాశి, తులా, కన్యా రాశి వారు కూడా జాగ్రత్తగా వుండాలని ఆయన తెలిపారు. మేష రాశి వారు గ్రహణాన్ని వీక్షించక పోవడం మంచిదని, గ్రహణ సమయంలో దైవారధన చేయడం మంచిదని ఆయన తెలిపారు. భారత్‌లో ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్ర దేశ్, అస్సాం సహా తూర్పు రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, ఒడిషాలలో సంపూర్ణ చ ంద్ర గ్రహణం పూర్తి గా కనిపి స్తుందని అధికారులు తెలిపారు. హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాలలో పాక్షికంగానే కనిపిస్తుందని వారు తెలిపారు. కోల్‌కతాలో 4.52 గంటలకు మొదలై 7.26 గంటలకు ముగుస్తుంది. ముంబాయి లో 6.01 గంటలకు మొ దలై 7.26 గంటలకు ముగుస్తుంది. హైదరాబాద్‌లో 5.42 గంటలకు మొదలై 7.26 గంటలకు ముగుస్తుంది.

# పదవీ విరమణ

≫చేపట్టను న్నారు. ఆయన ఈనెల 9వ తేదీ బాధ్యతలు స్వీకరిస్తారని సుప్రీం కోర్టు న్యాయ వాదులు చెపుతున్నారు. జస్టిస్ చంద్రచూడ్ నియామకానికి సంబంధించి గతంలోనే కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులుజారీచేసింది. లలిత్ సిఫారసు చేసిన చంద్రచూడ్‌పేరును రాష్ట్రపతి ద్రౌపదిముర్ము కూడా ఆమోదించారు. దీనితో కేంద్ర ప్రభుత్వం ప్రత్యే గజిట్‌నోటిఫికేషన్‌కూడా వెలువరించింది.

## వారం - వర్జ్యం

**8-11-2022 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి విశాఖ
పూర్ణిమ మ.3-11; భరణి రా.01-09
వర్జ్యం ఉ.10-21 ల 11-59
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## SINGAM KUIL YELLOW MONDAY

DrawDate on:07/11/22

**DAY - SINGAM SERIES Dr No:160**
1st Prize Rs.100000/- 826794
2nd Prize Rs.7000/- 41482
3rd Prize Rs.3500/-
03306 16218 19189 22452 41904
67181 73701 75097 77067 88633
4th Prize Rs.200/-
0026 2441 3776 4731 4920 6231 6531
6774 9810 9898
5th Prize Rs.100/-
0460 0595 3050 3071 3195 4165 4565
7460 8443 8931
6th Prize Rs.50/-
0007 1032 3444 4689 6036 7322 9237
0103 1042 3468 4772 6160 7568 9246
0152 1542 3513 4800 6227 7668 9531
0184 1889 3517 5074 6329 7849 9644
0213 1960 3851 5088 6382 8148 9676
0494 2149 4133 5164 6438 8164 9692
0641 2186 4183 5180 6566 8188 9913
0652 2272 4188 5302 6691 8306 9971
0757 2464 4222 5430 6710 8509 9974
0806 2487 4229 5531 6968 8519 9980
0860 2753 4240 5659 7051 8572
0882 3096 4280 5699 7053 8715
0889 3198 4395 5812 7137 8831
0963 3279 4527 5992 7146 9015
0968 3401 4596 6003 7295 9129

**DAY - KUIL SERIES Dr No:160**
1st Prize Rs.100000/- 333458
2nd Prize Rs.7000/- 36153
3rd Prize Rs.3500/-
09838 13438 36003 38030 39772
41538 51208 55612 84973 90847
4th Prize Rs.200/-
0030 1571 2771 3548 3714 4062 4368
5613 6066 7032
5th Prize Rs.100/-
0277 1043 1718 3010 5067 5341 5656
5761 6081 6218
6th Prize Rs.50/-
0014 2235 3418 4913 6229 7748 8742
0016 2450 3424 4941 6306 7820 9125
0033 2532 3442 5073 6393 7862 9244
0259 2697 3511 5105 6444 7930 9268
0454 2752 3728 5177 6541 8128 9361
0777 2813 3740 5216 6601 8196 9457
0896 2864 3845 5309 6641 8338 9628
0995 2907 3869 5914 6653 8385 9892
1050 2949 4174 5951 6726 8408 9896
1143 2996 4180 5957 7128 8431 9950
1316 3008 4319 6060 7140 8560
1359 3013 4487 6087 7440 8584
1673 3179 4712 6098 7473 8691
1759 3231 4785 6121 7475 8700
1874 3265 4853 6135 7650 8707

## ROSA DEER ROYAL MONDAY

DrawDate on:07/11/22

**DAY - ROSA SERIES Dr No:160**
1st Prize Rs.100000/- 172533
2nd Prize Rs.7000/- 89266
3rd Prize Rs.3500/-
04865 06890 07364 07740 10502
30895 42043 46834 80665 90747
4th Prize Rs.200/-
0359 0832 2459 5962 6871 7722 8164
8524 9273 9864
5th Prize Rs.100/-
0482 3038 3151 3643 4102 6380 7100
7716 7928 9001
6th Prize Rs.50/-
0008 1784 2816 3901 6064 7557 8757
0016 1850 2821 3912 6323 7597 8824
0184 1915 2969 4240 6505 7709 8833
0216 1942 3166 4441 6539 7852 8922
0328 2038 3171 4930 6555 7906 9191
0873 2086 3178 4974 6597 7997 9435
0903 2208 3265 5067 6641 8137 9459
0929 2283 3275 5232 6647 8254 9806
0944 2374 3329 5239 6655 8278 9818
1011 2471 3351 5274 6733 8424 9869
1020 2475 3375 5571 6842 8461
1445 2607 3558 5591 6921 8479
1527 2654 3693 5599 7046 8594
1584 2745 3701 5603 7286 8648
1723 2781 3719 5724 7382 8662

**DAY - DEER SERIES Dr No:160**
1st Prize Rs.100000/- 257925
2nd Prize Rs.7000/- 33361
3rd Prize Rs.3500/-
06079 10417 17620 21732 22277
26911 54207 59250 80517 87622
4th Prize Rs.200/-
0089 1892 3238 4432 4740 5592 5647
7334 8147 9524
5th Prize Rs.100/-
0302 1212 1669 2830 3055 4595 5383
6517 6810 8089
6th Prize Rs.50/-
0000 0749 1911 3174 4619 6646 8953
0008 0793 1913 3202 4730 7137 9161
0010 0816 1932 3223 5043 7181 9263
0107 0957 2044 3402 5190 7385 9288
0177 1071 2069 3464 5219 7589 9306
0236 1089 2099 3539 5220 7662 9548
0278 1234 2127 3571 5245 7731 9710
0301 1328 2349 3721 5272 7779 9752
0345 1491 2469 3753 5388 8193 9816
0460 1508 2488 3928 5520 8260 9875
0489 1523 2625 4290 5626 8337
0568 1592 2826 4420 5960 8566
0664 1638 2942 4468 6026 8737
0696 1705 3002 4486 6084 8812
0717 1712 3099 4572 6418 8831

## THANGAM VAIRAM LUCK MONDAY

DrawDate on:07/11/22

**DAY - THANGAM SERIES Dr No:160**
1st Prize Rs.100000/- 581251
2nd Prize Rs.7000/- 65236
3rd Prize Rs.3500/-
07186 10859 31340 44417 53684
63264 77045 86260 99831 99959
4th Prize Rs.200/-
0491 1332 3465 3482 4179 4279 4316
6354 9708 9857
5th Prize Rs.100/-
1102 1287 1375 1999 4676 5628 5850
6131 6447 8215
6th Prize Rs.50/-
0043 2486 3670 4869 6238 7548 9111
0061 2600 3712 4979 6286 7577 9211
0401 2732 3773 4996 6638 7620 9258
0467 2801 3913 5021 6652 8014 9386
0657 2802 3923 5064 6740 8041 9401
0760 3087 4083 5065 6763 8050 9421
0982 3131 4112 5325 6911 8199 9787
1506 3194 4160 5383 7002 8358 9798
1656 3267 4442 5494 7038 8433 9877
1711 3383 4444 5505 7040 8604 9891
1819 3516 4559 5508 7056 8624
1854 3519 4562 5794 7179 8672
1878 3560 4744 5807 7238 8911
2194 3567 4758 5961 7302 9081
2254 3632 4831 6176 7497 9107

**DAY - VAIRAM SERIES Dr No:19**
1st Prize Rs.50000/- 945287
2nd Prize Rs.7000/- 57060
3rd Prize Rs.3500/-
04732 07507 21949 22743 36236
45192 47317 61395 73868 95095
4th Prize Rs.200/-
0994 1280 1872 2966 3592 6328 7578
7821 8338 8374
5th Prize Rs.100/-
0224 2266 2847 3166 4302 5344 7384
7649 8275 9285
6th Prize Rs.50/-
0084 1342 2768 3950 5753 6940 9348
0127 1364 2787 3973 5758 7144 9485
0470 1448 2918 3980 5808 7331 9589
0526 1547 2922 4357 5851 7400 9651
0805 1869 3014 4407 5872 7514 9658
0806 1940 3049 4673 5990 7546 9661
0839 1971 3057 4741 6076 7719 9667
0901 1994 3248 4805 6123 7746 9674
0943 2230 3249 4829 6199 7757 9806
1009 2265 3263 4928 6205 7866 9906
1070 2426 3556 5015 6207 8225
1081 2484 3576 5050 6367 8637
1082 2517 3677 5100 6800 8968
1143 2672 3707 5242 6832 9004
1305 2718 3932 5621 6925 9324

## NALLANERAM MANI LUCK MONDAY

DrawDate on:07/11/22

**DAY - NALLANERAM SERIES Dr No:160**
1st Prize Rs.50000/- 672123
2nd Prize Rs.7000/- 56417
3rd Prize Rs.3500/-
02248 14249 44645 58561 67450
73150 80969 81949 84433 96840
4th Prize Rs.200/-
0046 1847 2132 2506 4436 5558 6859
6940 9575 9765
5th Prize Rs.100/-
1260 2389 5051 6059 6230 6641 8004
8907 9311 9933
6th Prize Rs.50/-
0014 1879 3052 4835 6116 7280 8595
0127 1922 3199 4905 6223 7432 8622
0172 2090 3200 4907 6401 7476 8633
0218 2151 3272 4909 6415 7509 8784
0530 2166 3316 4984 6424 7510 8906
1048 2210 3634 5045 6458 7515 8941
1053 2219 3655 5162 6581 7662 9051
1272 2322 3747 5372 6681 7877 9259
1279 2416 3849 5377 6765 8105 9483
1285 2434 3974 5436 6776 8155 9688
1293 2528 4239 5460 6926 8195
1314 2529 4559 5539 7032 8217
1519 2541 4636 5765 7189 8523
1821 2690 4723 5885 7204 8538
1840 2749 4803 6041 7217 8570

**DAY - MANI SERIES Dr No:19**
1st Prize Rs.50000/- 197215
2nd Prize Rs.7000/- 58337
3rd Prize Rs.3500/-
12125 20495 22703 38333 38968
46695 52755 87297 95509 97959
4th Prize Rs.200/-
0215 0288 0817 1070 2347 2385 2900
3056 4531 5892
5th Prize Rs.100/-
0406 1125 1316 3359 3432 4087 5910
7311 7994 9689
6th Prize Rs.50/-
0092 1226 3429 4413 6760 7863 9247
0148 1489 3455 4693 6922 7903 9313
0196 1603 3476 5223 6969 8009 9473
0519 1625 3493 5308 6996 8036 9526
0558 1696 3546 5420 7076 8049 9651
0650 1785 3560 5598 7231 8343 9681
0684 2124 3571 5665 7556 8631 9751
0712 2375 3675 5817 7559 8708 9931
0722 2622 3770 5899 7618 8756 9934
0855 2666 4066 5992 7626 8800 9981
0907 2700 4081 6176 7657 8870
0912 2753 4186 6307 7692 8921
0977 2912 4246 6375 7742 8956
1069 3338 4319 6386 7802 8971
1219 3353 4392 6474 7826 9102

## KUMARAN VISHNU SUN MONDAY

DrawDate on:07/11/22

**DAY - KUMARAN SERIES Dr No:160**
1st Prize Rs.50000/- 934439
2nd Prize Rs.7000/- 26525
3rd Prize Rs.3500/-
05508 07331 18590 23881 27688
49179 58730 82274 87464 94208
4th Prize Rs.200/-
0352 0508 1349 1718 2877 3978 4584
5975 6159 7330
5th Prize Rs.100/-
1093 1579 2817 3402 5784 6268 7141
7423 7876 8683
6th Prize Rs.50/-
0020 0922 2620 4310 5930 7181 8944
0047 1193 2729 4318 6075 7291 9126
0282 1720 2821 4486 6104 7372 9176
0293 1741 2870 4554 6157 7487 9301
0348 1751 3051 4729 6163 7544 9411
0382 1831 3082 5081 6389 7703 9519
0414 1934 3324 5278 6547 7999 9697
0445 1941 3373 5320 6714 8027 9757
0461 2059 3412 5377 6758 8033 9805
0539 2085 3609 5439 6841 8115 9869
0609 2176 3874 5548 7016 8224
0639 2198 3896 5620 7048 8291
0698 2238 3918 5626 7064 8318
0864 2555 4123 5659 7075 8534
0900 2566 4282 5768 7169 8915

**DAY - VISHNU SERIES Dr No:160**
1st Prize Rs.50000/- 934115
2nd Prize Rs.7000/- 64632
3rd Prize Rs.3500/-
00083 07426 21605 24647 35212
37953 57448 63845 76079 94395
4th Prize Rs.200/-
2012 2063 3934 4437 4908 5077 5614
8479 9356 9857
5th Prize Rs.100/-
1269 1417 2205 3171 3254 3315 7487
7680 8504 9966
6th Prize Rs.50/-
0127 1765 3469 4884 6333 7552 9051
0681 1771 3549 4913 6337 7741 9177
0683 1796 3564 4925 6465 7809 9201
0839 2235 3643 5087 6475 7945 9338
0841 2318 3665 5236 6564 7961 9378
0872 2634 3716 5260 6710 8030 9590
0882 2704 3911 5337 6746 8168 9622
0901 2713 4039 5346 6821 8188 9659
1270 2735 4252 5451 6872 8290 9690
1315 2755 4385 5481 6996 8528 9998
1389 2886 4463 5499 7061 8565
1476 2967 4534 5572 7082 8748
1539 3050 4558 5745 7179 8754
1561 3069 4618 6180 7379 8855
1622 3163 4883 6221 7495 8873

## SWARNALAXMI LION PEARL MONDAY

DrawDate on:07/11/22

**DAY - SWARNALAXMI SERIES Dr No:160**
1st Prize Rs.50000/- 436124
2nd Prize Rs.7000/- 58534
3rd Prize Rs.3500/-
14247 25441 36507 47426 58108
69581 71406 82352 93230 93740
4th Prize Rs.200/-
0454 1162 1379 2368 2561 4469 5549
5941 6181 6795
5th Prize Rs.100/-
1422 3128 5027 6684 6845 7073 7868
7919 8263 9227
6th Prize Rs.50/-
0076 2139 3591 4527 6032 7279 9181
0156 2173 3593 4540 6034 7502 9196
0412 2315 3595 4565 6199 7505 9325
0657 2367 3682 4693 6527 7825 9441
0719 2438 3717 4757 6582 7903 9458
0748 2496 3789 4787 6656 7966 9571
0871 2598 3809 5025 6692 8099 9760
1218 2630 3820 5059 6699 8188 9768
1250 2706 3844 5088 6732 8289 9842
1368 2715 3851 5158 6791 8450 9851
1546 3148 3864 5194 6925 8477
1716 3195 3965 5411 6926 8568
1897 3433 4179 5506 7050 8796
2012 3456 4211 5790 7131 9004
2115 3476 4292 6005 7262 9171

**DAY - LION SERIES Dr No:19**
1st Prize Rs.50000/- 135993
2nd Prize Rs.7000/- 79549
3rd Prize Rs.3500/-
13914 24845 35584 46606 57892
68154 79410 81103 81718 92538
4th Prize Rs.200/-
1080 1986 3012 3506 4851 5187 5562
5595 7855 8926
5th Prize Rs.100/-
0842 2573 3724 3903 5383 6262 6941
7353 7830 9521
6th Prize Rs.50/-
0169 1607 2957 4065 5666 7336 8678
0347 1650 3050 4068 5743 7516 8711
0487 1874 3131 4169 5750 7547 8894
0524 1884 3147 4198 5809 7570 8937
0539 2169 3209 4239 6009 7612 8943
0603 2275 3348 4355 6102 7626 8957
0651 2325 3395 4488 6443 7649 9299
0688 2350 3453 4499 6457 7726 9393
0739 2421 3531 4644 6476 7800 9475
0820 2440 3585 4784 6615 8040 9968
0965 2504 3587 5071 6636 8383
1179 2620 3805 5124 6969 8526
1497 2673 3883 5143 6972 8633
1521 2775 3902 5371 7054 8643
1556 2857 3977 5441 7263 8651

# గురుకులాల కోర్సుల్లో మార్పులు

## మంత్రి మేరుగ నాగార్జున



**సచివాలయం, నవంబర్7, ప్రభాతవార్త:** ఎస్సీ గురుకులాల్లో ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల నుంచి పెద్దగా డిమాండ్ లేని ఎంఈసీ స్థానంలో సైన్స్ కోర్సులను ప్రవేశపెట్టడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అధికారులను ఆదేశించారు. గురుకులాల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచే కొత్త కోర్సులు ప్రారంభమయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు.

బీఆర్ అంబేద్కర్ గురుకులాల కార్యకలాపాలపై సోమవారం సచివాలయంలో జరిగిన సమావేశంలో నాగార్జున అన్ని అంశాలను సమీక్షించి అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ గురుకులాల్లో మొత్తం 1.17 లక్షల సీట్లు ఉండగా వీటిలో ప్రస్తుతం 1.09 లక్షల సీట్లు భర్తీ కావడం జరిగిందని చెప్పారు. ఖాళీగా మిగిలిపోయిన సీట్లలో ఎక్కువగా ఇంటర్మీడియట్‌కు చెందిన సీట్లే ఉన్నాయని తెలిపారు. ఇంటర్‌లో ఎంపీసీ, బైపిసి వంటి సైన్స్ సీట్ల కోసం పోటీ పడుతున్న విద్యార్థులు ఎంఈసీలో చేరడానికి ముందుకు రాని కారణంగానే సీట్లు ఖాళీగామిగిలే పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు.

ఈ నేపథ్యంలోనే వచ్చే విద్యా సంవత్సరంలోనే ఎంఈసీ కోర్సుల స్థానంలో విద్యార్థులు ఎక్కువగా కోరుకుంటున్న ఎంపీసీ, బైపీసీ సీట్లను ప్రవేశపెట్టాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు జాబ్ గ్యారెంటీ ఇచ్చే మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ వంటి కోర్సులను జిల్లా కేంద్రాల్లో అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఎస్సీ గురుకులాల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేలా ప్రిన్సిపాళ్లు, డీసీఓలుచూడాలని బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో శిథిలావస్తకు చేరినట్టు గుర్తించిన 13 భవనాల నిర్మాణాన్ని వచ్చే ఏడాది చేపట్టాలన్నారు. గురుకులాల్లో ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను, కేర్ టేకర్లు, లైబ్రేరియన్ ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయలక్ష్మి, గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి పావనమూర్తి, ఎఎంఒ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాం: విచారణ 14కు వాయిదా

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సోమవారం కీలక పరిణామం చోటుచేసు కుంది. ఈ కేసులో నిందితుడుగా అరెస్టయి అప్రూవర్‌గా మారిన దినేష్ అరోరాను సిబిఐ అధికారులు కోర్టులో హాజరు పరచడంతో పాటు అతని వాంగ్మూలాన్ని న్యాయమూర్తికి ఇప్పించారు. ఇదే సమయంలో అరోరాను సాక్షిగా పరిగణించాలని సిబిఐ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు విచారణను సిబిఐ అధికారులు వేగవంతం చేశారు. ఈ కేసులో ఇప్పటి వరకు ముగ్గురు అరెస్టు కాగా ఇందులో దినేష్ అరోరాఒకడు. అరోరా అప్రూవర్‌గా మారేందుకు అంగీకరించడంతో సిబిఐ అధికారులు ఇదే విషయమై ఢిల్లీ సిబిఐ కోర్టులో సోమవారం నాడు ఒక పిటిషన్ దాఖలు చే శారు. అరోరా నిర్వహిస్తున్న రాధా ఇండస్ట్రీస్ బ్యాంకు ఖాతాకు కోటి రూపాయలు బదిలీ అయినట్లు సిబిఐ తేల్చింది. అరోరా, ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాకు అత్యంత సన్నిహితుడుగా సిబిఐ చెబుతోంది. ఈ క్రమంలోనే వీరిపై ఐపిసి 120 (బి)తో పాటు ఐపిసి 477, అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 7కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసులో అరోరాతో పాటు అభిషేక్ రావు, సమీర్ మహేంద్రును సిబిఐ అరెస్టు చేయడం తెలిసిందే. అయితే అరోరా అనూహ్యంగా తాను అప్రూవర్‌గా మారుతానని సిబిఐకి చెప్పడం సంచలనం రేపింది. దీంతో సిబిఐ అరోరా నుంచి వాంగ్మూలం తీసుకోవడంతో పాటు ఢిల్లీ సిబిఐ కోర్టు న్యాయమూర్తి ఎంకె నాగ్‌పాల్ ఎ దుట హాజరు పరిచారు. అనంతరం అరోరా తాను అప్రూవర్‌గా మారుతున్నట్లు న్యాయమూర్తి ఎదుట చెప్పాడు. ఈ కేసులో తాను అప్రూవర్‌గా మారుతున్నానని, ఈ విషయంలో ఎవరి ఒత్తిడి తనపై లేదని అతను న్యాయమూర్తికి తెలిపాడు. ఈ కేసులో సిబిఐ విచారణకు తాను పూర్తిగా సహకరిస్తానని, ఎలాంటి ఇబ్బందులకు గురిచే యనని అరోరా తెలిపాడు. దీని తరువాత ఈ కేసును విచారించిన న్యాయమూర్తి తదుపరి విచారణను ఈ నెల 14 తేదీకి వాయిదా వేశారు. మరోవైపు ఈ కేసులో సి బిఐ అరెస్టు చేసిన హైదరాబాద్ వాస్తవ్యుడు అభిషేక్ రావు బెయిలు పిటిషన్‌ను ఢిల్లీ సిబిఐ కోర్టు కొట్టివేసిన వారం రోజుల వ్యవధిలోనే కీలక నిందితుడు అరోరా అప్రూ వర్‌గా మారడంతో పాటు దీనిపై న్యాయమూర్తి ఎదుట వాంగ్మూలం ఇవ్వడంతో ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి మరిన్ని అరెస్టులు జరిగే వీలుందని తెలుస్తోంది.

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు శుభ యోగం. భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**వృషభం:** ఆకస్మిక ధన లాభం. ఖర్చులు కూడా అదే స్థాయిలో ఉంటాయి.

**మిథునం:** వృధా కాలక్షేపం చేస్తారు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కర్కాటకం:** డ్రైవింగ్‌లో మెళకువలు నేర్చు కుంటారు. వ్యాపారులకు పోటీ అధికం.

**సింహం:** సొంతింటి స్వప్నం సాకారమవు తుంది. చిరు వ్యాపారులకు సామాన్యం.

**కన్య:** సేవా కార్యక్రమాలు నిర్వహి స్తారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**తుల:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటారు.

**వృశ్చికం:** సాహస యాత్రలు చేస్తారు. ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి.


**ధనుస్సు:** ప్రారంభించిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణ సూచన.

**మకరం:** విలువైన వస్తువులు కొనుగోలు. ఆరోగ్య సమస్యలు ఉంటాయి.

**కుంభం:** విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం. అనుకోని ప్రయాణం చేస్తారు.

**మీనం:** వృద్ధాశ్రమాలకు చేయూతనిస్తారు. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 63.78కోట్లు
మరణాలు-66.05 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 930
మరణాలు - 2

**తెలంగాణలో**
తాజా కేసులు- 41
మృతులు -0

వాచుల్ గత వారంలోని ప్రత్యేక కథనాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం : fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
8-11-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 278, పేజీలు : 10+4 వెల : 6.50

యుపిలో మహిళలపై విరిగిన పోలీసు లాఠీ
5లో

మోర్బీ ఘటనపై గుజరాత్ హైకోర్టు విచారణ

# 10% కోటా సబబే



● అగ్రవర్ణ పేదల రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత ఉన్నదన్న సుప్రీం కోర్టు ● కేంద్రానికి భారీ విజయం ● చివరి పనిదినం రోజున కీలక తీర్పు ప్రకటించిన చీఫ్ జస్టిస్ లలిత్ ● 103వ రాజ్యాంగ సవరణ ద్వారా 2019లో ఆమోదించిన కేంద్రం

**న్యూఢిల్లీ, నవంబరు 7:** అగ్రవర్ణాల్లో వెనుకబడిన వర్గాల ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై సోమవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. సిజెఐతో పాటు నలుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత ఉంటుందని తీర్పు ఇచ్చింది. న్యాయమూర్తుల్లో ముగ్గురు ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత ఉంటుందని ప్రకటించగా, ఒక్కరు మాత్రం తీర్పునతో విబేధించారు. దీంతో ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వానికి భారీ విజయం దక్కినట్లయింది. తీర్పు వెలువరించే సమయంలో సిజెఐ యూయూ లలిత్ ఉన్నత విద్యలో ఆర్థికంగా వెనుకబడిన విభాగం (ఇడబ్ల్యూఎస్) రిజర్వేషన్ల రాజ్యాంగ చెల్లుబాటు, ఆర్థిక పరిస్థితుల ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగ సమస్యలకు సంబంధించిన అంశంపై నాలుగు తీర్పులు వెలువడాల్సి ఉందని తెలిపారు. మొదట జస్టిస్ దినేశ్ మహేశ్వరి మాట్లాడుతూ, ఇడబ్ల్యూఎస్ సవరణ సమానత్వ కోడ్‌ను ఉల్లంఘించదు. రాజ్యాంగంలోని ముఖ్యమైన లక్షణాలను ఉల్లంఘించలేదు. 50శాతం ఉల్లంఘన ప్రాథమిక నిర్మాణాన్ని ఉల్లంఘించదని తీర్పు ఇచ్చారు. ఆ వెంటనే జస్టిస్ బేలా ఎం త్రివేది మాట్లాడుతూ, తన తీర్పు జస్టిస్ మహేశ్వరితో ఏకీభవించిందని, జనరల్ కేటగిరీలోని ఇడబ్ల్యూఎస్ కోటా చెల్లుబాటు అయ్యేదని, రాజ్యాంగబద్ధమని చెప్పారు. జస్టిస్ జెబి పార్దివాలా రాజ్యాంగం యొక్క 103వ సవరణ చట్టం 2019 యొక్క చెల్లుబాటును కూడా సమర్థించారు, ఇది సాధారణ వర్గంలో 10 శాతం ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను అందిస్తుందన్నారు. అయితే జస్టిస్ రవీంద్రభట్ మాత్రం భిన్నాభిప్రాయంతో తీర్పు వెల్లడించారు. 103వ రాజ్యాంగ సవరణ యొక్క చెల్లుబాటును సమర్థిస్తూ మెజారిటీ తీర్పుతో విభేదించారు. దీంతో మెజార్టీ తీర్పు కేంద్ర నిర్ణయానికి అనుకూలంగా వచ్చినట్లయింది. అగ్రవర్ణాల్లో వెనుకబడిన వర్గాలకు 10శాతం కల్పిస్తూ, 103వ రాజ్యాంగ సవరణ చేపట్టింది కేంద్రం. అయితే చెల్లుబాటును సవాల్ చేస్తూ పలు పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ చేపట్టింది. గత నెలలో తీర్పును రిజర్వ్‌లో ఉంచింది సుప్రీం ధర్మాసనం. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రవేశాలు, ఉద్యోగాల్లో పది శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి గత రాజ్యాంగపరమైన చెల్లుబాటు గురించి 40 దాకా పిటిషన్లు దాఖలు అయ్యాయి. చీఫ్ జస్టిస్ యు.యు.లలిత్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ చేపట్టి అన్ని వాదనలు వింది. ఇడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రిజర్వేషన్లలో కేటా కల్పిస్తూ 2019లో కేంద్ర ప్రభుత్వం 103వ రాజ్యాంగ సవరణ చేసింది.
ఈ రిజర్వేషన్ల చెల్లుబాటును సవాలు చేస్తూ అదే యేడాది పలు పిటిషన్లు దాఖలు కగా, అందులో 'జన్‌హిత్ అభియాన్' ప్రముఖంగా ఉంది. ఇడబ్ల్యూఎస్ కోటా అమలుచేస్తే, ఎస్సీ, ఎస్టీలతో పాటు ఇతర వెనుకబడిన వర్గాలకు ప్రస్తు ≫2



సిజెఐ లలిత్

## ఒకరోజు ముందే పదవీ విరమణ

9న చంద్రచూడ్ బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, నవంబరు 7:** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉదయ్ ఉమేశ్ లలిత్‌సోమవారం పదవీవిరమణచేసారు. తన పదవీవిరమణ గడువు మంగళవారం వరకూ ఉన్నప్పటికీ గురునానక్ జయంతిని పురస్కరించుకుని సెలవు దినం కావడంతో ఆయన సోమవారమే పదవీవిరమణచేసారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆయన 74 రోజులపాటు విధుల్లో కొనసాగారు.
జస్టిస్ ఎన్వీరమణ పదవీవిరమణ తర్వాత సిజెఐగా పదవీ బాధ్య తలు చేపట్టిన జస్టిస్ లలిత్‌సుప్రీంకోర్టులో సుదీర్ఘకాలంగా న్యాయమూర్తిగా సేవలందించారు. జస్టిస్ లలిత్ తన వారసుడిగా జస్టిస్ వైవిచంద్రచూడ్‌ను సిఫారసు చేసారు. ఈ క్రమంలో సోమవారం జస్టిస్ లలిత్ పదవీ వరమణచేయడంతో కొత్త జస్టిస్ చంద్రచూడ్ తదుపరి భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు ≫2



## జార్ఖండ్ సిఎంకు 'సుప్రీం'లో ఊరట

**రాంచి, నవంబరు 7:** జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్‌పై దాఖలయిన ప్రజాప్రయోజన వ్యాజ్యాలను సుప్రీంకోర్టు కొట్టివేసింది. డొల్ల కంపెనీల సాయంతో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని దాఖలయిన ప్రజాప్రయోజనవ్యాజ్యాలు విచారణకు అనుమతించలేమని స్పష్టంచేసింది. అంతేకాకుండా సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరిన పిటిషన్లను కూడా సుప్రీం అనుమతించలేదు. ఈపిటీషన్లపై సోరెన్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. రాష్ట్ర హైకోర్టు మాత్రం ఆయనపై దాఖలయిన ప్రజాప్రయోజన వ్యాజ్యాలను విచారణకు స్వీకరించింది. డొల్ల కంపెనీల సాయంతో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని, అలాగే మైనింగ్ లీజును పొందడం కూడా ఆమోదయోగ్యమేనని స్పష్టంచేసింది. చీఫ్‌జస్టిస్ యుయు లలిత్ అధ్యక్షతన ఉన్న బెంచ్ ఇచ్చిన తీర్పుతో సోరెన్‌కు ఊరట లభించింది. ఈ వ్యాజ్యాలు నిర్వహించదగినవి కావని కావని వెల్లడించారు. బెంచ్‌పై జస్టిస్ సుధాంశు ధూలియాకూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేసారు. అంతకు ≫2

# వ్యవసాయంలో 'ప్లాంట్ డాక్టర్లు'

వచ్చే మార్చి నుంచి అమలుకు ప్రణాళిక
రైతు భరోసా కేంద్రాలకు అందుబాటులో డ్రోన్‌లు
కల్తీ విత్తనాలు అమ్మేవారిపై కఠిన చర్యలు
వ్యవసాయం, ధాన్యసేకరణపై సిఎం జగన్ సమీక్ష



**విజయవాడ,నవంబరు 7, ప్రభాతవార్త ప్రతినిధి :** వ్యవసాయరంగంలో ప్లాంట్ డాక్టర్స్ కాన్సెప్ట్‌ను వచ్చే ఏడాది మార్చి నుంచి అమలు కచ్చితంగా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రతి రైతు భరోసా కేంద్రానికి వ్యవసాయాధికారి(ప్లాంట్) తరచు వెళ్లాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. భూసార పరీక్షలు చేసే పరికరాలను ప్రతి రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. ఈ పరికరాలను అన్ని ఆర్ బ్రికెల్లో అందుబాటులో ఉంటుంది లేని కచ్చితంగా వ్యవసాయాధికారులు గమనించి చర్యలు తీసుకోవాలన్నారు.ధాన్యం ధరల విషయంలో రైతుకు తక్కువ ధరకు అమ్ముకునే అవకాశం వచ్చిందనే మాట ఎక్కడా రాకూడదన్నారు. దీనిపై అధికారులు సవాల్‌గా తీసుకోవాలన్నారు. రబీ తరుణం వసున్నందున రైతులకు అన్ని సదుపాయాలు కల్పించేందుకు వ్యవసాయాధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.ఎరువులు విత్తనాలు అన్ని రకాలుగా రైతులకు కావాల్సి వన్ని సిద్ధం చేసుకోవాలన్నారు.ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఒక డ్రోన్ ఉంచేలా కార్యచరణ సిద్ధం చేయాలన్నారు. సోమవారం ఆయన తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ, ధాన్యం సేకరణపై సమీక్ష నిర్వహించారు.వచ్చే ఏడాది మార్చి నుంచి ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్‌ను అమలు చేసేందుకు పూర్వరంగంలో ఏర్పాట్లు వేగవంతంగా జరగాలన్నారు.
భూసార పరీక్షలు కారణంగా ఏఎరువులు వాడాలి?, ఎంతమేర వాడాలన్న దానిపై స్పష్టత వస్తుందన్నారు. దీని వల్ల పెట్టుబడి తగ్గుతుందన్నారు. దిగుబడులు కుడా పెరుగుతాయన్నారు.భూసారాన్ని పరిరక్షించేందుకుఉ అవకాశం ఏర్పడుతుందన్నారు. ఆర్బీకేల ద్వారా ఆర్గానిక్ ఫార్మింగ్ సర్టిఫికేషన్ కూడా ఇచ్చేలా వ్యవస్థ రావాలన్న సిఎం.జగన్ అన్నారు. రైతులకు కల్తీ విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఎం జగన్మోహనరెడ్డిఅన్నారు. రెండేళ్ల జైలు శిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామన్నారు, దీనికోసం చట్టంలో మార్పులు, అవసరమైతే ఆర్డినెన్స్‌తెస్తామన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకు అందించాలన్న ఒక సదుద్దేశమన్నారు. అ విధంగా చేసిన ఆలోచనలుక్రమంగా ఆర్బీకేల ఏర్పాటుకు దారితీశాయి. వీటిని నీరు గార్చేలా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయి.ఈ వ్యవహారాల్లో ఉద్యోగులు ప్రమేయం ఉంటే.వారిని తొలగించడమే కాదు.. చట్టంముందు నిలబెడతాం. అక్రమాలకు పాల్పడ్డ వ్యాపారులపైన కఠిన చర్యలు ఉంటాయి.రైతులకు ఎక్కడా విత్తనాలు అందలేదనే మాట రాకూడదు.- డిమాండ్ మేరకు రైతులకు విత్తనాలు సరఫరా చేయాలి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో ఉంచాల్సిన పరికరాలపై హేతుబద్ధత ఉండాలి. రైతులకు అందించాల్సిన పరికరాలు కూడా రైతుల సంఖ్య, సాగుచేస్తున్న భూమి, వేస్తున్న పంటల ఆధారంగా ≫2



## 'టిడ్కో' గృహాల్లో మౌలిక వసతులు

డిసెంబర్ నాటికి పూర్తి బ్యాంకు రుణాల మంజూరు
రిజిస్ట్రేషన్లలో సమస్యలకు పరిష్కారం: మంత్రి సురేష్

**ఒంగోలు-ప్రభాతవార్త ప్రతినిధి:** టిడ్కో గృహాల్లో వసతుల లోపం లేకుండా చూడాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభించిన 40 వేల గృహాల్లో మౌలిక వసతులు పూర్తిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇటీవల మోకాలు శస్త్ర_చికిత్స జరగటంతో హైదరాబాద్‌లోని నివాసంలో ఉన్నమంత్రి సురేష్ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. ఈసమీక్షలో టిడ్కో ఎండి శ్రీధర్, సిడిఎంఎ ప్రవీణ్‌కుమార్, మెప్మా ఎండి విజయలక్ష్మి, టిడ్కో ఇంజనీరింగ్ అధికారులు, మునిసిపల్ కమిషన్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ, డిసెంబర్ నెలాఖరునాటికి మౌలిక వసతులు కల్పించటంతోపాటు బా ్యంకు రుణాలు అందజేయటంతో ఉన్న సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. 75శాతం బ్యాంకు రుణం అందగానే రిజిస్ట్రేషన్ పూర్తిచేస్తామని, 100శాతం రుణం అందిన తర్వాత లబ్దిదారులకు గృహం అందజేయటం జరుగుతుందని అధికారులు మంత్రికి తెలిపారు. దీంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియలోజాప్యం లేకుండా చూడాలని మంత్రి సూచించారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత విద్యుత్‌కనెక్షన్ ఏర్పాటు చేసుకునేందుకు పలుచోట్ల అధిక ధరలు వసూలు చేస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని మంత్రి సురేష్ పేర్కొన్నారు..దీనిపై కొందరు కమిషన్లు మాట్లాడుతూ, కేవలం రూ.259 చెల్లిస్తే 24 గంటల్లో విద్యుత్ కనెక్షన్లు ఇవ్వటం జరుగుతోందని మంత్రికి తెలిపారు. దీనిపై లబ్దిదారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు మంత్రిసూచించారు. కొన్ని చోట్ల వీధి లైట్లు ఏర్పాటుపై సందిగ్ధం ఉందని కొందరు సూచించటంతో జగనన్న నగర్‌లో వీధి లైట్లు అర్బన్ లోకల్ బాడీలు చూసుకోవాలని, శానిటేషన్ సిడిఎంఎ చూడాలని మంత్రి అన్నారు. అలసత్వం లేకుండా నిర్దేశించిన గడువుకు మౌలిక వసతులు పూర్తిచేయటంతోపాటు ఇప్పటికే ప్రారంభించిన గృహాల్లో నూరుశాతం లబ్దిదారులు చేరేలా అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి సురేష్ సూచించారు.



దక్షిణ మధ్యరైల్వే జిఎంగా

## అరుణ్‌కుమార్

**హైదరాబాద్, నవంబరు 7,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అరుణ్‌కుమార్ జైన్ బాధ్యతలు స్వీరించారు. ఈయన గతంతో దక్షిణమధ్య రైల్వేలో ఇంచార్జ్ జనరల్ మేనేజర్‌గా, అదరపు జనరల్ మేనేజర్‌గా, ప్రిన్సిపల్ ఛీఫ్ సిగ్నల్ అండ్ టెలికమ్ ఇంజనీర్‌గా, హైదరాబాద్ డివిజన్ డివిజనల్ మేనేజర్‌గా విధులునిర్వహించారు. దీంతో భారత ప్రభుత్వం క్యాబినేట్ నియామకాల ఉత్తర్వుల మేరకు తాజాగా దక్షిణమధ్య రైల్వే జిఎంగా పదోన్నతి పొందారు. ఈయన గతంలో డిఆర్ఎంగా భాధ్యతలు నిర్వహించిన సమయంలో డివిజన్‌లోని వివిధ రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల కోసం వసతులను మెరుగు పరచడంలో కీలకపాత్ర పోషించారు.



మాజీమంత్రి నారాయణకు

## 'సుప్రీం'లో ఊరట

ప్రతీకార రాజకీయాల్లోకి న్యాయస్థానాలను లాగొద్దని వ్యాఖ్య

**విజయవాడ, నవంబరు 7, ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి పి,నారాయణకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. నారాయణ ముందస్తు బెయిల్ రద్దుకు సుప్రీం కోర్టు ఏపీ ప్రభుత ్వం దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది, అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్డు వ్యవహారంలో అక్రమాలకు పాల్పడ్డారంటూ నారాయణపై సిఐడి కేసు నమోదు చేసింది.ఈ వ్మవహారంలోఏపీ హైకోర్టు నారాయణకు ముందస్తు బెయిల్ ఇచ్చింది. హైకోర్టు ఉత్తర్వులపై ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆ శ్రయించింది. రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ నాగరత్నం ధర్మాసనం విచారణ చేపట్టింది.నిందితుడిగా పేర్కొన్న వ్యక్తి మాజీ మంత్రి అని, రింగ్ రోడ్డు అలైన్‌మెంట్, భూసేకరణలో అనేక మార్పులు చేసారని రాష్ట్రప్రభుత్వంతరపు సీనియర్ న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకుని వెళ్లారు. విచారణసంస్థలకు నారాయణ సహకరించడం లేదని, ఆవిషయాన్ని ముందస్తు బెయిల్ మంజూరు చేసే సమయంలోవివరించినా ముందస్తు బెయిల్ మంజూరు చేసే సమయంలో చెప్పినా హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని కోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు,ప్రతీకారరాజకీయాల్లోకి న్యాయస్థానాలనులాగొద్దనిధర్మాసనం వ్యాఖ్యానించింది.

# సిఆర్‌డిఏ చట్ట సవరణలు వద్దు

## అమరావతి రైతుల నిరసన

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** సీఆర్డీఏ చట్ట సవరణపై అమరావతి రైతులు అభ్యంతరం వ్యక్తం చేసారు.విజయవాడలోని సీఆర్డీఏ కార్యాలయం సోమవాకం ఎదుట కొద్ది సేపు నిరసన వ్యక్తం చేసారు.ఇతర ప్రాంతాల పేదలకు ప్లాటు కేటాయింపును తప్పుపట్టారు.తమ డిమాండ్‌లను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ సీఆర్డీఏ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు.గతంలో రైతులకు, ప్రభుత్వానికి జరిగిన ఒప్పందాలు,ఇళ్ళ ప్లాట్లు కేటాయింపుపై జరిపిన అగ్రిమెంట్‌లు,చట్టాలు చేసిన విషయాన్ని వివరిస్తూ వినతి పత్రంలో 22 అంశాలను రైతులు ప్రస్తావించారు.వైకాంగ్రెస్ ప్రభుత్వం స్వప్రయోజనాల కోసం చట్టాలను మారుస్తోందని నిరసన సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేసారు.రాజధాని ప్రాంతంలో పేదలకు ప్లాట్లు ఇవ్వాలని చట్టం ఉందని తెలిపారు. సీఆర్డీఏ చట్టం మార్పును వ్యతిరేకిస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం దిగిరాకుంటే న్యాయపోరాటానికైనా సిద్దమన అమరావతి రైతులు స్పష్టం చేసారు.విజయవాడ,గుంటూరు ప్రాంతాలకు చెందిన భిన్న వర్గాలకు చెందిన పేదలకు ఇళ్ళ స్థలాలు అమరావతి ప్రాంతంలో కేటాయించాలనే నిర్ణయం మేరకు ఏపీ ప్రభుత్వం సీఆర్డీఏ చట్టంలో సవరణలు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసింది.ఇందుకు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆమోదం తెలపడంతో ప్రభుత్వ సవరణలపై నోటిఫికేషన్ ఇచ్చింది.ఈ పరిణామాల నడుమ అమరావతి రైతులు సీఆర్డీఏ చట్ట సవరణలపై తీవ్ర అభ్యంతరాన్ని వ ్యక్తం చేస్తున్నారు.సీఆర్డీఏ కార్యాలయంలో చట్ట సవరణ వ్యతిరేకిస్తూ వినతి పత్రం సమర్పించారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాం విచారణ 14కు వాయిదా

2లో

అప్రూవర్‌గా మారిన కీలక నిందితుడు అరోరా



నేడు సంపూర్ణ

## చంద్ర గ్రహణం

కొన్ని ప్రాంతాల్లో పాక్షికం

బ్లడ్‌మూన్‌గా పేర్కొంటున్న శాస్త్రవేత్తలు

**హైదరాబాద్, నవంబర్ 7, ప్రభాతవార్త:** శ్రీ మహావిష్ణువుతో పాటు పరమశివుడికి ఎంతో ప్రీతిపాత్రమైన కార్తిక పౌర్ణమి రోజున సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడుతోంది. కార్తికమాసంలో మంగళవారం నాడు పౌర్ణమి రావడం అరుదుగా వుండగా ఆ రోజున సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడడం మరింత అరుదైన ఘటనగా ఆగమన పండి తులు చెబుతున్నారు. గత నెలలో ఆశ్వయుజ అమావాస్య రోజున అంటే దీపావళి నాడు సూర్యగ్రహణం సంభవించడం తెలిసిందే. దీని తరువాత పక్షం రోజులకే పౌర్ణమి నాడు సంపూర్ణ చంద్ర గ్రహణం సంభించనుండడం మరో అరుదైనదిగా ఆగమన పండితులు చెబుతున్నారు. ఇదే సమయంలో ఈ గ్రహణాన్ని బ్లడ్ మూన్‌గా శాస్త్రవేత్తలు అభివర్ణిస్తున్నారు. ఈ ఏడాదిలో ఇది రెండవ చంద్ర గ్రహణం కాగా ఇదే చివరి గ్రహణం కావడం విశేషం. దీని తరువాత 2025 మార్చి 14వ తేదీన సంపూర్ణ చంద్ర గ్రహణం సంభవించనుంది. ఈ గ్రహణం భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు మొదలై రాత్రి ఆరున్నర గంటల వరకు వుంటుంది. భారత్‌లో మాత్రం సాయంత్రం ఐదు గంటల 20 నిమిషాలకు మొదలై ఏడు ≫2

వార్త

మానవుని మనస్సు ఒక ఊటబావి. నిత్యనూతనంగా ఉండగల అంతర్‌శక్తి దానికొక్కదానికే ఉంది.

-జిడ్డు కృష్ణమూర్తి

# భద్రతకు సవాల్!

రాజకీయ అస్థిరతతో కొట్టుమిట్టాడే దేశాల్లో తరచూ ప్రభుత్వ మార్పిడిని కోరుతూ దాడులు చేయడం, అశాంతిని రేకెత్తించడం ప్రపంచదేశాల్లో తరచూ మనం చూస్తూనే ఉన్నాం. కొన్ని దేశాల్లో ఉగ్రవాద కూటములు బలోపేతం కావడం, సర్కారుపై వారిదే పైచేయి కావడం వంటివికూడా కొన్ని దేశాల్లో కనిపిస్తున్నాయి. ఇక అధికారం కోసం ఎవరికివారే చేసుకునే ప్రయత్నాల్లో కొన్ని సార్లు విపక్ష నేతలపై హత్యాయత్నాలు, ఆత్మాహుతి దాడులు కూడా జరిగిన సందర్భాలు కోకొల్లలుగా ప్రపంచ దేశాల్లో ఉన్నాయి. అంతెందుకు పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌లో మళ్లీ రాజకీయ అస్థిరత పెరిగింది. ఎన్నికలు నిర్వహించి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం కావాలనికోరుతూ పాకిస్థాన్ పిటిఐ పార్టీ అధినేత మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ చేపట్టిన సుదీర్ఘ ర్యాలీలో ఆయన పైనే హత్యాయత్నం జరిగింది. పంజాబ్ ప్రావిన్స్‌లోని వజీరాబాద్‌లో ప్రజలనుద్దేశించి ప్రసంగించేందుకు ఇమ్రాన్ కంటైనర్‌పైకి ఎక్కిన సందర్భంలోనే నిందితుడు సమీపం నుంచి కాల్పులుజరిపాడు. దీనితో ఇమ్రాన్‌ఖాన్ కుడికాలికి గాయం కాగా మరికొందరు ఆయన సన్నిహితులు, సమకాలీకులకు గాయాలై అక్కడి ఆసుపత్రుల్లోనే చికిత్సలు పొందుతున్నారు. ప్రజల్ని తప్పుదారిపట్టిస్తున్నారని, లాంగ్ మార్చ్ సాకుతో పాక్‌ప్రజలను మరింత రెచ్చగొట్టి పక్కదారి పట్టిస్తున్నారని అందుకే ఆయన్ను చంపాలనుకున్నానని నిందితుడు వెల్లడించాడు. ఒక్క ఇమ్రాన్‌ను మాత్రమే హత్యచేసే లక్ష్యంతో వచ్చానని, వేరెవ్వరిని చంపే ఉద్దేశ్యంలేదని కూడా తెగేసి చెప్పాడు. తన కూటమిలోని భాగస్వాములు విపక్షాలతో కలిసి అవిశ్వాసం ప్రవేశపెట్టడంతో ఖాన్ ఓటమిపాలై పదవీచ్యుతి పొందారు. అయినా కూడా ప్రజల్లో ఇమ్రాన్‌కున్న ఇమేజ్‌కు తగ్గట్లుగానే దేశవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించేందుకు నిర్ణయించి ప్రారంభించారు. ఇక మాజీ ప్రధానిపై హత్యాయత్నం సంఘటనను పరిగణనలోనికి తీసుకుంటే పాక్‌లో ఈ తరహా దాడులు కొత్తేమీకాదు. పాక్ మొట్టమొదటిప్రధాని లియాఖత్ ఆలీఖాన్‌పై జరిగిన దాడినుంచి ఇప్పటివరకూ అడపాదడపా అవే దాడులు జరుగుతున్నాయి. 1951లో లియాఖత్‌ను రావల్పిండిలో జరిగిన ర్యాలీలో కాల్చిచంపేసారు. ఏడుదశాబ్దాలుగా పాక్‌లో ఈ తరహా దాడులు నిత్యకృత్యంగా కొనసాగుతున్నాయి. మాజీ ప్రధాని బేనజీర్‌భుట్టో, ఆమెసోదరుడు మీర్ ముర్తజా భుట్టో, చౌదరి జహూర్ ఇలాహి, మాజీ హోం మంత్రి షుజా ఖాంజదా మైనార్టీ మాజీమంత్రి సాబాజ్‌తో సహా పలువురు రాజకీయ నాయకులు ఈ దాడులకే ప్రాణాలు కోల్పోయారు. ఖైబర్‌ఫక్తున్‌క్వాఅసెంబ్లీ సభ్యుడు అవామి నేషనల్‌పార్టీనేత బషీర్ అహ్మద్ బిలోర్, అతని కుమారుడు హరూన్ బిలోర్‌తోసహా అనేకమంది హతులయ్యారు. రాజకీయ కక్షలు కొంత కారణంఅయితే, అధికార కాంక్ష పతాకస్థాయికి చేరిన స్థితిలో జరిగిన హత్యలు మరికొన్ని. వీటన్నింటికంటే బేనజీర్‌భుట్టోపై జరిగిన దాడిని చరిత్రలో అత్యంత క్రూరమైన, కిరాతకమైన హత్యగా పాకిస్థాన్ ప్రజలు చెప్పుకుంటారు. కేవలం రాజకీయ నాయకులేకాకుండా దైవదూషణ చట్టంపై మాట్లాడినందుకు కూడా కొందరిని మట్టుబెట్టారు. రావల్పిండి ఎన్నికల ర్యాలీలోనే ఆత్మాహుతి దాడితో అప్పటి ప్రధాని బేనజీర్‌భుట్టో ప్రాణాలు వదిలారు. అలాగే పోలీస్ ఎన్‌కౌంటర్‌లో ఆమెసోదరుడు మరో నలుగురు సహచరులుకూడా మృతిచెందారు. హింస, తీవ్రవాదం ఉన్న చోట ప్రజాస్వామ్యం బలహీనమైపోతుందని దేశంలో ప్రజా హక్కులనేతలు, పౌరహక్కుల సంఘాలు ఘోషిస్తున్నా అధికార కాంక్ష వెంటాడుతుండటంతో నేతల హత్యల పరంపర కొనసాగుతోంది. ఒకరినొకరు దేశద్రోహులుగా అభివర్ణించుకోవడం పొరుగుదేశంలో పరిపాటి అయిపోయింది. ఉగ్రవాదసంస్థలకు నిలయంగా కొన్ని ప్రాంతాలు మారిపోవడం, అల్‌ఖైదా, ఐఎస్‌ఐ వంటి ఉగ్రవాదుల ఛాయలు కూడా అక్కడి నేతలపై కనిపించడం వంటి వాటితో అంతర్జాతీయంగా అప్రతిష్ట మూటగట్టుకున్న పాకిస్థాన్‌లో మారిన ప్రభుత్వం ఈ అపప్రధను తొలగించుకునేందుకు ఇపుడు ఆపసోపాలు పడుతోంది. ఈ అపప్రధ నుంచి గట్టెక్కడం మాట అటుంచితే దేశంలో రాజకీయ అస్థిరత అంతకంతకూ పెరుగుతున్నదనడానికి ఇమ్రాన్ సుదీర్ఘ రాజకీయ ర్యాలీలేనని చెప్పవచ్చు. ఎన్నికలు నిర్వహించాలని, దొడ్డిదారిన ఏర్పడిన ప్రభుత్వం మనుగడ సాగించలేదని, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న డిమాండ్ పైనే ఇమ్రాన్‌చేస్తున్న ప్రయత్నాలకు ఆయనపై హత్యాయత్నాలు ముందుముందుకూడా జరగవన్న నమ్మకం లేదు. ఏడుదశాబ్దాలుగా రాజకీయ నేతలు, ప్రత్యర్థుల హత్యలు జరిగిన చరిత్ర ఉన్న పాకిస్థాన్‌లో ఈ అమానుష వైఖరి ఇంకెంతకాలం కొనసాగుతుందో చెప్పలేం. అతివాదం, తీవ్రవాద భావజాలం మెండుగా ఉన్న పొరుగుదేశంలో ఏ ఒక్క అధ్యక్షుడు కూడా పూర్తిస్థాయి పాలన కొనసాగించిన దాఖలాలులేవు. సైనిక ప్రభుత్వాలే ఎక్కువ కాలం కొనసాగాయి. తిరుగుబాట్లతోనే ఎక్కువ కాలం మిలిటరీ పాలన కొనసాగింది. 1954 నుంచి నేటివరకూ కూడా సైనిక తిరుగుబాటు కొనసాగింది. 1977లో జియావుల్ హక్, 1999లో పర్వేజ్‌ముషారఫ్ వంటి వారు సైనికపాలనను కొనసాగించారు. మరికొన్నిసార్లు తిరుగుబాట్లు కూడా విఫలం అయిన దాఖలాలున్నాయి. అయితే ఎన్నికల్లో గెలిచి సంకీర్ణ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇమ్రాన్ ఇపుడు విపక్షనేతగా తిరిగి తన పోరాటం కొనసాగిస్తున్నారు. ఎదురయ్యే ప్రాణహానిపట్ల అప్రమత్తంగా లేకుంటే పాకిస్థాన్‌లో ఈతరహా దాడులు మరికొన్ని చోటుచేసుకోవడం తద్వారా రాజకీయ అస్థిరత మరింత పెరగడం ఖాయమని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు.

మత బోధలన్నీ ఎల్లప్పుడూ నిర్మాణాత్మకంగా ఉండాలే గాని విధ్వంసాత్మకాలు కాకూడదు.



స్వామి వివేకానంద

భోగభాగ్యాలు మంచితనాన్ని తీసుకురావు. కాని మంచితనం మాత్రం అభిమానాన్ని, ఆశీర్వచనాలను తీసుకువస్తుంది.



సోక్రటీస్

## ప్రజావాక్కు

### శంకుస్థాపనలతో ఒరిగేది శూన్యం?

విశాఖ పర్యటనకు రానున్న ప్రధాని అనేక ప్రాజెక్టులకు, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు పత్రికల్లో వార్తలువస్తున్నాయి. అయితే గతంలో ఏడుసంవత్సరాల క్రితం ప్రధానమంత్రి శంకుస్థాపనచేసిన అమరావతి రాజధాని నిర్మాణం ప్రస్తుతంపాలకుల నిర్వాకంతో అర్థాంతరంగా ఆగిపోయింది. కోర్టు ఉత్తర్వులు స్పష్టంగా ఉన్నా పాలకులు నిర్లక్ష్యంగా, ఉద్దేశపూర్వకంగా అడుగుముందుకు పడకుండా సకల ప్రయత్నాలు చేస్తున్నారు. అమరావతి శంకుస్థాపన చేసిన ప్రధాని గంగాజలం, పార్లమెంట్ భవనం నుంచి తెచ్చిన మట్టిని భూమి పూజలో సమర్పించిన వైనాన్ని రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదు. రాజధాని లేకుండా రాష్ట్రాన్ని విభజించిన కేంద్రానికి, రాష్ట్రానికి రాజధాని నిర్మించి ఇవ్వాల్సిన నైతిక బాధ్యత ఉంది. రాజధాని విషయంలో కేంద్రవైఖరిపై అనేక అనుమానాలు ఉన్నాయి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### విద్యలో ఫలిస్తున్న ఆంధ్రప్రదేశ్ కృషి

రాష్ట్రాల్లో పాఠశాల విద్యాప్రమాణాల్ని యేటేటా కేంద్రం పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ ద్వారా మదింపు వేస్తుంది. ఫలితాలు నిర్వహణ తదితర అంశాల్లో 70 సూచీలను ఆధారం చేసుకుని ఇచ్చే ర్యాంకుల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలోఉండడం అభినందనీయం. సూచీల్లో వచ్చే పాయింట్స్ ఆధారంగా లెవెల్ 2 పొందిన ఏడురాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కూడా నిలవడం గర్వకారణం. 2019కి ముందు లెవల్ 6లో ఉన్న రాష్ట్రం గుజరాత్, కేరళ, మహారాష్ట్రలతో సమానంగా ముందువరుసలోకి రావడం ప్రభుత్వం చేస్తున్న కృషికి తగ్గఫలితం. పాఠశాలలో విద్యాప్రమాణాలు పెంచడానికి, సౌకర్యాలు కల్పించడానికి బోధనలో నాణ్యతను మెరుగుపర్చడానికి ముఖ్యమంత్రి శ్రద్ధచూపెడుతున్నారు. ఫలితంగా ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరిగాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలి

రాష్ట్రంలో సహకార వ్యవసాయ పరపతి సంఘాల పాలకవర్గాల గడువు ముగిసి ఆరు సంవత్సరాలు గడిచినా ఆయా సంఘాలకు ఎన్నికలు జరపకపోవడం పాలకుల వైఫల్యమే! పార్టీకార్యకర్తలతో నామినేటెడ్ డైరెక్టర్లను నియమించి ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడటం సరికాదు. సెంటు భూమి లేకపోయినా నాయకుల అండదండలతో డైరెక్టర్లుగా నియమితులైనవారు పెత్తనం చెలాయిస్తున్నారు. రాష్ట్రంలోని రైతు సంఘాలు, రాజకీయ పక్షాలు ఎన్నికల కోసం న్యాయ, రాజకీయ పోరాటం చేయాలి.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### నిరుపయోగంగా ఆర్టీసీ బస్టాండ్లు

ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించాలనే సదుద్దేశంతో గ్రామీణ, మండల కేంద్రాల్లో బస్టాండ్లను నిర్మించింది. ప్రయాణికులకు ఎండ, వాన నుంచి రక్షణనిచ్చే ప్రయాణ ప్రాంగణాలునిర్వహణలేక నిరుపయోగంగా మారుతున్నాయి. చాలా చోట్ల బస్టాండ్లలోకి బస్సులో రాకపోవడం, కొన్నేళ్లగా వీటిని వినియోగించకపోవడంతో శిధిలావస్థకు చేరుకుంటున్నాయి. బస్టాండ్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటున్నాయి. రాత్రి సమయాలలో మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయి. ఆర్టీసీ అధికారులు బస్టాండ్లలోకి బస్సులు వెళ్లేలాచర్యలు తీసుకోవాలి. మండల కేంద్రాల్లోని బస్టాండ్లలో కంట్రోలర్లను నియమించి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి. బస్టాండ్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలి. ప్రయాణికుల ఇబ్బందులను తీర్చాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రోడ్లను బాగు చేయాలి

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని రహదారులు గుంతలమయం అయ్యాయి. దీంతో ద్విచక్రవాహనదారులుతరచుగా ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో మధ్యతరగతి ప్రజలు వాహనాలురిపేర్లకు, ఆరోగ్య సమస్యల బాగుకు అధికశాతం డబ్బువెచ్చించాల్సి వస్తోంది. ప్రస్తుతం అధికశాతం రోడ్లపై వాహనాలు నడపలేని స్థితిలో ప్రమాదాలసంఖ్య ఎక్కువ అవుతున్నాయి. అంతేగాకుండా రోడ్ల మీద నీరు నిల్వకారణంగా దోమలు, ఈగలు ఇతర క్రిమికీటకాలు పెరగడంతో అనేకవ్యాధులు విజృంభించడానికి కారణమవుతోంది. కురిసిన భారీ వర్షాలకు రోడ్లపై కాలువలలో ఉన్న దోమల వల్ల ప్రజలు అల్లాడిపోతున్నారు. దీనివల్ల విషజ్వరాలు ఎక్కువై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం దోమల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం స్పందించి బ్లీచింగ్ తోపాటు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు

### నకిలీ బాబాలు

నేడు ఎందరో నకిలీ బాబాలు పుట్టుకొస్తున్నారు. డబ్బు సులువుగా సంపాదించడానికి బాబా అవతారలెత్తుతున్నారు. అమాయక ప్రజల భక్తిని సొమ్ము చేసుకుంటున్నారు. వీళ్ల చెప్పే తీయని మాటలకి, వారి రూపాలకి, హంగులకి ఆకర్షితులైన కొందరు వాళ్ల వలలోపడిపోతూ, ధనాన్ని సమర్పించుకుంటూ వారి పాదసేవకులుగా మారిపోతున్నారు. ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతులై ఈ మాయగాళ్లబారిన పడకుండా ఉండాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# చెమటోడ్చి గెలిచిన టిఆర్ఎస్

*2018 ముందస్తు శాసనసభ ఎన్నికలలో రాజగోపాల్ రెడ్డి ఐదు పార్టీల మహాకూటమితో తొంభైఏడు వేల ఓట్లు సాధిస్తే ఇప్పుడు ఒంటరిగా 86వేల ఓట్లు సాధించడం రాజగోపాల్‌రెడ్డి నైతిక విజయం. మునుగోడు ఉపఎన్నికల ప్రజా విజయంకాదు. అది పార్టీలు ప్రలోభాల విజయమే కానీ మునుగోడు ఉపఎన్నిక 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలను ప్రభావితం చేస్తుందనడంలో సందేహంలేదు. రాబోయే ఎన్నికలలో పోటీ ఎవరి మధ్య జరుగుతుంది అనే సంకేతం ఈ ఎన్నిక ఇచ్చినట్లుగానే భావించాలి. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు రక్తి కట్టిస్తాయనడంలో సందేహంలేదు. మునుగోడు ఉప ఎన్నికలలో ఏపార్టీ గెలిచినా ప్రజలను ప్రలోభాలకుగురిచేసి అత్యంత ఖరీదైనఎన్నికగా మార్చి వేసి ప్రజాస్వామ్యాన్ని నియోజకవర్గంలో ఖూనీచేశారనే చెప్పాలి.*

డాక్టర్ తిరునాహరి శేషు

ఎట్టకేలకు మునుగోడు శాసనసభ ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ గెలిచేసింది. ఈ గెలుపు టిఆర్ఎస్ పార్టీకి సునాయాసంగా లభించిన విజయం కాదు. హోరాహోరీగా జరిగిన ఉప పోరులో టిఆర్ఎస్ పార్టీ అంతిమవిజేతగా నిలిచింది. మునుగోడు ఉపఎన్నికలలో టిఆర్ఎస్ గెలిచి ఓడితే బిజెపి ఓడి గెలిచిందనే చెప్పాలి. సాధారణంగా ఉప ఎన్నికలలో అధికార పార్టీకి సానుకూలమైన ఫలితాలు వస్తాయి. అదే వరవడిలో మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ స్వల్పఆధిక్యతతో బిజెపిపై విజయం సాధించింది. త్రిముఖపోటీ జరిగిన ఈ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తన సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోలేకపోవడమే కాదు డిపాజిట్ కూడా కోల్పోయి దారుణమైన ఓటమి చెందిందనే చెప్పాలి. ఈ ఉప ఎన్నికలో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించినా ఈ విజయం రాజకీయంగా టిఆర్ఎస్ పార్టీకి పెద్దగా ఉపయోగపడకపోవచ్చు. భారతీయ జనతా పార్టీ ఓడిపోయినా గణనీయమైన ఓట్లుసాధించి 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల నాటికి టిఆర్ఎస్‌కి రాష్ట్రంలో బలమైన ప్రత్యర్థిగా నిలబడబోతుందనే చెప్పాలి. మునుగోడు శాసనసభ ఉప ఎన్నికలో టిఆర్ఎస్ గెలుపులో వామపక్షాల ఓట్లు కీలకంగా కనిపిస్తున్నాయి. ఈ నియోజకవర్గంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఐదు పర్యాయాలు గెలుపు సాధించింది అంటే మునుగోడు శాసనసభ స్థానంలో వామపక్షాలు దరిదాపు పది నుండి 15 వేల ఓటుబ్యాంకు కలిగి ఉన్నారనే అభిప్రాయం ఉంది. వామపక్షాల ఓట్ల వల్లనే టిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించినట్లుగా ఓటింగ్ సరళి స్పష్టం చేస్తుంది. వామపక్షాలు టిఆర్ఎస్‌కి మద్దతు ఇవ్వడమే కాదు వామపక్ష నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేయడంతో వామపక్షాల మద్దతు టిఆర్ఎస్ గెలవడానికి ఉపపోరులో సానుకూలమైన రాజకీయ వాతావరణం కల్పించిందనే చెప్పాలి. 18వేల కోట్ల రూపాయల కాంట్రాక్టు పొంది పార్టీ మారి ఉప ఎన్నికకు రాజగోపాల్ రెడ్డి కారణమయ్యారనే ఆరోపణతోపాటు ఉప ఎన్నికకు ముందు మొయినాబాద్ ఫామ్ హౌస్ ఎమ్మెల్యేల కొనుగోలు ఉదంతం రాజగోపాల్‌రెడ్డి ఓటమికి దారితీసాయనే చెప్పాలి. కాంట్రాక్టుకు సంబంధించిన వ్యవహారాన్ని ప్రచారంలో టిఆర్ఎస్ విస్తృతంగా ఉపయోగించుకొని ఆరోపణలు చేస్తుంటే ఆ ప్రచారాన్ని తిప్పి కొట్టడంలో ప్రజలను ఒప్పించడంలో భారతీయ జనతాపార్టీ చేష్టలుడికి నిలబడిపోయింది అని చెప్పాలి. కాంట్రాక్టు ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారాలను టిఆర్ఎస్ ప్రచారం చేసినంతగా లిక్కర్ స్కాంని ప్రజల్లోకి తీసుకుపోవడంలో బిజెపి నాయకులు పూర్తిగా విఫలమవ్వటం వలన ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ లబ్ధిపొందింది అని చెప్పాలి. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఓట్లతో గ్రామీణ ప్రాంతాలలో టిఆర్ఎస్ ఎక్కువఓట్లను సాధించగలుగుతుంది కాబట్టి చౌటుప్పల్ చండూర్ రెండు మున్సిపాలిటీల్లో ఎక్కువ ఓట్లు సాధించడం ద్వారా గెలుపు సాధించాలని భారతీయ జనతాపార్టీ భావించింది. కానీ చౌటుప్పల్ చండూరు మున్సిపాలిటీలలో భారతీయ జనతాపార్టీకి మెజార్టీ రాకపోగా టిర్ఎస్ కంటే తక్కువ ఓట్లు రావడంతో బిజెపి కూటమి అంచుల్లోకి చేరిపోయింది. మొత్తం 15 రౌండ్ల ఓట్ల లెక్కింపులో చౌటుప్పల్‌కు చెందిన రెండు మూడు రౌండ్ల ఓట్ల లెక్కింపులో మాత్రమే బిజెపికి స్వల్ప ఆధిక్యత లభించింది. రెండు మున్సిపాలిటీలలో బిజెపి అంచనాలకు తగినట్లుగా ఓట్లు రాకపోవడానికి




ప్రధాన కారణం ఆ రెండు మున్సిపాలిటీలలో ఓటింగ్ శాతం తగ్గిపోవడమే. గ్రామీణ ప్రాంతాలలో 90శాతానికిపైగా ఓట్లు పోల్ అయితే చండూర్ చౌటుప్పల్ మున్సిపాలిటీలలో కేవలం 70శాతం ఓట్లు మాత్రమే పోలయ్యాయి. కాబట్టి ఈ రెండు మున్సిపాలిటీలలో బిజెపికి ఆశాజనక ఫలితాలు రాకపోవడం ఓటమికి దారితీసింది. ఉప ఎన్నికల ప్రచారంలో బిజెపితో పోలిస్తే టిఆర్ఎస్ దూసుకుపోయింది అనే చెప్పాలి. అధికారంలో ఉన్న అనుకూలతతో ప్రచారంలోనూ ఓటర్లను ప్రలోభపెట్టడంలో టిఆర్ఎస్ దూకుడుని ప్రదర్శించడంలో స్వల్పతేడాతో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది అనేచెప్పాలి. ప్రచారానికి 86 మంది ఎమ్మెల్యేలను 15 మందిమంత్రులను మోహరించడం స్వయంగా ముఖ్యమంత్రి రెండుసార్లు నియోజకవర్గంలో బహిరంగ సభలోపాల్గొనటం అంటే ఎన్నికను టిఆర్ఎస్ పార్టీ ఎంత ప్రతిష్టాత్మకంగా భావించిందో అర్థమవుతుంది. ఓటర్లకు డబ్బులు పంచడంలో సంక్షేమ పథకాల లబ్ధిదారులను బెదిరించడంలో అధికార పార్టీ ముందంజలో ఉండటం టిఆర్ఎస్ పార్టీని విజయతీరాలకు చేరవేసిందనే చెప్పాలి. మునుగోడుకు చెందిన బయటి ప్రాంతాలలో హైదరాబాద్‌లో ఉన్న ఓటర్ల ఓట్లు వేయించుకోవడంలో బిజెపి పార్టీ కంటే టిఆర్ఎస్ ముందు ఉండటంతో కొద్దిపాటి ఓట్ల తేడాతో టిఆర్ఎస్ పార్టీ ఉప ఎన్నికలో విజయం సాధించింది. మునుగోడు శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తన సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోలేకపోగా డిపాజిట్‌ని కూడా కోల్పోవడంతో కాంగ్రెస్‌కి రాజకీయంగా తీవ్ర నిరాశకు గురిచేసే అంశమే. ఈ నియోజకవర్గానికి 13 సార్లు ఎన్నికలు జరిగితే ఆరు పర్యాయాలు కాంగ్రెస్ గెలిచింది. కాంగ్రెస్‌కి బలమైన ఓటుబ్యాంకు ఉంది కానీ కాంగ్రెస్ మునుగోడు ఉప ఎన్నికలో మూడోస్థానానికి పరిమితం అవటం ఆ పార్టీకి తీవ్ర నష్టం కలిగించే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్ తనకేడర్ని కాపాడుకోడంలో విఫలమవటమేకాదు రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేసిన తరువాత కాంగ్రెస్ వ్యవహరించిన తీరు మధుహాష్కికి రామిరెడ్డి దామోదర్ రెడ్డి లాంటి వాళ్లపై ప్రచారబాధ్యతలు పెట్టడం వారిద్దరూ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వ్యతిరేకులు అనే ముద్ర ఉండటంతో కాంగ్రెస్ వ్యూహాత్మక తప్పిదాలు కాంగ్రెస్ పుట్టముంచాయి. ఫలితంగా కాంగ్రెస్ దారుణమైన ఓటమిపాలైంది. 2014లోపాల్వాయి స్రవంతి స్వతంత్ర అభ్యర్థిగా 27వేలఓట్లు సాధిస్తే ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కేవలం 24వేలఓట్లను మాత్రమే సాధించి దారుణమైన ఓటమిపాలైంది. ఎన్నిక ప్రారంభమైన దగ్గర నుండి టిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్యనే పోటీ బిజెపి మూడో స్థానానికే పరిమితం అనే ప్రకటనలు ప్రత్యర్థి పార్టీలు చేసినా భారతీయ జనతాపార్టీ 12వేల ఓట్ల నుండి 86వేల పైచిలుకు ఓట్లు సాధించి ఓడినా గౌరవప్రదమైన స్థానంలో నిలబడింది. రాజగోపాల్‌రెడ్డి కేంద్రంగా టిఆర్ఎస్ కాంగ్రెస్ చేస్తున్న దాడికి ఎదురొడ్డి రాజగోపాల్ రెడ్డి నిలబడటం నైతిక విజయం అని అభిప్రాయంవ్యక్తం అవుతుంది. ఈ ఉప ఎన్నికలో టిఆర్ఎస్ గతంలోకంటే 23వేల ఓట్లు అదనంగా సాధించడానికి వామపక్షాల ఓట్లేకారణం అంటే ఈ నియోజకవర్గంలో టిఆర్ఎస్ అదనంగా సాధించిన ఓట్లు ఎక్కడ అనే ప్రశ్న తలెత్తుతుంది. 2018 ముందస్తు శాసనసభ ఎన్నికలలో రాజగోపాల్ రెడ్డి ఐదు పార్టీల మహాకూటమితో తొంభైఏడు వేల ఓట్లు సాధిస్తే ఇప్పుడు ఒంటరిగా 86వేల ఓట్లు సాధించడం రాజగోపాల్‌రెడ్డి నైతిక విజయం. మునుగోడు ఉపఎన్నికల ప్రజా విజయంకాదు. అది పార్టీలు ప్రలోభాల విజయమే కానీ మునుగోడు ఉపఎన్నిక 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలను ప్రభావితం చేస్తుందనడంలోసందేహంలేదు. రాబోయే ఎన్నికలలో పోటీ ఎవరి మధ్య జరుగుతుంది అనే సంకేతం ఈ ఎన్నిక ఇచ్చినట్లుగానే భావించాలి. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు రక్తి కట్టిస్తాయనడంలో సందేహంలేదు. మునుగోడు ఉప ఎన్నికలలో ఏపార్టీ గెలిచినా ప్రజలను ప్రలోభాలకుగురిచేసి అత్యంత ఖరీదైనఎన్నికగా మార్చి వేసి ప్రజాస్వామ్యాన్ని నియోజకవర్గంలో ఖూనీచేశారనే చెప్పాలి. ●

# అనాథ పిల్లల చదువులకు వెలుగులెక్కడ!


అంకం నరేష్

మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని వెనుకబడిన వర్గాల నిరుపేద, అనాథ బాలికలకు గుణాత్మక విద్యను అందించాలని ఉద్దేశ్యంతో ప్రారంభమైన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు సమస్యలకు నిలయాలుగా మారాయి. తమ పిల్లలు బాగా చదువుకునే అవకాశం వచ్చిందని కొండంత ఆశతో ఎంతోమంది నిరుపేదలు ఈ విద్యాలయాల్లో చేర్పిస్తే వారి ఆకాంక్షలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీళ్ల చల్లుతున్నాయి. అటు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కాక ఇటు విద్యార్థుల మౌలిక వసతులు నెరవేరక ప్రభుత్వాలు ఏటా చెప్పే మాటలు నీటి మూటలుగా మిగులుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 474 కస్తూర్బా పాఠశాలలు పనిచేస్తున్నాయి. ఇందులో 12వేల మంది మహిళా ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ యేడాది తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మరో 20కేజిబివీలను మంజూరు చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో 208కేజిబివిలలో ఇంటర్‌వరకు విద్యను అందిస్తున్నారు. ఈ విద్యాసంవత్సరం మరో 37 కస్తూర్బా పాఠశాలల్లో ఇంటర్ స్థాయి వరకు విస్తరించారు. అన్నివర్గాలకు చెందిన నిరుపేదల బాలికలకు విద్యను అందిస్తున్న కస్తూర్బా ఉపాధ్యాయులు 2004 నుండి గత 18 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు. ప్రతి యేడాది ఏప్రిల్ రాగానే తీసివేయడం మరల వారం రోజుల లోగా రెన్యువల్ చేయడం ఆనవాయితీగా వస్తుంది. చాలీచాలని జీతంతో ఇంటర్ వరకు పాఠాలు చెప్తారు. రోజుకొక మహిళ ఉపాధ్యాయురాలు రాత్రిపూట వార్డెన్ డ్యూటీ చేయాల్సిందే. శుభకార్యం వచ్చినా, పండుగ వచ్చినా విధుల్లో ఉండాల్సిందే. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయులకు పే స్కేల్ ఇవ్వాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేకుండా పోయింది. సమాన పనికి సమానవేతనం చెల్లించాలని సుప్రీం కోర్టు తీర్పు చెప్పినప్పటికీ ఈ ఉపాధ్యాయుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. సాధారణ ప్రత్యేక సెలవుల విషయంలో కూడా ఈ మహిళా ఉపాధ్యాయుల పట్ల వివక్ష ఎదురవుతున్నది. ప్రభుత్వ స్థానిక సంస్థల ఉపాధ్యాయులతో సమానంగా సెలవులు ఇవ్వడం లేదు. ప్రత్యేక ఆకస్మిక సెలువులు కేవలం 15మాత్రమే ఇస్తున్నారు. ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు, మెడికల్ రియింబర్స్‌మెంట్ వంటి సదుపాయం లేకపోవడంవల్ల పదుల సంఖ్యలో ఉపాధ్యాయులు ఆస్పత్రుల పాలై అప్పుల పాలవుతున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలల్లో వెనుకబడిన వర్గాల బాలికల నమోదు శాతం తక్కువగా ఉందన్న ఉద్దేశంతో బాలికల విద్యను ప్రోత్సహించడానికి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు ఏర్పాటు చేశారు. లక్ష్యం బాగానే ఉన్నా నిర్వహణ మాత్రం అస్తవ్యస్తంగా తయారైంది. విద్యాలయాలు కష్టాలకు నిలయాలుగా మారాయి. అరకొర వసతుల మధ్య విద్యార్థులు ఇబ్బందులు పడుతూ చదువుతున్నారు. ముఖ్యంగా గదుల కొరత తీవ్రంగా ఉంది. సరైన సంఖ్యలో మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. పాఠశాలల భవనాలకు కిటికీలు, అద్దాలు అమర్చకపోవడంతో భయం గుప్పిట్లో విద్యను అభ్యసిస్తున్నారు. అంతేకాకుండా రాత్రివేళల్లో పాములు స్వైర్య విహారం చేస్తున్నాయి. దుప్పట్లు ఏకరూప దుస్తులు సకాలంలో అందడం లేదు. పురుగుల అన్నం తింటూ, మురికినీళ్లు తాగుతూ ఇటీవల అస్వస్థతకు గురైన సంఘటనలు రాష్ట్రంలో జరిగాయి. రాష్ట్రంలో అన్ని కస్తూర్బా పాఠశాలలో 2015 సంవత్సరంలో చలికాలంలో వేడి నీటిని అందించేందుకు సౌర వేడి నీటిప్లాంట్లు ఏర్పాటు చేశారు. ఆ తర్వాత చాలా ఏళ్లుగా అవి పనిచేయడం లేదు. వాటి మరమ్మతుల విషయంలో అధికారులు జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ●

# బాలకార్మిక వ్యవస్థకు తెరపడేదెప్పుడు?

ఐ.పి.రావు

భారతదేశంలో బంధిత శ్రమ చట్టరీత్యానేరం. అనేక చట్టాలు బాండెడ్ లేబర్‌ను నిషేధిస్తున్నాయి. అయినప్పటికీ దేశవ్యాప్తంగా అనేక పరిశ్రమల్లో బాండెడ్ లేబర్, బాలకార్మిక వ్యవస్థ కొనసాగుతోంది. ముఖ్యంగా ఇటుకల తయారీ పరిశ్రమ, గాజుల తయారీ పరిశ్రమ, వ్యవసాయరంగంలో ఎక్కువగా ఉంటుంది. 'డబుల్ ఇంజన్' ప్రభుత్వం, దేశ రాజధాని ఢిల్లీ ఉన్న ప్రాంతం అనగా ఉత్తరప్రదేశ్‌లో ఉన్న వివిధ ఇటుకలు తయారీ, గాజుల పరిశ్రమల్లో బాండెడ్ లేబర్, బాలకార్మికులు అధికంగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 18 లక్షల మంది వీరిలో 1.4 శాతం మంది భారతదేశ ప్రజలు ముఖ్యంగా ఇటుకల తయారీ, తివాచీలు తయారీ, గాజుల పరిశ్రమల్లో బానిసలుగా పనిచేస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇక రోడ్డుపక్కన పలు పరిశ్రమల్లో, దుకాణాల్లో కొన్ని లక్షలమంది బాండెడ్ లేబర్ బాలకార్మికులుగా పనిచేస్తూ, అతి దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నట్లు పౌరహక్కుల నేతలు చెబుతున్నారు. ఈ విషయాలు అన్ని పైకి నామమాత్రంగా కనపడేవి. కానీ వాస్తవంగా లోతుగా అధ్యయనం చేస్తే దేశవ్యాప్తంగా కోట్లసంఖ్యలో ప్రజలు కనపడతారు అని తెలిపారు. మానవ హక్కుల కమిషన్ నివేదిక ప్రకారం 14 లక్షల మంది పిల్లలు బానిసలుగా జీవిస్తున్నట్లు తెలిపింది. కానీ వాస్తవంగా 30లక్షల పైమాటే అని 'నేషనల్ కన్వీనర్ ఆఫ్ పీపుల్స్ విజిలెన్స్ కమిటీ ఆన్ హ్యూమన్ రైట్స్ (పి.వి.సి.హెచ్.ఆర్) తెలిపింది. 'సేవ్ ది చిల్డ్రన్' ప్రతినిధి మాట్లాడుతూ సుమారు 2.1 చిన్నారులు ఉత్తరప్రదేశ్‌లో బడిమానేసి, బాలకార్మికులుగా పనిచేస్తున్నారు అని తెలిపారు. బాండెడ్ లేబర్ నిషేధిత చట్టం 1976, ఐ.పి.సి.లోని పలు సెక్షన్లు కింద రేప్, అక్రమ రవాణా, అఘాయిత్యాలు, కిడ్నాప్, బానిసత్వం, ప్రజలను బానిసలుగా అమ్మటం, కొనటం వంటివి చట్టవిరుద్ధం. అయినా ఈ వ్యవహారాలు అనేకపరిశ్రమల్లో అనేకచోట్ల ప్రతినిత్యం దేశంలో జరుగుతున్న సామాజిక దౌర్భాగ్యం. దీనికి ప్రధాన కారణం పేదరికం, నిరక్షరాస్యత, అణగారిన కులాలు, జాతులు, మతాల వారే ఈ రొంపిలోకి దిగబడి, తమతమ జీవితాలను దుర్భరం చేసుకొనుట తరచూ జరుగుతున్న పరిణామాలు. తరచూ మధ్యవర్తుల మాయమాటల్లో పడి తమ భవిష్యత్తును చీకటిమయం చేసుకుంటున్నారు. ముందుగా ఏజెంట్లు అడ్వాన్స్‌గా డబ్బులు ఇవ్వడం, ఉచిత నివాసం, ఉద్యోగం వంటి ఆశలుచూపి ఈ పేదవారిని ఆకర్షించి, ఇటుకలు పరిశ్రమలు యజమానులకు, కార్పెట్ తయారీ, గాజుల పరిశ్రమల యజమానులకు బాండెడ్ లేబర్‌గా అప్పచెప్పుతున్నారు. దీంతో వీరి జీవితాల్లో చీకటి కమ్ముకుని కనీస అవసరాలు లేకుండా, చివరికి మహిళలు శీలం సైతం కోల్పోతున్న సంఘటనలు కోకొల్లలు. బడిముఖం చూడని చిన్నారులు బాలకార్మికులుగా, లక్షల సంఖ్యలో ఉండుట అత్యంత దయనీయ పరిస్థితి. జువైనల్ జస్టిస్ యాక్ట్ 1986 ప్రకారం, చిన్నపిల్లలు చేత పనిచేయిస్తే మూడు సంవత్సరాల జైలుశిక్ష, జరిమానా విధిస్తారు అని తెలిపినా, బేఖాతరు చేస్తూ బాలకార్మికుల చేత పనిచేయిస్తూ ఇటుక, కార్పెట్, గాజుల తయారీ పరిశ్రమ యజమానులు కోట్లు గడిస్తున్నారు.



మనదేశం 'సంక్షేమ రాజ్యం'అని చెప్పుకుంటున్నా, పలు విషయాల్లో సంక్షోభం ఎదుర్కొంటున్నసంగతి మరువరాదు. ఒక్కమాటలో చెప్పాలంటే సంక్షేమ రాజ్య విఫలానికి ఈ బాండెడ్ లేబర్ ప్రత్యక్ష నిదర్శనం అని చెప్పవచ్చు. వీరికి కనీస అవసరాలు తిండి/బట్ట/గూడు లేకుండా ఉండుట గమనార్హం. దీనికి ప్రధాన కారణం వీరు పనిచేసే ప్రదేశాలు ఇటుక బట్టీలు, గాజుల పరిశ్రమలు ఊరుకి దూరంగా, జనసంచారం తక్కువగా ఉన్న చోట ఉండుట. క్లోజ్డ్ గృహాల్లో, నలుగురికి కనపడకుండా ఉండే ప్రాంతాల్లో ఈ పరిశ్రమలు ఏర్పాటు చేస్తారు. అందుచేతనే యజమానులు చేతుల్లో తరచూమోసాలకు గురవుతున్నట్లు సమాచారం. వీరికి చదువురాకపోవడం, కనీసం డబ్బులు లెక్క చూసుకోవడంరాని పరిస్థితుల్లో వీరు ఉండుట అత్యంత బాధాకరమైన విషయం. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా భారతదేశంలో సుమారు 14 లక్షల మంది బానిసలుగా బతుకుతున్నట్లు యు.యస్, సెనేట్ కమిటీ ఆన్ ఫారిన్ రిలేషన్స్ నివేదికలో 2016లోనే పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 27 లక్షల మంది బానిసలుగా బతుకుతున్నట్లుగా కూడా ఈ నివేదిక పేర్కొంది. ఉత్తరప్రదేశ్‌లో వివిధ ఇటుకలు తయారీ, గాజుల, కార్పెట్ తయారీ పరిశ్రమల్లో పనిచేయడానికి ఎక్కువగా బుందేల్‌ఖండ్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాల నుంచి అత్యంత పేద తరగతి ప్రజలు, వెనుకబడిన ప్రాంతాల నుంచి వచ్చి పనిలో చేరుతారు. ముఖ్యంగా కుటుంబ సభ్యులతో పని చేయడానికి వస్తారు. వీరు అందరూ యజమాని ఇచ్చిన స్థలం లేదా పొలంలో మట్టితీసి, నీరుతో తడిపి, ముద్ద చేసి, ఇటుకలు తయారు చేస్తారు. తదుపరి కాల్చి యజమాన్యానికి అప్పచెప్పుతారు. వెయ్యి ఇటుకలకు కేవలం 200 రూపాయలు ఇస్తూ వీరి శ్రమను అత్యంత ఘోరంగా దోచుకుంటున్నారు. బయట మార్కెట్లో యజమానులు వెయ్యి ఇటుకలను ఏడువేల రూపాయలకు అమ్మి కోట్ల రూపాయలు గడిస్తున్నారు. కొంతమంది మహిళలు, ఏజెంట్లు మాయమాటల్లో పడి తమ శీలాన్ని పోగొట్టుకుంటున్నారు అని తెలిపారు. ఇక చిన్న పిల్లలు బడికి వెళ్లకుండా తల్లిదండ్రులు చేసే ఇటుకలు తయారీలో సహాయపడుతున్నారు. పెద్దాయ్యాక వీరు ఇలాగే జీవితాలు కొనసాగిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలే ఎక్కువగా ఈ పనుల్లో ఉంటున్నారు అని సెంటర్ ఫర్ రూరల్ ఎడ్యుకేషన్ యాక్షన్ సెక్రటరీతెలిపారు. ఇక గాజులతయారీ విధానాన్ని చూస్తే 350గాజులు తయారు చేస్తే కేవలం ఆరు రూపాయలు కూలీగా ఇస్తున్న విషయం విస్మయం కలిగిస్తోంది. రోజుకు 12 నుంచి 14గంటలు పనిచేస్తే, కేవలం 180 రూపాయలు దక్కటం లేదు అని బంధీ శ్రామికులు వాపోతున్నారు. ఇదే విషయాన్ని 'నేషనల్ కన్వీనర్ క్యాంపైన్ ఫర్ ఉమెన్ అండ్ చైల్డ్ రైట్స్ వారు ధృవీకరిస్తున్నారు. ఇటువంటి విషయాలు బయట ప్రపంచానికి, అధికారుల దృష్టికి తెలియకపోవడానికి ప్రధాన కారణం వీరు పనిచేసే ప్రదేశాలు ఊరికి దూరంగా, జనసంచారం తక్కువగా ఉన్నచోట ఉండటం. వీరిలో ఎక్కువ మంది నిరక్షరాస్యులుగా ఉంటారు. మన ప్రాంతంలో కూడా ఇటుక బట్టీలు గాజుల పరిశ్రమలు ఊరికి దూరంగా ఉండటం గమనార్హం. కావున ఇకనైనా కార్మికశాఖ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రభుత్వ శాఖలు ఇటువంటి పరిశ్రమలపై ప్రత్యేకశ్రద్ధ వహించాలి. తరచూ తనిఖీ చేయాలి. అక్కడ పనిచేస్తున్న కార్మికుల మంచి చెడ్డలు, సౌకర్యాలు పరిశీలించాలి. వివిధ అంశాలపై అవగాహన కల్పించాలి. అక్షరాలు నేర్పించాలి. దేశ రాజ్యాంగం కల్పించిన హక్కులు, సమానత్వం, గౌరవంగా బతికే పరిస్థితి కల్పించాలి. బడిఈడు పిల్లలు బడిలో ఉండేటట్లు విద్య, స్త్రీ సంక్షేమ శాఖ పర్యవేక్షించాలి. బానిస బతుకులకు భరోసా కల్పించాలి. బంధిత శ్రమ నుంచి విముక్తి కలిగించాలి. ●



## యుపి అంబేద్కర్‌నగర్‌లో మహిళలపై విరిగిన పోలీస్ లాఠీ

**లక్నో, నవంబరు 7:** ఉత్తరప్రదేశ్‌లో మహిళలపైపోలీసులు లాఠీలు ఝుళిపించారు. వారిని కొడుతూ చెదరగొట్టారు. అంబేద్కర్‌నగర్‌జిల్లా జలాల్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. ఆ ప్రాంతంలో కొందరు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసారు. ఆ విగ్రహాన్ని కొందరు ధ్వంసంచేసారు. దానికి వ్యతిరేకంగా మహిళలు నిరసన వ్యక్తంచేసారు. తీవ్రస్థాయిలో ఆందోళనకు దిగారు. అక్కడకు వెళ్లినపోలీసులు వారిని చెదరగొట్టారు. లాఠీలతోనే కాకుండా పైపులు, కట్టెలతోకూడా వారిపై విరుచుకుపడ్డారు. ఒక మహిళకు తలపై బలమైన గాయం తగలడంతో ఆమె స్పాట్‌లోనే పడిపోయింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్‌మీడియాలోవైరల్ అయింది. ఆ వీడియోను చూసిన చాలామంది పోలీసులు మహిళలపట్ల ప్రవర్తించిన తీరును తప్పుపడుతున్నారు. పోలీసులు ఈ విధంగా వ్యవహరించడం రికాదంటున్నారు. అయితే దీనిపై పోలీసుల వాదన వేరేగా ఉంది. మహిళలు తమపై ఇటుకలతో దాడిచేసారని పోలీసులు చెప్పారు. అంతేకాదు ఓ మహిళా అధికారిని జుట్టుపట్టుకుని కొట్టారని ఆరోపించారు. ఆక్రమంలోనే తాము లాఠీలకు పనిచెప్పామని అన్నారు. కొందరు నిరసనకారులు పోలీసుకారుపై దాడిచేసి ధ్వంసం చేసారని అంబేద్కర్‌నగర్‌పోలీస్ అధికారి అజిత్‌కుమార్‌సిన్హా తెలిపారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి మైనర్‌ఫోర్స్ ఉపయోగించాల్సి వచ్చిందని ఆయన తెలిపారు.



## మోర్బీ ఘటనపై గుజరాత్ హైకోర్టు విచారణ

### నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశం

**గాంధీనగర్:** గుజరాత్‌లోని మోర్బీలో జరిగిన తీగల వంతెన దుర్ఘటనను ఆ రాష్ట్ర హైకోర్టు సుమోటోగా విచారణకు తీసుకుంది. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వంతోపాటు స్థానిక అధికారులకు నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనకు సంబంధించిన నివేదికను ఈ నెల 14లోగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గుజరాత్ హైకోర్టు ఆదేశించింది. బ్రిటీష్ కాలనాటి తీగల వంతెన అక్టోబర్ 30న మచ్చూ నదిలో కూలిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 135మంది ప్రాణాలు కోల్పోయారు. వంతెన కూలిన దుర్ఘటనకు సంబంధించిన వార్తాపత్రికల ద్వారా తెలుసుకున్న హైకోర్టు సుమోటోగా విచారణ చేపట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలో ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ, రాష్ట్ర హోంశాఖ, మోర్బీ మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్‌తోపాటు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు హైకోర్టు చీఫ్ జస్టిస్ అరవింద్‌కుమార్, జస్టిస్ అశుతోష్‌శాస్త్రితో కూడిన ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. దీనికి సంబంధించిన పూర్తి నివేదికను ఇవ్వాలని మానవ హక్కుల కమిషన్‌కు సూచించింది. తదుపరి విచారణను ఈ నెల 14న చేపడతామని తెలిపింది. ఇప్పటికే ఈ ఘటనకు బాధ్యులుగా గుర్తించిన వారిపై గుజరాత్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. స్థానిక మున్సిపాలిటీ చీఫ్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేసింది. వంతెనకు మరమ్మతులు నిర్వహించిన కంపెనీకి సంబంధించిన 9మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.

## హత్యాచార కేసులో ఆ ముగ్గురూ నిర్దోషులే: సుప్రీం

**న్యూఢిల్లీ, నవంబరు 7:** పదేళ్ల కిందట దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఓ సామూహిక అత్యాచార, హత్య కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో ముగ్గురు దోషులకు ఢిల్లీ హైకోర్టులో మరణశిక్ష పడగా, వారిని సర్వోన్నత న్యాయస్థానం సోమవారం నిర్దోషులుగా ప్రకటించింది. 2012లో ఢిల్లీలోని ఛావ్లా ప్రాంతంలో ఓ 19 యేళ్ల యువతి సామూహిక అత్యాచారం, హత్యకు గురైంది. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన ఢిల్లీ పోలీసులు ఉత్తరాఖండ్‌కు చెందిన ముగ్గురు యువకులపై కేసు నమోదు చేశారు. ఉత్తరాఖండ్‌కు చెందిన రవి కుమార్, రాహుల్, వినోద్ అనే యువకులు ఆ యువతిని కిడ్నాప్ చేసి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డారని దర్యాప్తులో తేలింది. అత్యాచారం తర్వాత ఆమెను అత్యంత పాశవికంగా చిత్రహింసలు పెట్టి చంపినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. హతురాలి మృతదేహాన్ని హరియాణాలోని ఓ పొలంలో గుర్తించారు. అనంతరం పోలీసులు వారిని అరెస్టు చేశారు. ఈ కేసులో మొదట విచారణ జరిపిన ట్రయల్ కోర్టు, ముగ్గురు నిందితులను దోషులుగా నిర్ధారించి మరణ శిక్ష విధించింది. ఈ తీర్పును సవాల్‌చేస్తూ నిందితులు ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం, ట్రయల్ కోర్టు తీర్పును సమర్థించింది. ఈ హత్యాచార ఘటన అత్యంత అరుదైనదిగా' అభివర్ణించిన హైకోర్టు, నిందితులకు ఉరిశిక్ష ఖరారు చేస్తే 2014లో తీర్పు వెలువరించింది. అయితే ఆ ముగుర్గు దోషులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం దోషుల ఉరిశిక్షను రద్దుచేసి, వారిని నిర్దోషులుగా ప్రకటిస్తూ సంచనల తీర్పునిచ్చింది.

## ఆడపిల్ల జన్మిస్తే ఆ ఆస్పత్రిలో ఫీజు లేదు..!

### ఉచిత సేవలందిస్తున్న పుణే డాక్టర్



**పూణె:** పూణేకు చెందిన ఓ వైద్యుడు తన ఆస్పత్రిలో ఆడపిల్లలు జన్మిస్తే ఫీజులు మాఫీ చేస్తున్నారు. పూణె నగరంలోని హడప్సర్ ప్రాంతంలో మెటర్నిటీ కమ్ మల్టీ స్పెషాల్టీ హాస్పిటల్‌ను నడుపుతున్న డాక్టర్ గణేశ్‌రఖ్ 11 ఏళ్ల క్రితం బేటీ బచావో జనాందోళన్ పేరుతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇప్పటి వరకూ తన ఆస్పత్రిలో 2430మంది ఆడపిల్లలు జన్మించారని ఆయన తెలిపారు. అంతేగాక, ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాక ఆడపిల్లల కుటుంబ సభ్యులను ఆటోరిక్షాలో వారి ఇళ్లకు చేర్చే బాధ్యత కూడా చేపట్టారు. ఆడపిల్లలు పుడితే చూడటానికి కూడా ఇష్టపడని సామాజిక ధోరణిలో మార్పు తెచ్చేందుకే ఈ మిషన్‌ను ప్రారంభించానని డాక్టర్ గణేశ్‌రఖ్ తెలిపారు. ఇప్పుడు తమ వైద్య సంస్థ మెడికేర్ హాస్పిటల్‌తో 4 లక్షల మందికిపైగా వైద్యులు, 13 వేల సామా జిక సంస్థలు, 25 లక్షలమంది వాలంటీర్లు కలిసి పని చేస్తున్నారని గణేశ్‌రఖ్ తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 930, మృతులు 2

### దేశంలో మొత్తం బాధితులు 4,46,61,516

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 930 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,61,516కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,16,492 మంది కోలుకోగా 14,515మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,509కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,33,403కి చేరగా,79,83,449మంది వరకు కోలుకున్నారు.1,48,394మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,23,222కి చేరింది. అందులో 67,49,131మంది కోలుకున్నారు.71,422మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,69,649కి చేరింది.అందులో 40,27,418మంది కోలుకున్నారు.40,300మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,92,810కి చేరింది.అందులో 35,53,707మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

## సిబిఐ సాక్షిగా మారిన లిక్కర్ బిజినెస్‌మాన్!

### మలుపులు తిరుగుతున్న ఢిల్లీ ఎక్సైజ్‌కేసు



**న్యూఢిల్లీ, నవంబరు 7:** ఢిల్లీ మద్యంపాలసీ అవినీతి అవకతవలకు సంబంధించిన కేసులో నిందితుడిగా ఉన్న వ్యాపారి ఇపుడు ప్రభుత్వం తరపు సాక్షిగా మారారు. సిబిఐ తన దర్యాప్తులో భాగంగా సిటీ కోర్టులో ఈ సమాచారం దాఖలుచేసింది. ఢిల్లీ డిప్యూటీ సిఎం మనిష్ సిసోడియా కూడా ఈకేసులో నిందితునిగా ఉన్న సంగతి తెలిసిందే. బిజినెస్‌మాన్ దినేష్ అరోరాకు ఢిల్లీకోర్టు గతవారంలోనే ఢిల్లీకోర్టు బెయిల్ మంజూరుచేసింది. అయితే సిబిఐ ఆ బెయిల్‌ను వ్యతిరేకించింది. సోమవారం దాఖలుచేసిన ఈకేసులో అరోరా ఈకేసులో తమకు సాక్షిగా ఉన్నారని తెలిపింది. వ్యాపారి దర్యాప్తునకు సహకరించారని, కీలకమైన సమాచారం ఇచ్చారని సిబిఐ వెల్లడించింది. ఢిల్లీ ప్రభుత్వం ఒక కొత్త మద్యం విధానాన్ని ప్రవేశపెట్టింది. దేశరాజధానిలో మద్యం విక్రయాలపై కొత్తపద్ధతిని తెచ్చింది. అయితే లెఫ్టినెంట్ గవర్నర్ అభ్యంతరాలు వ్యక్తం చేసారు. పలుసందేహాలు వ్యక్తంచేస్తూ సిబిఐ దర్యాప్తునకు లేఖరాసారు. అరవింద్‌కేజ్రీవాల్ ప్రభుత్వం ఈ కొత్త మద్యం పాలసీని రద్దుచేసి పాత విధానాన్నే పునరుద్ధరించింది. లెఫ్టినెంట్ గవర్నర్ ప్రమేయం వల్లనే తమ ప్రభుత్వం వేలకోట్ల రూపాయల రాబడిని కోల్పోయిందని, కొత్తపాలసీ ఫలితాల వెల్లడి కాకముందే గవర్నర్ జోక్యం పెచ్చుమీరిందని పేర్కొన్నారు. ఆమ్ ఆద్మీపార్టీ ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీ నాలు గునుంచి ఐదువేలకోట్ల రాబడిని తెస్తుం దని అంచనా వేసింది. అయితే అమలు కు రెండురోజులముందే లెఫ్టినెంట్ గవర్నర్ అనేక మార్పులను సూచిం చారు. 300 నుంచి 400 షాపులు ఈ సవరణల వల్ల ప్రారంభించలేని పరిస్థితి నెలకొంది.వారి లైసెన్సుఫీజులు, రెవె న్యూ కూడా రాలేదని ఆప్ వాదించింది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు కొద్దిరోజుల ముందే సిబిఐ తన దర్యాప్తు ప్రారంభించింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ ఇదే అదునుగా తన విమర్శలు సంధించారు. లెఫ్టినెంట్ గవర్నర్ కేంద్రానికి పావుగా పనిచేస్తున్నారని,తమ పార్టీప్రభుత్వాన్ని దెబ్బతీయడంద్వారా ఆప్‌ను గుజరాత్ ఎన్నికలకు వెళ్లకుండా అడ్డుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. మోడీ, అమిత్‌షాల స్వరాష్ట్రం గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ గట్టిపోటీ ఇస్తున్న సంగతి తెలిసిందే.

## ప్రధాని సమక్షంలో ఒక్కటైన 551 జంటలు



**గాంధీనగర్:** ప్రధాని నరేంద్రమోడీ సమక్షంలో 551 జంటలు వివాహబంధంతో ఒక్కటయ్యాయి. గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో జరిగిన సామూహిక వివాహ కార్యక్రమానికి హాజరైన ప్రధాని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఓ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జవహర్ మైదానంలో పాపా ని పర్లీ పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ జంటల్లో వధువులంతా తండ్రిని కోల్పోయినవారే కావడం గమనార్హం.

ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ నూతన జంటలు సమాజ హితం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గుజరాత్ క్రమక్రమంగా సామూహిక వివాహాల సంస్కృతిని అలవరచరుకుంటోంది. గతంలో ప్రజలు గొప్పలకుపోయి అప్పు చేసి పెద్ద మొత్తాల్లో ఖర్చు చేసి పెళ్లి వేడుకలు నిర్వహించేవారని ప్రధాని గుర్తు చేశారు. ఇప్పుడు ఖర్చు తగ్గించాలన్న చైతన్యం వచ్చింది. ఈ క్రమంలోనే సామూహిక వివాహాలవైపు మొగ్గు చూపుతున్నారని ప్రధాని అన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తన వంతుగా సామూహిక వివాహ కార్యక్రమాలకు హాజరై ప్రోత్సహించానని ప్రధాని గుర్తు చేశారు. సామూహిక వివాహాల్లో ఒక్కటైన జంటల్లో కొందరు..ఇంటికెళ్లాక బంధువుల ఒత్తిడితో మరోసారి వేడుకలు నిర్వహించడం కూడా తన దృష్టికి వచ్చిందని, అలా చేయొద్దని ప్రధాని హితవు పలికారు. అందుకు అయ్యే ఖర్చును మీ పిల్లల కోసం పొదుపు చేయాలని సూచించారు. ఆహార వృథాను అరికట్టడం, పొడి చెత్తను వేరు చేనయడంలాంటి చర్యలతో సమాజ హితం కోసం కృషి చేయాలని నూతన వధూవరులకు ప్రధాని సూచించారు.

## అమెరికా, దక్షిణ కొరియా వైమానిక కసరత్తులు

**ప్యాంగ్యాంగ్, నవంబరు 7:** ఉత్తరకొరియా గతవారమే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించిన విషయం విదితమే. దీంతో అమెరికా దక్షిణ కొరియా తమ ఉమ్మడి వైమానిక దళ విన్యాసాలతో ఉత్తరకొరియాకి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చాయి. ఈ విషయమై ఉత్తర కొరియా చాలా గట్టిగా ప్రతి స్పందిం చింది. దీన్ని ఉత్తర కొరియా ఉద్దేశపూర్వంగా బహిరంగంగా రెచ్చగొట్టే చర్యగా అభివర్ణించింది. యుద్ధ సన్నాహాల్లో భాగంగానే ఇలా చేస్తుందంటూ సీరి యస్ అయింది. ఈ విన్యాసాల వల్ల ప్రపంచానికి ఎలాంటి ముప్పు ఉండ దంటూ ఉత్తర కొరియా వ్యాఖ్యలను కొట్టిపారేసింది అమెరికా. వైమానిక దళ స్థావరాలపై దాడులు జరిపే బాలిస్టిక్ క్షిపణులతో పాటు శత్రు విమానాలను ధ్వంసం చేసే విన్యాసాలను కూడా ప్రాక్టీస్ చేసినట్లు ఉత్తరకొరియా పేర్కొంది. ఈ విషయమై సుమారు 500 విమానాలతో ఉత్తరకొరియా ఒక భారీ కంబాట్ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపింది. అంతేకాకుండా సైనిక కార్యకలాపాలకు సంబంధించిన చిత్రాలను కూడా విడుదల చేసింది. విజిలెంట్ స్మార్మ్ వంటి వైమానిక విన్యాసాలను ఉత్తరకొరియా చాలా సీరియస్‌గా తీసుకుంది. ఎందుకంటే వైమానిక దళంపరంగా ఉత్తరకొరియా చాలా బలహీనంగా ఉంటుంది. వాస్తవానికి ఉత్తరకొరియా వద్ద ఉన్న యుద్ధ విమానాల కంటే యుఎస్ దక్షిణ కొరియాల వద్ద ఉన్న విజిలెంట్ స్టార్మ్ ఎఫ్ 35 స్టెల్త్ ఫైటర్‌లతో పాటు అత్యంత ఆధునిక యుద్ధ విమా నాలు ఉన్నాయి. అందువల్లే ఈ వైమానిక విన్యాసాల విషయంలో ఉత్తరకొరియా మండిపడుతోంది. అదీగాకుండా ఉత్తర కొరియా గతవారం వరుస క్షిపణి ప్రయోగాల దృష్ట్యా యుఎస్ దక్షిణ కొరియాలు ఈ విన్యాసాలను ఒకరోజు పొడిగించారు. దీంతో ఉత్తర కొరియా దీన్ని వార్ రిహార్సిల్స్ అంటూ గగ్గోలు పెడుతోంది. అదీకాకుండా దక్షిణ కొరియా కంప్యూటర్ ఆధారిత మిలటరీ విన్యాసాన్ని కూడా సోమవారమే ప్రారంభించింది. ఉత్తర కొరియా బెదిరింపులకు తలొగ్గకుండా ఉండేలా తన సామర్థ్యాన్ని పెంపొందించుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది దక్షిణ కొరియా.




## పర్యావరణ రక్షణలో పేద దేశాలకు అమెరికా, చైనా తమ వాటా చెల్లించాలి : ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్



**షర్మ్ ఎల్ షేక్:** వాతావరణ మార్పులపై పేద దేశాల పోరాటానికి అమెరికా, చైనా తదితర ఐరోపాయేతర సంపన్న దేశాలు తమవంతు ఆర్థికసాయం అందించాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మేక్రాన్ కోరారు. యూరప్ దేశాలు మాత్రమే తమ వాటాలు చెల్లిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. ఈజిప్టులోని షర్మ్ ఎల్ షేక్‌లో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జరుగుతున్న వాతావరణ సదస్సు(కాప్ 27) సందర్భంగా సోమవారం సైడ్ లైన్స్‌లో ఆఫ్రికన్ వాతావరణ ప్రచారకులతో మాట్లాడ్తూ మేక్రాన్ ఈ విజ్ఞప్తి చేశారు. తమవంతు వాటా చెల్లించాలని యూరప్‌యేతర ధనిక దేశాలపై ఒత్తిడి చేయాలని ఆయన వారికి సూచించారు.

కాలుష్యాలను తగ్గించడంలోనూ, పేద దేశాలకు ఆర్థిక సాయం విషయంలోనూ అమెరికా, చైనా ముందుకు రావాలని మేక్రాన్ కోరారు. ఈ రెండు దేశాలే వాతావరణంలోకి అధిక కాలుష్యాలు వెదజల్లాయన్నది గమనార్హం. వాతావరణంలో కర్బన ఉద్గారాలను తగ్గించడం కోసం పేద దేశాలకు అభివృద్ధి చెందిన దేశాలు ఆర్థికంగా, సాంకేతికంగా సాయమందించడమే ఈసారి సదస్సులో ప్రధానాంశం కానున్నట్లు తెలుస్తోంది. ఆధునిక చరిత్రలో పర్యావరణాన్ని కాలుష్యం చేయడంలో ముందు వరుసలో ఉన్న అమెరికా, చైనాలాంటి దేశాలు.. అభివృద్ధి చెందుతున్న దేశాలకుసాయమందించాలని భారత్, బ్రెజిల్‌సహా పలు దేశాలు కొంతకాలంగాడిమాండ్ చేస్తున్నాయి. తాజాగా మేక్రాన్ వారితో గొంతు కలిపారు. కర్బన ఉద్గారాలను అత్యధికంగా వాతావరణంలోకి వదిలిన చైనా తరఫున ఈసారి జరుగుతున్న సదస్సుకు ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరు కావడంలేదు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తన దేశంలో మంగళవారం జరిగే మధ్యంతర ఎన్నికల దృష్ట్యా కాస్త ఆలస్యంగా సదస్సుకు రానున్నట్లు తెలుస్తోంది. కాప్ 27 శిఖరాగ్ర సదస్సులో దాదాపు 100మంది దేశాధినేతలు సోమ, మంగళవారాల్లో ప్రసంగించ నున్నారు. పర్యావరణ రక్షణ కోసం చేపట్టే చర్యల కారణంగా తమ దేశాలకు జరిగే ఆర్థిక నష్టానికి పరిహారం చెల్లించాలనే అంశాన్ని ఈసారి సదస్సుఎజెండాలో పెట్టించడం ద్వారా అభివృద్ధి చెందుతున్న దేశాలు విజయం సాధించాయి.

## సత్యేంద్ర జైన్ నుంచి బెదిరింపులు: సుకేశ్ చంద్రశేఖర్



**న్యూఢిల్లీ, నవంబరు 7:** ప్రస్తుతం ఓ కేసుకు సంబంధించి జైల్లో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు సత్యేంద్ర జైన్, జైళ్ల శాఖ డిజిపి సందీప్ గోయల్ నుంచి తనకు బెదిరింపులు వస్తున్నాయని ఆర్థిక నేరగాడు సుకేశ్ చంద్రశేఖర్ ఆరోపిం చాడు. ఈ మేరకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవ ర్నర్ వినయ్ కుమార్ సక్సేనాకు లేఖ రాశాడు. ఈ వ్యవహారంపై వెంటనే సిబిఐతో దర్యాప్తు చేయించాలని కోరాడు. ఆ దర్యాప్తు పూర్తయితే ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, సత్యేంద్ర జైన్‌ల అసలు రూపం తెలుస్తుందని పేర్కొన్నాడు. ఒకవేళ దర్యాప్తు మొదలుపెడితే తాను వారితో భేటీ అయిన విషయాలు, క్యాష్‌ను ఎన్నిసార్లు అందచేసింది. ఎక్కడెక్కడ ఇచ్చింది ంటి సమాచారం కూడా ఇస్తానని తెలిపాడు. గతంలో తాను చేసిన ఫిర్యాదును బహిర్గతం చేయడంతో జైలు అధికారుల నుంచి తీవ్రమైన బెదిరింపులు ఎదుర్కొన్నట్లు సుకేశ్ వెల్లడించాడు. ఆప్ పార్టీ కార్యకర్తల నుంచి తనకు ముప్పు పొంచి ఉందని ఆరోపించాడు. సర్వారికి బెదిరిపోయి ఈ అభ్యర్థన చేయడం లేదు. నాపై ఒత్తిడి తీవ్రంగా పెరిగిపోయింది. ఆప్ గురించి సమాచారం బయటపెట్టకముందే ఏదైనా అనుకోని ఘటన చోటు చేసుకోవచ్చు. ఈ వ్యవహారంపై సిబిఐ దర్యాప్తు చేయాలని ఆదేశించండి అని తన లేఖలో సుకేశ్ కోరాడు.


## రాజస్థాన్‌లో రోడ్డు ప్రమాదం: నలుగురి మృతి

**జైపూర్ :** రాజస్థాన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు యువకులు చనిపోగా, ఒకరు గాయపడ్డారు. సోమవారం ఉదయం శ్రీగంగానగర్ జిల్లా అనూప్‌గఢ్ పట్టణంలో ఈ ప్రమాదం జరిగింది. యువకుల బృందం కారులో ఓ పుట్టినరోజు ఫంక్షన్‌కు హాజరై తిరిగి వస్తుండగా డివైడర్ ఢీకొని బోల్తా పడింది. కారులో ఇరుక్కున్న మృతదేహాలను గ్యాస్ కట్టర్ సాయంతో బయటకు తీసినట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందినవారిని జితేంద్ర(25),అంకుశ్(23),సాహిల్ జునేజా(22), రోహిత్(23)గా గుర్తించారు. ఈ ప్రమాదంలో గాయపడిన వసీం అక్రమ్‌ను ఆస్పత్రిలో చేర్పించామని పోలీసులు తెలిపారు. జితేంద్ర, అంకుశ్‌లిద్దరూ సోదరులు.

## సంక్షేమం,అభివృద్ధి సిఎంకు రెండు కళ్లు

### ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, నవంబరు7, ప్రభాతవార్త :** రాష్ట్రం క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్నప్పటికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజలకు తాను వాగ్దానం చేసిన విధంగా నడుచుకుంటున్నారని, సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా అధిక ప్రాధాన్యతనిచ్చారని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు.ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 4వ సచివాలయం పరిధిలోని 12వ వార్డులోని ధనంబోడు కాలనీలో సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు ప్రభుత్వంఅందిస్తున్న ఫలాలకు సంబంధించిన వివరాల కరపత్రాలను అందజేశారు. ప్రస్తుతం వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకుని అప్పటికప్పుడే పరిష్కరిస్తూ ముందుకు సాగారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తున్నందునే ప్రజలు అడుగడుగునా ఘనంగా స్వాగతం పలు కుతున్నారన్నారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, ఆవాల భవానిప్రసాదు, లాహోరి బద్దునాయక్, పలువురు పార్టీ నాయకులు తది తరులు పాల్గొన్నారు. కాగా ఈనెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు స్థానిక ఏపిజె అబ్దుల్‌కలాం ఇండోర్ స్టేడియంలో జరుగబోయే జగ్గ య్యపేట నియోజకవర్గస్థాయి జగనన్న క్రీడా సంబరాల బ్రోచర్లను ఉదయ భాను ఆవిష్కరించారు. ఉత్సాహవంతులైన యువతీ, యువకులు క్రీడల్లో పాల్గొనేందుకు జగనన్న క్రీడాసంబరాల మండలఇన్‌ఛార్జి శ్రీనివాస్ 7013419902, గంటా వెంకటేశ్వర్లు 9948225132 గాని సంప్రదించాలని సూచించారు.



జగ్గయ్యపేటలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వంలో ఉదయభాను



## పాక్ పోలీసుల ఖాతాల్లోకి కోట్లకొద్దీ సొమ్ము!

### విస్తుపోతున్న పోలీస్ అధికారులు

**ఇస్లామాబాద్, నవంబరు 7:** పాకిస్థాన్‌లో పోలీసుల ఖాతాల్లోకి కోట్లు వచ్చిపడుతున్నాయి. వాళ్లకు తెలియకుండానే వారి ఖాతాల్లోకి కోట్లాది డబ్బు వచ్చిపడుతోంది. దాంతో ఆ పోలీసులే షాక్ అవుతున్నారు. తాజాగా కరాచిలో ఒక ఇన్వెస్టిగేటివ్ పోలీస్‌అధికారి అమీర్‌గోపాంగ్ ఖాతాలో తనజీతంతోపాటు రూ. 10కోట్లు జమ అయ్యాయి. అవి ఎక్కడనుంచి వచ్చిపడ్డాయో ఎవరు వేసారో తెలియదు. అయితే అంత డబ్బు ఉందని తెలుసుకున్న ఆయన విస్మయం చెందాడు. బ్యాంకు అధికారులు ఆతని అకౌంట్‌ని బ్లాక్‌చేసి ఇంత డబ్బు ఎలా క్రెడిట్ అయిందనే దానిపై దర్యాప్తు మొదలుపెట్టారు.అతని డెబిట్‌కార్డును కూడా స్తంబింప చేసారు. ఎటువంటి లావాదేవీలు జరపకుండా బ్యాంకు అన్ని రకాల చర్యలు తీసుకుంది. అయితే ఇలాగే మరో ముగ్గురుపోలీస్ అధికారులకు కూడా జరిగింది. లర్కానా ప్రాంతంలో ఉండే వారి ఖాతాల్లోకి రూ.5 కోట్లు చొప్పున డబ్బు జమఅయింది. అంతడబ్బు ఎలా వచ్చిందో తెలియక అయోమయంలో పడ్డారు. వెంటనే అంతడబ్బు ఎలా క్రెడిట్ అయిందో తెలుసుకునే పనిలో ఉన్నారు. మొత్తానికి పాకిస్థాన్‌లో పోలీసులు జాక్‌పాట్ కొడుతున్నారు. నిమిషాల్లోనే కోటీశ్వరులైపోతున్నారు.

## టాంజానియా విమాన ప్రమాదంలో 19 మంది మృతి

**టాంజానియా, నవంబరు 7:** టాంజానియాలో ఆదివారం జరిగిన ప్రమాదంలో 19 మంది చనిపోయారని ఆ దేశ ప్రధాని సోమవారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు దేశ ప్రజలందరి తరపున ఆయన సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రధాని కాసిం మజాలివా పేర్కొన్నారు. ఆదివారం 43 మందితో వెళుతున్న చిన్న విమానం విక్టోరియా సరస్సులో కూలిన విషయం విదితమే. ఈ ప్రమాదంలో విమానంతో పాటు సరస్సులో పడిన 26 మంది ప్రయాణికులను కాపాడినట్లు ఆదివారం వార్తలు అందాయి. అయితే రెస్క్యూ బృందాలు కాపాడిన వాళ్లలో 24 మంది మాత్రమే తమ ప్రయాణికులను, మిగతా ఇద్దరు ప్రయాణికులు కాదని ఆ విమానాయన సంస్థ అధికారి ఒకరు వెల్లడించారు. ప్రెసిషన్ ఎయిర్ ట్రావెల్ కంపెనీకి చెందిన చిన్న విమానం ఒకటి ఆదివారం దార్ ఎ సలామ్ నుంచి బకోబా పట్టణానికి బయల్దేరింది. ఇందులో ఓ పసికందుతో పాటు 39 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ప్రయాణిస్తున్నారు. సాంకేతికలోపం వల్ల విమానం విక్టోరియా సరస్సులో కూలింది. ఆ చుట్టుపక్కల ఉన్న జనం వెంటనే స్పందించి చాలా మంది ప్రయాణికులను కాపాడారు. దురదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు.



## తాలిబన్ వ్యవస్థాపకుని సమాధి గుర్తింపు

### తొమ్మిదేళ్ల పాటు రహస్యప్రాంతంలో సమాధి

**కాబూల్, నవంబరు 7:** తాలిబన్ వ్యవస్థాపకుడు ముల్లా ఓమర్‌సమాధి గురించి ఎట్టకేలకు తాలిబన్లు నోరువిప్పారు. తొమ్మిదేళ్లకిందట చనిపోయిన ఓమర్‌ను తాలిబన్లు ఒకరహస్యప్రాంతంలో సమాధిచేసారు. ట్విన్‌టవర్స్ పై దాడి తర్వాత ఆఫ్ఘన్‌లో అమెరికా యుద్ధం ప్రారంభించడంతో అక్కడ తాలిబన్ల పాలన అంతమయింది. తదనంతర పరిణామాలతో తాలిబన్ వ్యవస్థాపకుడు ఆరోగ్యం గురించి నేక రూమర్లు చెలరేగాయి. అయితే 2015 ఏప్రిల్‌లోముల్లా ఓమర్ మరణంపై ప్రకటించిన తాలిబన్లు తమ నేత రెండేళ్లక్రిందటే చనిపోయినట్లు తెలిపారు. అయితే ఆయనను ఎక్కడ సమాధిచేసామనేదిమాత్రం వెల్లడించలేదు. తాలిబన్ అధికారప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ ఎఎఫ్‌పితో ఆదివారం మాట్లాడుతూ జబుల్ ప్రావిన్సుల్లోని సూరిజిల్లా ఓమర్జో సమీపంలో ఉన్న ముల్లాహ్ ఓమర్ సమాధివద్ద ఆయన వర్ధంతిరోజున సీనియర్‌నాయకులు హాజరై నివాలులర్పించారని చెప్పారు. రెండుదశాబ్దాల తర్వాత అమెరికాసైన్యం ఆఫ్ఘన్‌నుంచి గత ఏడాది వైదొలగడంతో మళ్లీ అక్కడ తాలిబన్ల శకం మొదలయింది. దేశాన్ని అనేకమంది శత్రువులు ఆక్రమించుకోవడంతో సమాధికి ఎటువంటిముప్పు రాకుడదన్న కారణంతో ఆప్రాంతాన్ని రహస్యంగా ఉంచామని, కేవలం కొందరుసన్నిహిత కుటుంబసభ్యులకు మాత్రమే తెలుసని ముజాహిద్ తెలిపారు. సమాధికి సంబంధించిన ఫోటోలను అధికారులు విడుదలచేసారు.

తెలుపురంగులో ఉన్న ఇటుకలతో సమాధినిర్మించి అందుకు రక్షణగా ఆకుపచ్చ రంగులో ఉండే ఇనుపగ్రిల్స్ ఉంచారు. ప్రస్తుతం సమాధి సందర్శనకు ఎలాంటి ఇబ్బందిలేదని ముజాహిద్ తెలిపారు. చోమర్‌మరణించే సమయానికి ఆయన వయసు సుమారు 55 ఏళ్లు ఉంటుంది. దశాబ్దకాలం పాటు సోవియట్ ఆక్రమణ తర్వాత దేశంలో చెలరేగిన అంతర్యుద్ధాన్ని తిప్పి కొట్టడానికి 1993లో తాలిబన్‌ను ముల్లా ఓమర్‌స్థాపించిన సంగతి తెలిసిందే. ఆతని నాయకత్వంలోనే ఇస్లామిక్‌పాలన అత్యంత కఠినమైన సంస్కరణలను ప్రవేశపెట్టింది. మహిళలను బహిరంగప్రదేశాల్లో నిషేధించడం ఉరిశిక్షలు కొరడాలతోకొట్టడం సహా కఠినమైన బహిరంగశిక్షలను అమలుకు తెచ్చారు. పంజ్‌షేర్‌లోయలోని రెసిస్టెన్స్ హీరో అహ్మద్‌షా మసూద్ సమాధి ధ్వంసం చేసినట్లు వచ్చిననివేదికలను ప్రావిన్షియల్ తాలిబన్ అధికారులు ఖండించిన మరునాడే ఓమర్ వర్ధంతి జరిగింది. మసూద్ సమాధి ధ్వంసంచేసిన చర్య నిజమైతే నిందితులు శిక్షనుంచి తప్పించుకోలేరని ముజాహిద్ స్పష్టంచేసారు.

## ప్రపంచదేశాల్లో 63,78కోట్లకు పెరిగిన కేసులు

### 66.05 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, నవంబరు 7:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి 63.78 కోట్లమందికి కరోనాసోకి 66.05 లక్షలమంది చనిపోయారు. మరో 35,976 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.75కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.36 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 23.51 కోట్లకుపైగా ఉంటే వారిలో 19.46 లక్షలమంది చనిపోయారు. మరో 7690 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.87 కోట్లకుపైగా నమోదుకాగా మరో 44.67 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.81 కోట్ల మందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.55 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 11.36కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.32 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.47కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 14.90లక్షలమంది చనిపోయారు. మరో 9395 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 18.79కోట్లకుపైగా నమోదుకాగా మరో 53.61 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.45 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.33 లక్షలమందిచనిపోయారు. మరో 10,102 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,32,477 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,935మందిచనిపోయారు. మరో 1.20 కోట్లకుపైగా రికవరీకాగ ఆఇప్పటికీ 4,15,011 మంది వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,748మందిచనిపోయారు. రికవరీలు 1.25కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,48,367 మందిపరిస్థితి మరింత విషమించినట్లు తేలింది.



## చిరస్మరణీయుడు పుస్తకాన్ని ఆవిష్కరించిన సిఎం జగన్

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** అత్యంత నమ్మకంతో ప్రజలు అప్పగించిన బాధ్యతలను నేరవేర్చే నాయకులను ప్రజలు ఎన్నటికి మరువరని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.మరణించే చివరి క్షణంలో సైతం రాష్ట్రాభ్యున్నతికి పరిశ్రమలను తీసుకుని వచ్చే పనిలోనే ఐటి. పరిశ్రమలశాఖా మంత్రి దివంగత మేకపాటి గౌతమరెడ్డి నిమగ్నమై ఉన్నారన్నారు.మేకపాటి గౌతమ్‌రెడ్డి ప్రజా,రాజకీయ జీవితాన్ని విశ్లేషిస్తూ వ్యక్తిత్వ వికాస నిపుణలు డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి "చిరస్మరణీయుడు" పుస్తకాన్ని రచించారు.ఈ పుస్తకాన్ని సోమవారం తన వ్యక్తిగత కార్యాలయంలో సీఎం జగన్ ఆవిష్కరించారు.చిన్నతనం నుంచి గౌతమరెడ్డితో తనకున్న అనుబంధాన్ని,జ్ఞాపకాలను సీఎం జగన్ ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకున్నారు.ఆత్మకూరు ఎంఎల్ మేకపాటి విక్రమరెడ్డి,రచయిత డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి,పిల్లుట్ల రఘు,మోచర్ల నారాయణరావు, పీర్ల పార్ధసారధి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## 2024లో తిరిగి సిఎం జగన్‌కే రాజ్యాధికారం: ఆలీ

### ఏపీ ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన ఆలీ

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు మళ్ళీ సీఎం జగన్‌కే 2024లో తిరిగి రాజ్యాధికారం అప్పగిస్తారని ఏపీ ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారులు ఆలీ వ్యాఖ్యానించారు.జగన్ మనసున్న ప్రజా నాయకుడన్నారు.ప్రజలకు ఏం కావాలో అన్ని చేస్తున్నారన్నారు.రోడ్ల విస్తరణ అనేది అన్ని చోట్లా జరిగే ప్రక్రియేనన్నారు,రాజకీయ ప్రయోజనాల కోసం అభివృద్ధికి అడ్డుపడటం సరికాదని వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన ఆయన రాష్ట్ర సమాచార,పౌరసంబంధాల కార్యాలయంలో ఏపీ ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారునిగా బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎంజగన్ తనకు అత్యంత బాధ్యతాయుతమైన పదవినిచ్చారన్నారు.జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటానన్నారు.తనపై ఆయనపెట్టుకున్న నమ్మకానికి పూర్తి న్యాయం చేస్తానన్నారు,పాదయాత్ర సందర్భంలోను, ఎన్నికల ప్రచారంలో సీఎం ఇచ్చిన హామీలన్నింటిని దాదాపు నేరవేర్చడం అసామాన్య విషయం అన్నారు. నవరత్నాలు పథకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్తానన్నారు.అభివృద్ధిని చూసి ఓర్వలేని స్థితిలో విపక్షాలు అర్ధంలేని విమర్శలు చేస్తున్నాయన్నారు.వాటిని పట్టించుకోనవసరం లేదన్నారు. ఆలీ బాధ్యతల స్వీకార కార్యక్రమంలో ఏపీ సమాచార,పౌరసంబంధాల అధికారి తుమ్మా విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## రూ.3కోట్లతో యాగంటిలో కల్యాణ మండపం నిర్మాణం

### శంకుస్థాపన చేసిన టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి

**కర్నూలు,నవంబరు 7,ప్రభాతవార్త బ్యూరో:** నంద్యాల జిల్లా యాగంటి పుణ్యక్షేత్రంలో రూ.3కోట్ల అంచనా వ్యయంతో కళ్యాణ మండపం నిర్మాణ పనులకు సంబంధించి సోమవారం టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కళ్యాణ మండపం అభివృద్ధి పనులు టిటిడి సౌజన్యంతో నిర్మించనున్నట్లు టిటిడి చైర్మన్ తెలిపారు. ఈ సందర్బంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లోని పురాతన ఆలయాలను పునర్నిర్మిస్తున్నామని చెప్పారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన యాగంటి క్షేత్రంలో రూ.3కోట్లతో కళ్యాణ మండపం నిర్మిస్తున్నట్లు ఆయన అన్నారు. ఏళ్లక్రితం నాటి అనేక కళ్యాణ మండపాలు శిథిలావస్థకు చేరి చాలా ఏళ్లుగా మరమత్తులకు నోచుకోలేకపోతున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ అవసరమైన కళ్యాణ మండపాలకు మరమత్తులు చేపట్టి పూర్వవైభవం తీసుకురావాలని టిటిడి పాలక మండలి నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందులో భాగంగానే నంద్యాల జిల్లా యాగంటి క్షేత్రంలో కళ్యాణ మండపాన్ని పునర్నిర్మించడానికి చర్యలు చేపట్టామని చైర్మన్ తెలిపారు. దేశవ్యాప్తంగా సనాతన హిందూ ధర్మ ప్రచారానికి తమ పాలక మండలి పెద్దఎత్తున చర్యలు తీసుకుందని సుబ్బారెడ్డి తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో టిటిడి చైర్మన్‌తో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేం ద్రనాథ్‌రెడ్డి,ఎంపి పోచ బ్రహ్మానందరెడ్డి,బనగానపల్లె శాసనసభ్యులు రామిరెడ్డి,పాణ్యం ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డి,కర్నూలు ఎంఎల్‌ఏ హాఫీజ్‌ఖాన్,టిటిడి ఈఓ ధర్మారెడ్డి,జెఈఓ సదా భార్గవి,ఎస్వీబిసి సిఈఓ షణ్ముఖకుమార్,ఎస్ ఈ జగదీశ్వర్‌రెడ్డి, విజిఓ మనోహర్,శ్వేత,డైరెక్టర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక రైలు సర్వీసులు నెలాఖరు వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, నవంబరు 7 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య తిరుగుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. మచిలీపట్నం-కర్నూలుల మధ్య తిరిగే నెంబర్ 07067 ప్రత్యేక ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 29వరకు పొడిగించారు. ఈ రైలు ప్రతిశని, మంగళ, గురు వారల్లో మచిలీపట్నం నుంచి బయల్దేరుతుంది. తిరుగుప్రయాణంలో ప్రతి ఆది, బుధ, శుక్రవారాల్లో కర్నూలు నుంచి మచిలీపట్నంకు వెళ్లే నెంబర్ 07068ప్రత్యేక ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 30 వరకు మచిలీపట్నం నుంచి తిరుపతికు ప్రతి ఆది,సోమ, బుధ, శుక్రవారాల్లో వారానికి 4 మార్లు తిరిగే (బయల్దేరే) నెంబర్ 07095 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 14 వరకు, తిరుపతి నుంచి మచిలీపట్నంకు ప్రతి సోమ, మంగళ, గురు, శనివారాల్లో బయల్దేరే నెంబర్ 07096 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 15 వరకు పొడిగించారు. విశాఖ పట్నం నుంచి బెంగుళూరు కంటోన్‌మెంట్‌కు ప్రతి ఆదివారం బయలు దేరే నెంబర్ 08543 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 27 వరకు, బెంగుళూరు కంటోన్‌మెర్ నుంచి విశాఖ పట్నంకు ప్రతి సోమవారం బయల్దేరే నెంబర్ 08544 ప్రత్యేక వీక్లీ ఎక్సప్రెస్ ఈ నెల 28 వరకు, ప్రతి శనివారం భువనేశ్వర్ నుంచి తిరుపతి బయల్దేరే నెంబర్ 02809 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 26 వరకు, ప్రతి ఆదివారం తిరుపతి నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 02810 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 27 వరకు, బుధవారం విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ బయల్దేరే నెంబర్ 08579 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 30 వరకు, ప్రతి గురువారం సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 08580 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ డిసెంబర్ 01 వరకు, ప్రతి మంగళవారం విశాఖపట్నం నుంచి మహబూబ్ నగర్‌కు బయల్దేరే నెంబర్ 08585 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 29 వరకు, ప్రతి బుధవారం మహబూబ్‌నగర్ నుంచి విశాఖపట్నం బయల్దేరే నెంబర్ 08586 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 30 వరకు, ప్రతి సోమవారం విశాఖపట్నం నుంచి తిరుపతికు బయల్దేరే నెంబర్ 08583 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 28 వరకు, ప్రతి మంగళవారం తిరుపతి నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 08584 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 29 వరకు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు పేర్కొన్నారు.

## జెసి తీరుపై ఎపి రెవెన్యూ జెఏసి ఖండన



**విజయవాడ, నవంబరు 7, ప్రభాతవార్త :** అనంతపురం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిపై ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ విఎస్ దివాకర్ సోమవారం కార్యాలయంలో జరిగిన మీడియా సమవేశంలో మాట్లాడుతూ అనంతపురం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిపై తాడిపత్రి మున్సిపల్ చైర్మనో జెసి ప్రభాకర్ రెడ్డి' దౌర్జన్యపూరిత ప్రవర్తన తీరును ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ జాయింట్ యాక్షన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఐఏఎస్ అధికారులకే రక్షణ కరువైతే సాధారణ ఉద్యోగులకు రక్షణ ఎక్కడుంటుందనే ప్రశ్న తలెత్తుతోందని, ప్రభుత్వం ఈసంఘటన పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నంగా రెవిన్యూ ఉద్యోగులు పోరాడతామన్నారు. ఈ తీవ్ర ఖండన కార్యక్రమంలో జెఏసి రాష్ట్ర కన్వీనర్ బి.సుగుణ, కో-కన్వీనర్ ఎస్ వెంకటేశ్వరరావు, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.రవీంద్ర రాజు, గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షుడు ఎన్ పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి రోజా

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబరు 7,ప్రభాతవార్త:** జాతి పిత మహాత్మాగాంధీ,అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాల అవిస్కరణ సోమవారంనాడు శ్రీశైలం ప్రాజెక్టుకాలనీ మర్చంట్ అసోసియేస్ ఆధ్యక్షులు తెలనాకుల సత్యనారయణ,ప్రదానకార్యదర్శి చిన్ని శ్రీనివాసరావు,కోశాదికారి కల్వ శ్రీనివాసులు వారి ఆధ్వార్యంలో అవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంను ముఖ్య అతిదులుగా ఏపి రా ష్ట్రా పర్యటక, సాంస్కృతిక,క్రీడల మరియు యువజన సరి ్వసుల శాఖ మంత్రివర్యులు ఆర్కే రోజా,శ్రీశైలం నియెజకవర్గం శాసన సభ్యులు శిల్పాచక్రపాణిరెడ్డి ఇరువురు ముఖ్య అతిదులు మహనీయుల విగ్రహాలను అవిస్కరించారు.ముందుగా మంత్రివర్యులకు, శాసన సభ్యులకు కాలనీలో గల రింగుపార్కు సెంటర్ నుండి పెద్ద ఎత్తున స్థానికులు ఘన స్వాగతం పలికి ర్యాలిని నిర్వహించారు.ఈ నేపధ్యాంలోనే శ్రీశైలంప్రాజెక్టు కాలనీ మర్చంట్ అసోసియేస్ ప్రముఖులు,మహిళమండలి సభ్యులు మంత్రి ఆర్కే రోజాను,ఏమే ్మల్యే శిల్పాచక్రపాణిరెడ్డిని పూలమాలలతో,శాలువలతో, చిత్రపటాలతో ఘనంగా సత్కరించారు. తదుపరి ఏర్పాటు చేసిన సభ వేదికపై ఏమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి మాట్లడుతూ నియోజవర్గ ప్రజల సమస్యలను పరిస్కరించే దిశగా పనిచేయడం జరుగుతుందని, అదే విధంగా సుండిపెంట కాలనీలో ప్రజల యొక్క ఇబ్బందులకు గుర్తించి మంచీనీరు,విథ్యుత్ మీటర్లు, సచివాలయాల ఏర్పాటు,గ్రామ పంచాయితికి కృషి తదితర అభివృద్ధి పనులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అదే విధంగా మంత్రి ఆర్కే రోజా మాట్లడుతూ శ్రీశైలంప్రాజెక్టు కాలనీ మర్చంట్ అసోసియేస్ వారు జాతాపిత మహాత్మాగాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు ఇద్దరి మహనీయుల విగ్రహాల అవిస్కరణకు తమను ఆహ్వానీంచడం తమకు చాలసంతోషంగా ఉందన్నారు. పొట్టిశ్రీరాములు మన తెలుగు వారి స్వాంత్రంత్ర్య కొసం తమ ప్రాణాలను పనంగా పెట్టాడని,జాతిపిత మహాత్మాగాందీ దేశ స్వాత ంత్ర్యం కొసం ఎంతో కష్టపడ్డాడని తెలిపారు.వారు ఇద్దరి పుణ్యమే ఈ రోజు మనం ఇంత సంతోషంగా, స్వేచ్చగా ఉండగలుగుతున్నామని అన్నారు.మూడు రాజధానులు ఉంటే మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి అని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెప్తున్నాడో అవి అకాలంలోనే పొట్టిశ్రీరాములు,మహాత్మాగాంధీ చేసారని పొట్టి శ్రీరాములు బాష్యప్రయుక్తం కోసం పోరాట చేసాడని,మహాత్మా గాంధీ గ్రామస్వరాజ్యం కోసం తపించారని మన తెలుగు వారందరికి ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ఇవ్వడం జరిగిందన్నారు.వైఎస్ఆర్‌సిపి ఎన్నికల్లో పెద ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క వాగ్దంను జగనన్న నేరవేర్చాడం జరుగుతుందన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి అన్ని కులాలకు,మతాలకు,పార్టిలకు అన్నింటికి అతీతంగా సంక్షేమ పాలన అందించడం జరిగిందని వ్యాక్యనించారు.మహత్మాగాంధీ,పోట్టిశ్రీరాములు కన్నకళలను జగనన్న నేరవేర్చాడం జరుగుతుందన్నారు. ఒక నాయకుడు ఎట్లా ఉండాలో జగన్‌మొహన్‌రెడ్డిని చూసి తెలుసుకోవాలని ఎన్ని కష్టాలు వచ్చిన,నష్టాలు వచ్చిన చెరగని చిరునవ్వుతో ముందుకు సాగుతుండడం జరుగుతుందని అన్నారు.ప్రజలు నమ్మిన నాయకుడు కాబట్టి ప్రజలకు అండగా ఉంటూ సంక్షేమ ఫలాలను అందించడం జరుగుతుందని పేర్కన్నారు. సంక్షేమాన్ని అందిస్తున్నాము కాబట్టే ఈ రోజు ప్రతి గడపగడపకు అందరం ప్రజల వద్దకు వెళ్లగలుగుతున్నామని చెప్పారు.రాబోయే రోజుల్లో కూడా జగనన్న మరోమారు ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవీ సత్ర సముదాయము అధ్యక్షులు దేవకి వేంకటేశ్వర్లు,ఆర్యవైశ్య నిత్య అన్నపూర్ణ సత్రముల అద్యక్షులు వెగ్గ వెంకట శ్రీని వాసులు, స్థానిక వైసిపి నాయకులు ఒట్టివెం కటరెడ్డి, భరత్‌రెడ్డి, గుండయ్య, తదితరులు పాల్గొన్నారు.



మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలను ఆవిష్కరిస్తున్న మంత్రి రోజా

# తిరుమలేశుడు అందరిదేవుడు!

### 2023లో మరికొన్ని ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాల కుంభాభిషేకాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది భక్తుల ఇలవేల్పుగా ఖ్యాతిచెందాడు. శేషాచలంకొండల్లోని తిరుమలక్షేత్రంపై శ్రీవేంకటేశ్వరుడు సాలగ్రామశిల ద్వారా స్వయంభువుగా వెలిశాడని పురాణాల్లో పేర్కొనబడింది. ప్రపంచ నలుమూలల ఉన్న కోట్లాదిమంది హిందూ భక్తులు తమ ఇష్టమొచ్చిన రీతిలో కులదైవాన్ని శ్రీనివాసుడని, సప్తగిరీశుడని, ఏడుకొండలవాడ, పెరుమాళ్అని, బాలాజీఅని,తిరుమలప్ప, తిరుమలేశ అని కొలుస్తూ పిలుచుకొంటుంటారు. ఈ స్వామికి నిత్యం ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు తిరుమల ఆలయంలో జరుగుతుంటాయి. ఆ దేవదేవుడు కొలువైన ఆనందనిలయం అందరినీ సమ్మోహన పరిచే అతిలోకసౌందర్యమూర్తి.ఇంతటి సుకుమారమైన దేవుడు "ఏనేను వైకుంఠాన్నయినా విడిచి ఉంటాను గానీ, నా భక్తులను విడిచి ఒక్కక్షణమైనా వుండలేనంటూ" శ్రీవైకుంఠం నుండి దిగివచ్చిభూలోకంలో వేంకటాచలంలో శిలామూర్తిగా వక్షస్థల శ్రీమహాలక్ష్మితో స్వయంవ్యక్తరూపంలో ఆవిర్భవించాడు. ఆ వక్షస్థల లక్ష్మీవల్లే "శ్రీ"నివాసు దయ్యాడు. శిరస్సున కిరీటంతో,యజ్ఞోపవీతంతో, నడుమున నందకఖడ్గంతో పై కుడి ఎడమరెండు చేతుల్లో శంఖుచక్రాలను ధరించి కింది కుడిచేతిని వరదముద్రలో, ఉంచి తన పాదద్వయాన్ని శరణువేడమన్నట్లుగా చూపిస్తున్నాడు. అలాగే క్రింద ఎడమచేతిని నడుముపై వుంచి కటి హస్తంతో మోకాళ్ళను చూపుతున్నాడు. విచిత్రమైన ఈ భంగిమలో తానునిలిచిఉన్న ఈ చోటే సాక్షాత్తు శ్రీవైకుంఠంగా విరాజిల్లుతోంది. రోజువారీగా 90వేల మంది వరకు భక్తులు శ్రీనివాసుడిని దర్శించుకుని తమ కష్టాలు మొరపెడుతున్నారు. ప్రపంచంలో ఉన్న భక్తులు రోజూ తమ ఇష్టదైవం చెంతకు వచ్చి దర్శించుకునే అవకాశం లేదుకావున ఆయా ప్రాంతాల్లోనే వెంకన్నను భక్తులకు చేరువ చేస్తున్నారు.ఇందుకు దేశంలోని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ప్రతిచోటా వెంకన్న ఆలయాలను తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మిస్తోంది.



**2023లో మరో ఐదుచోట్ల ఆలయాల కుంభాభిషేకాలు:** ప్రసిద్ధ హిందూ దేవాలయం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలను ఒక్కతిరుమలకే పరిమితంచేయకుండా దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి రాష్ట్రంలోనూ ఆయా ప్రాంత భక్తులకు చేరువచేయాలనే తలంపుతో నిర్మాణాలు చేపడుతోంది. ఇప్పటికే తెలుగురాష్ట్రాల్లో అన్ని ప్రధాన నగరాల్లో టిటిడి ఆలయాలు ఉన్నాయి. ఇక తమిళనాడు, కర్నాటక, ఒరిస్సా,జమ్మూ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో శ్రీవారి ఆలయాలు ఉన్నాయి. ఇంకా కొన్నిచోట్ల ఆల యాలను నిర్మించి కుంభా భిషేకాలకు ముహూర్తం ఖరారుచేస్తోంది. ఈ నేపధ్యంలో రానున్న ఆంగ్ల నూతన సంవత్సరం 2023లో మార్చినెల నుంచి మేనెల లోపు జమ్మూ, చెన్నై, రంపచోడవరం, సీతంపేటలో నిర్మించిన ఆలయాల కుంభాభిషేకాలు టిటిడి చేపట్టనుంది. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధంచే స్తోంది. తిరుమల ప్రధాన ఆలయంలో వెంకన్నకు నిర్వహించే సేవలు, కైంకర్యాలన్నీ ఆయా ప్రాంతాల్లో నిర్మించిన, నిర్మిస్తున్న ఆలయాల్లోనూ యదావిధిగా నిర్వహిస్తారు. దీంతో ఆయారాష్ట్రాల శ్రీవారి భక్తులు ఇష్టదైవాన్ని అనుకున్న సమయంలో దర్శించుకునే భాగ్యం కలగనుంది. దేశవ్యాప్తంగా నిర్మితమైన ఆలయాలను రోజువారీగా 5వేలమంది వరకు భక్తులు దర్శించుకుంటుండగా వారాంతంలో 7వేలమంది భక్తులు వరకు ఆలయాలకు వస్తున్నారనేది అంచనా. ఈ ఆలయాలన్నిటిలోనూ భక్తులకు యధావిధిగా సేవలు, స్వామివారి ప్రసాదాలు అందిస్తారు.

# స్వర్ణమ్మ హారతులకు విస్తృత ఏర్పాట్లు: శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓ సాగర్‌బాబు

**శ్రీకాళహస్తి,నవంబరు 7 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంప్రతిష్టాత్మకంగా చేపట్టినో స్వర్ణమ్మ హారతులకు' విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వికె సాగర్‌బాబు సోమవారం తెలిపారు. ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆలయం సారథ్యంలో ఈ నెల 22న స్వర్ణముః నదిలో హారతుల కార్యక్రమాల్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇక్కడ ధార్మిక కార్యక్రమాలకు పెద్దపీట వేయటానికి శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వారి సహచరులు ప్రణాళికలు రూపొందించారన్నారు. స్వర్ణమ్మ హారతులు శాసనసభ్యుని ఆకాంక్ష అన్నారు. ఈ నెల 22న మాస శివరాత్రి రోజు హారతుల కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారన్నారు. వచ్చిన భక్తులు, ముఖ్యంగా మహిళా భక్తులు కార్తీక మాసంలో శివాలయంలో దీపం వెలిగించుటకు నదిలో హారతులివ్వటానికి ఎంతో ప్రాధాన్య ఇస్తారన్నారు.ఈ నేపధ్యంలో విస్తృతస్థాయి ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఆలయానికి తమ అంచనాలకు మించి భక్తులు వస్తున్నారని వారికి సుదర్శనం, సత్వర దర్శనం కల్పించుటకు పలు సంస్కరణలు చేపట్టినట్లు వివరించారు. రద్దీ రోజుల్లో అందరికి దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సోమవారం సాయంత్రం కూడా మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకానికి 130 మంది టిక్కెట్లు కొనుగోలు చేసారని వివరించారు.

**ప్రతి ఏడాది స్వర్ణమ్మకు పుష్కరాలే :** సాధారణంగా నదులకు 12 సంవత్సరాల కొక మారు పుష్కరాలు నిర్వహించటం ఆనవాయితి. అయితే జీవనది స్వర్ణముః నది కి ప్రతి ఏడాది పుష్కరాలే అన్నట్లు నిర్వహించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసారని 2019లో ఒకసారి నిర్వహించారన్నారు. రెండేళ్ళ పాటు కోవిడ్ నిబంధనలతో స్వర్ణమ్మ హారతులు నిర్వహించలేకపోయామని ఈ ఏడాది నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. వేలాది మంది తరలి వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా హారతులివ్వటానికి తిలకించటానికి అవకాశం కల్పించబడుతుందన్నారు.కార్తీక మాసం లో నదిలో దీపం వెలిగించాలన్న మహిళల మనోభావాలకు పెద్దపీట వేస్తున్నట్లు ఇఓ వివరించారు.



**లీకేజీలకు సత్వర చర్యలు:** శ్రీకాళహస్తీశ్వ రాలయం పురాతనమైన కళా ఖండం అన్నారు. అయితే ఏళ్ళ నాటి ఆలయానికి పై భాగం నుంచి లీకేజీలు సమస్య ఏర్పడిందన్నారు. దీనిని నివారించుటకు సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు ఇఓ సాగర్‌బాబు వివరించారు.ఐఐటి బృందం పరిశీలించి పలు సూచనలు చేసారని ఈ మేరకు ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన అధికారులతో అంచనాలు తయారు చేయాలని సూచించామన్నారు.గతంలో మరమ్మత్తులు చేపట్టారని దానిని తొలగించుటకు సూచించారని వివరించారు. కాగా కార్‌పార్కింగ్‌కు సంబంధించిన టెండర్లు ఖరారు చేసి దేవాదాయ శాఖ అధికారుల అనుమతి కోసం పంపామని అక్కడ నుంచి అనుమతి వచ్చిన తరువాత కాంట్రాక్టర్‌కు అప్పగిస్తామని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# పౌర్ణమి పూజలకు తరలి వచ్చిన భక్త జనం

**శ్రీకాళహస్తి,నవంబరు 7 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం వేకువ జాము నుంచి భక్తులతో కిట కిట లాడింది. సోమవారం వేకువ జాము నుంచి రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకోవటానికి భక్తులు కిట కిట లాడారు. భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.సాయంత్రం ఆలయంలో నిర్వహించే మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకానికి 130 మంది టిక్కెట్లు కొనుగోలు చేసారు. ఇందులో సగం మంది విఐపిలు కావటంతో నిర్వహణ కష్టంగా మారింది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు స్వయంగా పర్యవేక్షించారు.అలాగే తన సిబ్బందిని సమాయత్త పరచారు.తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. సోమవారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని ఎటు చూసినా జనమే జనం. ఆలయాధికారుల అంచనాల మేరకు సోమవారం ఒక్కరోజే సుమారు ముప్ఫై వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా. ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. ఆదివారం తిరుమలేశుని సన్నిధి నుంచి భక్త తండోపతండాలుగా కదలిల వచ్చారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు పరిసర దేవాలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపధ్యంలో తమిళనాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం భక్త జనంతో కిటకిట లాడింది'. కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కం టీశుని దర్శనానికి తరలి వస్తున్నారు.తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపం లోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చే స్తున్నారు.

**అంతరాలయ దర్శ నాలకు బ్రేక్:** శ్రీకాళహస్తీశ్వరాల యానికి వచ్చే అతిధులకు అంతరాలయ దర్శనాలకు అనుమతించంటం ఆనవాయితిగా ఉంది. అయితే కార్తీక మాసం అంతరాలయయ దర్శనాలకు అనుమ తించలేదు. దాంతో ఉదయం నుంచి కొంత కట్టడి ఏర్పడింది. అయితే సోమవారం రాహుకాల సమయం ముగిసే సరికి ఆ భక్తులు, మరో వైపు అభిషేకాలకు కట్టిన భక్తులు రావటం దీనికి తోడు దళారుల దందా, ఒక్కసారిగా అగమ్యగోచరంగా మారింది. అయితే అధికారులు, పాలకులు ఎన్ని ఆంక్షలు విధించినా సిసి కెమెరాలు ఏర్పాటు చేసినో పలుకుబడి, మధ్యవర్తుల దర్శనాలకు' అడ్డుఆపు లేకుండా పోయింది. కాగా సాయంత్రం పట్టణంలో పౌర్ణమి సందర్బంగా స్వామి అమ్మవార్లను నాలుగుమాడా వీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు, డిప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఓలు, సూపరింటెండెంట్ అయ్యన్న, ఆలయ ఇన్స్పెక్టర్ హరియాదవ్, శ్రీనివాసులు రాజు, వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆయనే స్వయంగా సిబ్బందితో కలసి కంచుగడప వద్ద, రాహుకేతుదోష నివారణ పూజలు జరిగే చోట ప్రత్యేకంగా తిరుగుతూ పర్యవేక్షించగా గేట్ల వద్ద సిబ్బంది అప్రమత్తమ య్యారు. ఇక ఎప్పటి కప్పుడు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు భక్తులకు ఇబ్బంది లేకుండా పర్యవేక్షించారు. వచ్చిన భక్తులు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఇఓకు సూచించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడప వద్ద భక్తుల రద్దీ దృశ్యం

## హోంమంత్రిని సన్మానించిన తెలంగాణ ఏపి, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు

**అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో:** మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో సోమవారం నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్యూజె ఇండియా) జాతీయ సదస్సును ఆ రాష్ట్ర హోంశాఖ మంత్రి కైలాస్ విజయ్ వర్గిత్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి సదస్సుకు హాజరైన జర్నలిస్టు ప్రతినిధులు హోం మంత్రిని పూలమాలలతో సన్మానించారు. ముందుగా తెలంగాణ జర్నలిస్టు అసోషి యేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉక్కల్ కర్ రాజేం దర్‌నాథ్(కామారెడ్డి జిల్లా), రాష్ట్ర ప్రతినిధి డి.రాజలిం గం(కామారెడ్డి) మరో ప్రతినిధి రమేష్ (నిజామాబాద్), అలాగే జర్నలిస్టు అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రతి నిధులు ఆజాద్ (అనంతపురం), శిశి(వైజాక్), రఘు (వైజాక్) సన్మానించారు. అనంతరం సదస్సులో అతి థులు తమ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపి అయ్ ప్రతాప్‌సింగ్, ఎన్యూజె (ఐ) జాతీయ అధ్యక్షులు రాస్ బిహారీతోపాటు పలువురు ప్రముఖులు, 24 రాష్ట్రాల నుంచి వచ్చిన జర్నలిస్టు ప్రతినిధులు హాజరయ్యారు.



మధ్యప్రదేశ్ హోంమంత్రిని సన్మానిస్తున్న దృశ్యం

## ప్రసాద్ పధకంలో రూ.55కోట్లతో నరసింహకొండ అభివృద్ధి

**నెల్లూరురూరల్, నవంబరు5 ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వ ప్రసాద్ పధకంలో రూ.55కోట్లతో నరసింహకొండ అభివృద్ధికి కృషి చేస్తున్నామని కేంద్ర పర్యాటక, సాంస్కృతికశాఖమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు నిధులు మంజూరయ్యాయని ప్రకటించారు. జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం నెల్లూరురూరల్ మండలం నరసింహకొండపై వేంచేసి ఉన్న ఆదిలక్ష్మీదేవి సమేత శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఆయన సందర్శించారు. వైకాపా రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, ఆలయ చైర్మెన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డిలు కేంద్రమంత్రిని సత్కరించి స్వాగతం పలికారు. ఆలయ ప్రధానార్చకులు భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో వేదపండితులు ఆలయ మార్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామివారిని అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటాన్ని అందించారు. ఈసందర్బంగా విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రసాద్ పధకంలో నరసింహకొండను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. నరసింహకొండ ప్రాంతంలో పర్యాటక శోభరానుందని తెలియజేశారు. అటు పర్యాటకంగానూ, ఇటు ఆధ్యాత్మికంగానూ వేదగిరిని తీర్చిదిద్దుతామని ప్రకటించారు.పధకంలో భాగంగా భక్తులకు సకల సౌకర్యాలు చేకూరగలవన్నారు. ఈకార్యక్రమంలో కమిషనర్ హరిత, సహాయ కమిషనర్ పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఎఎంసి చైర్మెన్ హరిబాబుయాదవ్, ఎంపిపి విజయకుమార్, సర్పంచ్ వేమిరెడ్డి అశోక్‌రెడ్డి, తదితర శాఖల అధికారులు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

# అనంత జిల్లా కలెక్టర్‌పై జెసి ప్రభాకర్‌రెడ్డి దురుసు ప్రవర్తన

**కలెక్టర్ గన్‌మెన్‌ను తోసేసిన జెసి**
**కలెక్టర్ ఎదుటే.. పేపర్లు విసిరేత**

**సజ్జలదిన్నె భూ వివాదమే దీనికి కారణం**

అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ టీడీపీ నేత మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి అనంతపురం జిల్లా కలెక్టర్‌పై దురుసుగా ప్రవర్తించారు. భూ వివాదంపై మీరు ఏం చేశారంటూ పేపర్లు చూపిస్తూ వాగ్వివాదానికి దిగారు. కలెక్టర్‌తో వాగ్వివాదానికి జెసి ప్రభాకర్‌రెడ్డి దిగిన సమయంలో కలెక్టర్ గన్‌మెన్ జెసి ప్రభాకర్‌రెడ్డిని అడ్డుకునేందుకు యత్నించారు. ఈ సమయంలో జెసి ప్రభాకర్‌రెడ్డి రెండు చేతులతో గన్‌మెన్‌ను తోసేశారు. ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటన ఎక్కడో కాదు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన కార్యక్రమంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం సజ్జలదిన్నె గ్రామానికి చెందిన కోట్లాది రూపాయలు విలువ చేసే 7 ఎకరాల ప్రభుత్వ భూములకు సంబం ధించి తాను ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1907 నుంచి అది ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో ఉదని, అయితే ఎమ్మెల్యే చెప్పాడని ఆ భూములకు సంబంధించి అడ్డగోలుగా వ్యవహరించారని జెసి ఆక్రోశం వెల్లగక్కారు. తన వైఖరితో ఎప్పుడూ వార్తల్లో నిలిచే జెసి ప్రభాకర్‌రెడ్డి మరోసారి వార్తల్లోకి ఎక్కాడు. సోమవారం అనంతపురంలోని కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమానికి స్వయంగా హాజరై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిపై ఫైర్ అయ్యారు. కలెక్టర్ అంటే పేదోళ్లకు న్యాయం చేయాలని స్పందన ఉండేదే న్యాయం చేసేందుకని, కలెక్టర్‌గా మీరు సరిగా స్పందించ లేదంటూ మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి కలెక్టర్‌ను నిలదీశారు. కలెక్టర్ ఈ సందర్భంగా ఒకే ఒకే అనగా ఏంది ఒకే ఏమీ స్పందించడం లేదు, ఏమీ చర్యలు తీసుకోలేదంటూ జెసి ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో కలెక్టర్ గన్‌మెన్ చొరవతో జెసి ప్రభాకర్‌రెడ్డిని అడ్డుకునేందుకు యత్నించగా గన్‌మెన్‌నే జెసి ప్రభాకర్‌రెడ్డి తోసివేయడం జరిగింది. ఈ సందర్భంగా జెసి ప్రభాకర్‌రెడ్డి తాను తెచ్చిన సజ్జలదిన్నె భూములకు సంబంధించి వివరాలను కూడా కలెక్టర్‌కు చూపించేందుకు యత్నించారు. ఒకానొక సమయంలో జెసి ప్రభాకర్‌రెడ్డి తాను తెచ్చుకున్న పేపర్లను టేబుల్‌పైకి విసిరేసి వెళ్లిపోయారు. ఈ విషయంపై కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తగిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని చెబుతూ అక్కడి నుంచి నిష్క్రమించారు. ఈ సందర్భంగా విలేకర్లతో జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ..2022 సంవత్సరం జనవరి 4వ తేదిన సజ్జల దిన్నెప్రభుత్వ భూములకు సంబంధించిపూర్తి వివరాలతో కలెక్టర్‌కు సమర్పించానన్నారు. ప్రభుత్వ భూములు దుర్వినియోగం చేస్తున్నారని, పూర్తి వివరాలతో అధికారులకు నివేదించినా తగిన చర్యలు తీసుకోలేదన్నారు. 1907 నుంచి అది ప్రభుత్వ భూమి అన్నట్లు ఆధారాలు ఉన్నాయన్నారు. సజ్జల దిన్నె దగ్గర ఈ భూమి 7 ఎకరాలుందని అక్కడ ఎకరా 9 నుంచి 10 కోట్లునడుస్తోందని కోట్లాది రూపాయల భూమికి సంబంధించి దురాక్రమణకు సంబంధించి అధికారులు చర్యలు తీసుకోకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు అంటే ప్రజల్లో మంచి గౌరవం ఉందని , మీరు కూడా సరిగా స్పందించకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు.

**కలెక్టర్ నాగలక్ష్మి స్పందన:** నా పనితీరుపై అభ్యం తరం ఉంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసుకో వచ్చని అయితే కలెక్టర్ కార్యాలయంలోని స్పందన కార్యక్రమానికి వచ్చి గట్టిగా అరవడం తప్పు అని జిల్లా కలెక్టర్‌నాగలక్ష్మి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి తీరును తప్పు బట్టారు. మున్సిపల్ చైర్మన్‌జెసి ప్రభాకర్‌రెడ్డి చేసిన రెండు ఫిర్యాదులు పరిశీలనలో ఉన్నాయని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. సజ్జల దిన్నె భూములు నిబంధనల మేరకు ఎన్‌ఓసి జారీ చేసినట్లు ఆమె వెల్లడించారు. జెసి ప్రభాకర్‌రెడ్డిపై ఫిర్యాదు చేసే ఆలోచన లేదని ఆమె విలేకర్లకు వెల్లడించారు.

# ఆదూరుపల్లిలో స్వల్ప భూకంపం

**చేజర్ల,నవంబర్7,ప్రభాతవార్త:** చేజర్ల మండలం ఆదూరుపల్లిలో సోమవారం ఉదయం స్వల్పంగా భూమి కంపించడంతో గ్రామస్తులు భయాందోళనచెందారు . ఒక్క సెకనుపాటు భూమి కదిలినట్లు అనిపించడం , ఇళ్ళలోని వస్తువులు కిందపడడంతో అర్థంకాక తీవ్ర అవస్థలు పడ్డారు. భూకంపం తగ్గిందని తెలిసిన వెంటనే ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయం దావానలంలా వ్యాపించడంతో రాష్ట్రం నలుమూలల నుంచి ఫోన్‌లతో బిజీ అయ్యారు.

# బోయవాల్మీకులను ఎస్టీలో చేర్చడంలో ప్రభుత్వం ఓట్ల రాజకీయ కుట్ర

**అరకు పార్లమెంట్ జనసేన ఇన్‌చార్జి డా.వంపూరి గంగులయ్య**

**రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాతవార్త:** బోయి వాల్మీకులను ఎస్టీలో చేర్చాలనే ఆలోచన ప్రభుత్వం ఓట్ల రాజకీయ కుట్రతో గిరిజనులకు తీవ్ర అన్యాయానికి తలపెడుతుందని అరకు పార్లమెంట్ జనసేన ఇన్‌చార్జి డా.వంపూరి గంగులయ్య ఆరోపించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగిలో శనివారం జనసేన మండల అద్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు అధ్యక్షతన జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం పాత్రికేయులు సమావేశంలో డా.గంగులయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 34 గిరిజన ఉపతెగలు కలిపి 30 లక్షలు మంది ఉంటే, అన్ని రంగాలుల్లో అభివృద్ధి చెంది 40 లక్షలు జనాబా గల బోయి వాల్మీకులను ఎస్టీ జాభితాలో చేర్చడం వలన గిరిజనులకు ఉద్యోగ, ఉపాది, వ్యవసాయ అన్ని రంగాలుల్లో తీవ్ర నష్టం జరుగుతుందని వెల్లడించారు. హాడావిడిగా జిల్లాలు విభజన చేసి రంపచోడవరం నియోజకవర్గానికి జిల్లా కేంద్రం 300 కి.మీ. దూరంలో ఉందని అన్నారు. పరిపాలనా సౌలభ్యం అంటే ఇదేనా అని వెల్లడించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఆరోగ్య కార్యకర్తలు రెన్యూవల్ చేయలేదని, అనారోగ్యాలతో గిరిజన విద్యార్దులు మరణిస్తున్నారని ఆరోపించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అంటే ముఖ్యమంత్రికి అభద్రతా బావంతో ఉన్నారన్నారు. ప్రజలు రాష్ట్రపాలన పట్ల అసంతృప్తి ఉన్నారని, గద్దెనుండి దింపడానికి చూస్తున్నారన్నారు. రంపచోడవరం నియోజకవర్గంలో 900 జనసేన క్రియాశీలక సభ్యత్వాలు నమోదు అయ్యారన్నారు. రాబోయే ఎన్నికల్లో రంపచోడవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందన్నారు. జనసేన అధికారంలోకి వస్తే రంపచోడవరం ప్రత్యేకజిల్లా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రహదారుల గోతులను పూడ్చలేని స్దితిలో పాలన సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి అభ్యర్దిగా పవన్ ను ప్రకటించిన పార్టీకి మాత్రమే జనసేన మద్ధత్తు ఉంటుందన్నారు.కార్యక్రమంలో డా.వంపూరి గంగులయ్య, ఉమ్మడి తూ.గో.జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కాకి స్వామి, ఏడుమండలాల మండలఅద్యక్షులు పాపోలు శ్రీనివాస్, కుంజం సిద్దు, చారపు వెంకట రాయుడు, బొదిరెడ్డి త్రిమూర్తులు, జయరాం, కొచ్చా లోకేష్, పళ్ల అప్పారావు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కోటిదీపాలతో శోభిల్లిన ఇంద్రకీలాద్రి

**జ్వాలాతోరణ ప్రజ్వలనలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ**



అఖండ దీపం ప్రజ్వలన చేస్తున్న డిప్యూటీ సింఎం కొట్టు సత్యనారాణ

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 7, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో సోమవారం రుద్రహోమం, కుంకుమ పూజ, శ్రీచక్ర నవావరణార్చన తదితర పూజాధికాలు నిర్వహించారు. అలాగే కార్తీక పౌర్ణమి ప్రదోషకాలంలో ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ఘాట్‌రోడ్డు శ్రీ కామధేను అమ్మవారి ఆలయం నుండి ప్రారంభమై కుమ్మరిపాలెం, నాలుగు స్తంబాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణవీధి మీదుగా శ్రీ మల్లిఖార్జున మహ మండపము వద్దకు చేరుకున్నది. అలాగే సాయంత్రం గం.6.30లకు ఆలయ స్థానాచార్యులు, వైదిక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్వాలాతోరణంలో ముందుగా ఉప ముఖ్యమంత్రి మరియు దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు అఖండ దీపం ప్రజ్వలన తదుపరి జ్వాలాతోరణం గావించారు. కార్యక్రమంలో వీరితో తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ పాల్గొన్నారు. ఆలయ పరిసరాల్లో భక్త జనావళి పాల్గొని కోటి దీపాలు వెలిగించి, ఇంద్రకీలాద్రిని దీపకాంతులతో ముంచెత్తారని ఆలయ ఇవో దర్బముళ్ల భ్రమరాంభ తెలిపారు. అలాగే మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 8 నుండి సాయంత్రం 6.30 వరకు ఉపాలయాలతో సహా ఆలయ కవాట బంధనము గ్రహణ మోక్షకాల అనంతరం ఆలయ కవాట ఉద్ఘాటన చేసి దేవతా మూర్తులకు స్నపనాబిషేకములు, అర్చన, మహానివేదన, హారతి అనంతరం ఆలయ కవాట బంధనము నిర్వర్తించబడుతుంది. 8న గ్రహణం సందర్భంగా ఉదయం 8 గంటల లోపు పూర్తిఅయ్యే ఆర్జిత సేవలు అనగా సుప్రభాత సేవ, ఖడ్గమాలార్చన, గణపతి హోమం, నవగ్రహ శాంతి హోమం, రుద్రహోమం మాత్రమే నిర్వహించబడతాయి. ఉదయం 7 గంటల తరువాత నిర్వర్తించే ఆర్జిత సేవలైన లక్ష కుంకుమార్చన, శాంతికళ్యాణం, శ్రీ చక్ర నవావరణార్చన, చండీహోమం, పంచహార తులు, పల్లకీ సేవ మొదలైన సేవలు అన్నియు నిలుపుదల చేయబడతాయని, బుధవారం (9వ తేదీన) ప్రతి నిత్యము లాగానే యధావిధిగా ఆలయ దర్శనాలు ఆర్జిత సేవలు కొనసాగుతాయని ఆలయ ఇవో దర్బముళ్ల భ్రమరాంభ తెలిపారు.

**నిత్యాన్నదాన విరాళం :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన కార్యక్రమమునకు బెంగుళూరుకు చెందిన వి.చిట్టిబాబు కుటుంబ సభ్యులు ఆలయ అధికారులకు రూ.1,00,116/-లు విరాళముగా అందచేశారు. వారికి స్వామిఅమ్మవార్ల దర్శనానం తరం వేద పండితులు ఆశీర్వచనం అందచేయగా, శేష వస్త్రము, ప్రసాదము అందచేశారు.

# స్కౌట్స్.. గైడ్స్ సేవలు ప్రశంసనీయం

**డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి**

**రైల్వేలో ఘనంగా 72వ జాతీయ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు**




స్కౌట్స్, గైడ్స్ ఆవిర్భావ దినోత్సవ సభలో మాట్లాడుతున్న డిఆర్ఎం రమణారెడ్డి

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 7 ప్రభాతవార్త:** సామాజిక స్పృహ, బాధ్యతతో దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ స్కౌట్స్, గైడ్స్ బృందాలు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని డిఆర్ఎం, డివిజనల్ అధ్యక్షులు కె.వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. భారత స్కౌట్‌గైడ్స్ 72వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం స్థానిక రైల్వే ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం బి.మురళీ కృష్ణ, రైల్వే జిల్లా కమిషనర్ తులసీ రాం, కార్యదర్శి జయశంకర్ చౌహాన్, జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ కిరణ్, ప్రశాంత్‌కుమార్, మంగాచార్యులు, శివప్రసాద్, సంయుక్త కార్యదర్శి సెల్వకుమార్, సహాయ కార్యదర్శి కిశోర్‌కుమార్ బోరాసీలు మాట్లాడుతూ.. బాలబాలికలలో దేశ భక్తిని, క్రమశిక్షణను పెంపొందించి, వారిని సమాజ సేవకులుగా తీర్చి దిద్దాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించిన బాలభాట ఉద్యమమే భారత స్కౌట్స్, గైడ్స్ అని అన్నారు. దక్షిణ ఆఫ్రికాలో జరిగిన బోయేర్ ఉద్యమంలో క్షతగాత్రులకు సేవలందించాలనే సంకల్పంతో 1907లో సర్ రాబర్ట్ బెడన్ పవల్ ఈ ఉద్యమాన్ని ప్రారంభించారని, పిల్లల్లో స్నేహం, స్నేహశీలత, ఉత్సాహం, పట్టుదలను చూసిన పవల్ ఈ ఉద్యమాన్ని యుద్దాల అనంతరం సైతంకొనసాగించారన్నారు. స్వాతంత్ర్యానంతరం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, మంగళదేవ్ పక్సాన, డాక్టర్ హెచ్‌ఎన్ కుంజ్రా, రాంవాజ్ పెయిల్, జస్టిస్ వివిఎన్ బోస్ తదితరుల కృషి ఫలితంగా అప్పటి వరకు వేర్వేరుగా ఉన్న స్కౌట్స్, గైడ్స్ దళారులను విలీనం చేసి, న్యూ ఢిల్లీ కేంద్రంగా 1950 నవంబర్ 07న భారత స్కౌట్స్, గైడ్స్ సేవ సంస్థ ఆవిర్భవించిందని వివరించారు. నాటి నుంచి ప్రజల సౌకర్యార్థం అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, సామాజిక బాధ్యతతో 2020లోప్రాణాంతక కోవిడ్-19 విపత్కర పరిస్థితుల్లో స్కౌట్స్, గైడ్స్ అందించిన అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో రైల్వే పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూధనరావు అధికారులు, స్కౌట్స్ డిఓసి ఎడ్వర్డ్, గైడ్స్ ఎస్‌టిసి విజయకళ, రోవర్ ్స, రైంజర్స్ అధిక సంఖ్యలో స్కౌట్స్, గైడ్స్ కార్యకర్తలు, రైల్వే పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కృష్ణా స్విమ్మర్స్ నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సిఐ మోటపోతుల కిషోర్‌బాబు

# కృష్ణా స్విమ్మర్స్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

**జగ్గయ్యపేట, నవంబర్ 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల ముక్త్యాల గ్రామంలోని పవిత్ర కృష్ణానది ఒడ్డునగల స్విమ్మర్స్ కమ్యూనిటీ భవనంలో సోమవారం ఉదయం కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్‌నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం జరిగింది. కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సిఐ మోటపోతుల కిషోర్‌బాబు సభ్యులతో ప్రమాణం చేయించారు. అధ్యక్షునిగా పిన్నెల్లి పాండురంగారావు, కార్యదర్శిగా తేజావత్ కోటేశ్వరరావు, కోశాధికారిగా చింతలచెరువు హుస్సేన్, కార్యవర్గ సభ్యులుగా మల్లెల రమేష్, లక్ష్మీ ్మనారాయణ, నీలకంఠ కృష్ణమోహన్, పసుపులేటి అంజి, కాప హరి, వేణు, నాగిరెడ్డి, ఏసుపాదం, ఆవుల లింగయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాసరావు, గోగుశెట్టి వెంకట మహేశ్వరరావు (మహేష్), చెరుకూరి రమేష్, యన్నాకుల రమేష్ తదితరులు పాల్గొని నూతన కమిటి సభ్యులను అభినందించారు. అనంతరం బేకరి రాజు సభ్యులకు అల్పాహార విందు ఏర్పాటుచేశారు.

# చంద్రబాబుపై నందిగామలో రాయి విసిరిన ఘటనపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** నందిగామలో టీడీపీ అధినేత చంద్రబాబు కాన్వాయ్‌పై రాయి విసిరిన ఘటనపై తెలుగుదేశం నాయకుల బృందం ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు ఫిర్యాదు చేసింది.ఈ ఘటనపై నామ మాత్రంగా బెయిలబుల్ కేసు నమోదు చేయటాన్ని తప్పుపడుతూ అనుమానితుల ఫోటోలు కుడా తెలుదేశం అధిష్టానం విడుదల చేసింది.ఈ విషయంలో దాడి బాధ్యులను వెంటనే అరెస్ట్ చేయాలని.నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని టీడీపీ బృందం గవర్నర్ హరిచందన్‌కు విజ్ఞప్తి చేసింది.ఆయనకు విజ్ఞాపన పత్రాన్ని ఈ మేరకు అందజేసింది.గవర్నర్‌తో బేటీ అనంతరం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మీడియాతో మాట్లాడుతూ పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించినందునే చంద్రబాబుపై దాడికి యత్నం జరిగిందన్నారు.ఐపీసీ సెక్షన్ 324 చట్టం కింద కేసు పెట్టి పోలీసులు ఈ కేసును ప్రహసనంగా మార్చారన్నారు,విశాఖలో మంత్రి కారుకు దెబ్బ తగిలితే హత్యాయత్నం కేసు పెట్టారన్నరు,ఇక్కడ దాడి జరిగి రక్తం కారినా బెయిల్‌బుల్ సెక్షన్ పెట్టడం దురా ్మర్గమన్నారు. మాజీ ఎంఎల్‌ఏ బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అసాంఘిక శక్తులు,రౌడీ షీటర్లురు దగ్గరుండి పోలీసులే ప్రోత్సహించారన్నారు.కాబోయే ముఖ్యమంత్రి మీద దాడి జరిగితే రూ.100 జరిమానా కట్టి బెయిల్ మీద వచ్చే పెట్టీ కేసు పెట్టడం దురా ్మర్గమన్నారు.రాజకీయ కక్ష సాధింపు కోసం పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకున్న తీరుపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసామని తెలిపారు.

## బంగాళాఖాతంలో 9న అల్పపీడనం, ఆంధ్రాపై స్వల్ప ప్రభావం

**ప్రభాతవార్త, విశాఖపట్నం :** నైరుతీ బంగాళాఖాతం, శ్రీలంక తీరప్రాంతాల్లో ఈనెల 9న అల్పపీడనం ఏర్పడబోతుందని, ఇది తమిళనాడు, పుదుచ్చేరి తీరాల వైపు కదులుతూ స్వల్పంగా బలపడే అవకాశముందని వాతావరణశాఖ పేర్కొంది. ఇది పుదుచ్చేరి, చైన్నెల మధ్య 11, 12 తేదీల్లో తీరం దాటే సూచనలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. దీని ప్రభావం ఆంధ్రాపై స్వల్పంగాను, తమిళనాడు, చెన్నై పట్టణంపై ఎక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఏపి, యానంలో దిగువ ట్రోపో ఆవరణంలో ఈశాన్య, తూర్పు గాలులు వీస్తున్నాయని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగా రానున్న మూడు రోజుల్లో చెదురు మదురు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

# శ్రీగురుధామ్‌లో కన్నుల పండువగా కార్తీక పౌర్ణమి,జ్వాలా తోరణం



పౌర్ణమిరాత్రి జ్వాలా తోరణం నుండి వెలుపలకు వస్తున్న భక్తులు

**జగ్గయ్యపేట, నవంబర్ 7, ప్రభాతవార్త :** కార్తీక పౌర్ణమి సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు గ్రామంలోని శ్రీగురుధామ్‌లో సోమవారం రాత్రి విశేషమైన కార్యక్రమాలు సంప్రదాయసిద్ధంగా వైభవంగా జరిగాయి. ప్రముఖ తాత్వికులు, శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి ్మ గురుదంపతుల ఆధ్వర్యంలో శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్-కల్చరల్ ట్రస్టు ప్రతినిధులు ఏర్పాటుచేసిన జ్వాలా తోరణ ప్రవేశ కార్యక్రమం పండు వెన్నెల్లో అద్వితీయంగా జరిగింది. కార్తీక దీపోత్సవం, క్షీరామృతపాన కార్యక్రమాలను భక్తులు నిర్వర్తించి సద్గురు మూర్తిని దర్శించుకున్నారు. వెంకటరమణ భక్తులకు కార్తీక పౌర్ణమి సందేశం అందిస్తూ అనుగ్రహభాషణ చేశారు. మరణాంతరం జ్వాలా ద్వారంలో నడిచివెళ్ళాల్సివస్తుందని, అదే ప్రాయశ్చితం కార్తీక పౌర్ణమినాడు జ్వాలా తోరణ ద్వారం గుండా నడిస్తే నరకలోక యాతనల నుండి విముక్తి లభిస్తుందనే సనాతన ధర్మ శాస్త్ర విశ్వాసంతో ఈకార్యక్రమాన్ని భక్తిప్రపత్తులతో జరుపుకుంటామని వివరించారు. మన ఆనందాన్ని ప్రపంచానికి, ఇతరులకు అందించటమే జ్యోతి ప్రజ ్వలనలోని అంతర్యమని పేర్కొన్నారు. మంచి ఆలోచనే శివార్చన, దీపారాధన, జాగరణ అవుతుందన్నారు. ప్రతి మనసులో అంతరాత్మ ప్రబోదించే మంచి ఆలోచనే శివార్చనగా దీపారాధనగా, జాగరణగా అంతరంగంలోని పవిత్రతకు సంకేతంగా నిలవాలన్నారు. మనలోని జ్యోతికి ప్రతీకగా దీపాలు వెలిగిస్తామని, అదే అంతర్‌జ్యోతితో ఇతరులకు సహాయపడటం జ్యోతిని ఆరాధించటమేనన్నారు. కాగా సద్గురు సన్నిధానంలో పల్లకీ సేవ, కైలాసగిరిపై కార్తీక జ్యోతి ప్రజ్వన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వందలాదిమంది భక్తులు జ్వాలాతోరణం, కార్తీక పౌర్ణమి వేడుకల్లో పాల్గొని ఉసిరి చెట్టు కింద దీపారాధన, దైవార్చన నిర్వహించారు.

# మతోన్మాద బిజెపిని తెలంగాణలో ప్రతిఘటిస్తాం

- కేంద్రానికి ఏజెంట్లుగా మారిన గవర్నర్లు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం




**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపి మతోన్మాదాన్ని ప్రతి ఘటిస్తామని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. వామపక్ష పార్టీలు బలపరిచిన టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించిన మనుగోడు ప్రజలకు సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఇది గొప్ప విజయమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఉప ఎన్నిక రాలేదని స్పష్టం చేశారు. మునుగోడులో బీజేపీ ఓడినా తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీయేనని బండి సంజయ్ అంటున్నారని ఎద్దేవా చేశారు. సోమవారం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డితో కలిసి తమ్మినేని ఎంబీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ గడ్డ అని.. ఇక్కడ మతోన్మాద భావజాలాన్ని ప్రజలు అంగీకరించే ప్రసక్తేలేదన్నారు. బీజేపీ కుట్రలు, కుతంత్రాలను అడ్డుకుంటామని తమ్మినేని స్పష్టం చేశారు. ఈడీ, సీబీఐతో బెదిరించి ఎమ్మెల్యేల కొనుగోలుకు చేసిన ప్రయత్నాలను ప్రజలు చిత్తు చేశారని గుర్తు చేశారు. కమ్యూనిస్టుల ఐక్యతతోనే టీఆర్ఎస్ విజయం సాధ్యమైందన్నారు. మునుగోడులో టీఆర్ఎస్ గెలవడం వరకే కాకుండా ఇచ్చిన వాగ్ధానాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. వీలైనంత త్వరగా పోడుభూముల సమస్యను పరిష్కరించాలని, ఆక్రమణలో ఉన్న ప్రతిసాగుదారునికి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. రైతులు, భూనిర్వాసితులు, ఆర్‌టీసీ కార్మికులు, కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యలను పరిష్కరించాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. బీజేపీని ఎదుర్కోవాలంటే రపజా సమస్యలను పరిష్కరించడంతోపాటు కేంద్రం విధానాలను ప్రతిఘటించేందుకు ప్రజా ఉద్యమాలను నిర్మించాలన్నారు. ఈ నెల 12న రామగుండంలో ఎరువుల పరిశ్రమను ప్రారంభించడానికి వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా గవర్నర్లు కేంద్రానికి ఏజెంట్లుగా మారారని విమర్శించారు. కేరళ గవర్నర్ ఆరిఫ్ ఖాన్ మంత్రులను తొలగించాలనడం సరైంది కాదన్నారు. ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని, త్వరలోనే రాజ్‌భవన్ ముట్టడిస్తామని తెలిపారు. సీపీఐ, టీఆర్ఎస్‌తోపాటు కలిసివచ్చే ఇతర శక్తులతో కలిసి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడుతామని తెలిపారు.

# దృష్టి మరల్చి ఎటిఎం డబ్బులను దొంగిలించిన వ్యక్తి అరెస్టు

**హైదరాబాద్ (అడ్డగుట్ట), నవంబరు 7, ప్రభాతవార్త:** ఎటిఎం వద్దకు డబ్బులు డ్రా చేసుకునేందుకు వచ్చే మహిళలు, వృద్ధుల దృష్టిమరల్చి దొంగతనాలకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని చిలుకలగూడ పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం సికిందరాబాద్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అడిషనల్ డిసిపి యోగేశ్‌గౌతమ్ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్‌కు చెందిన బానోత్ రాజు (22) నగరం లోని పలు ఎటిఎంలలో మహిళలు, వృద్ధులను లక్ష్యంగా ఎంచుకొని దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఎటిఎంలో డబ్బులను డ్రా చేయడంలో అవగాహనలేని వృద్ధులకు, మహిళలకు సహకరిస్తున్నట్లు నటిస్తూ వారి వెనుకాలే నిలబడి ఎటిఎం పిన్‌నెంబర్ రహస్యంగా తెలుసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నాడు. చిలుకలగూడకు చెందిన మహ్మాద్ షాదిక్ ద్విచక్రవాహనాల మెకానిక్‌తోపాటు మరికొంతమంది బాధితుల ఫిర్యాదు మేరకు చిలుకలగూడ పోలీసులు కేసు నమోదు చేసుకొని సీసీకెమరాల ఆధారంతో నిందితున్ని పట్టుకొని విచారించగా పలు ఎటిఎంలలో దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. ఎటిఎంల వద్ద డబ్బులు డ్రా చేసుకునేందుకు వచ్చే వ్యక్తుల దృష్టి మరల్చి డబ్బులను దొంగిలించేందుకు ప్రయత్నిస్తారని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. నిందితుడి నుంచి రూ.1 లక్ష 75 వేల రూపాయలను ఎటిఎం కార్డుల ద్వారా డ్రా చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి రూ.31 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఎసిపి ఎన్.సుధీర్, చిలుకలూడ ఇన్‌స్పెక్టర్ జి.నరేశ్, డిఐ నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వానాకాలం సీజనుకు సంబం ధించి ధాన్యం కొనుగోళ్లు నత్తనడకగా సాగుతున్నాయి. వానాకాలంలో 65 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. తద్వారా 1.50 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. అయితే వానాకాలం మార్కెటింగ్ సీజను ప్రారంభమై దాదాపు 20 రోజులు అయినా ఇప్పటి వరకూ కేవలం 2,257 కొనుగోలు కేంద్రాలను మాత్రమే ప్రారంభించింది. రాష్ట్రం మొత్తం మీద దాదాపు 7 వేల కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించినా వాటికి అతీగతీ లేకుండా పోయింది. దీంతో రాష్ట్రంలోని 11 జిల్లాల్లో మాత్రమే కేంద్రాలను ఏర్పాటు చేసి ఇంత వరకూ 1.22 లక్షల టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసింది. మిగిలిన జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాట్లు చేయకపోవంతో దళారులు, వ్యాపారులదే ఇష్టారాజ్య మైంది. వివిధ సాకులు చూపి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తుండడంతో గత్యంతరం లేక రైతులు తమ ధన్యాన్ని కల్లాల్లోనే తెగనమ్ముకుంటున్నారు. వరి చేలు కోసి 15 రోజులు అయినా ఇంత వరకూ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించ లేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చెందుతున్నారు. మరోపక్క అరకొరకగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా వాటి వద్ద ఇంకా పూర్తి స్థాయిలో గన్నీ బ్యాగ్‌లు, తేమ కొలిచే యంత్రాలు వంటి వాటిని ఏర్పాటు చేయకపోవడంతో ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగడం లేదు. దీంతో వడ్లను కల్లాలు, వ్యవసాయ మార్కెట్ యార్డులు, రోడ్లపై ఆరబోసుకున్న రైతులు వాటికి కావలి కాస్తున్నారు.

# నేడు 11గంటలు శ్రీవారి ఆలయం మూత

**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం నేటి ఉదయం మరోసారి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయం మూతవేస్తున్నారు. అన్ని రకాల దర్శనాలు టిటిడి రద్దుచేసింది. ఏకంగా 11గంటల పాటు ఆలయ తలుపులు మూసివేస్తారు. చంద్రగ్రహణం మంగళవారం మధ్యాహ్నం 2.39గంటల నుంచి సాయంత్రం 6.27 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుంది. ఈ కారణంగా నేటి ఉదయం 8.40గంటల నుంచి రాత్రి 7.20గంటల వరకు ఆలయ తలుపులు మూసి ఉంచుతారు. బ్రేక్ దర్శనం, శ్రీవాణి, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, అన్ని రకాల ప్రత్యేక దర్శనాలురద్దుచేశారు. కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది.

# మా కుటుంబానికి ఇదో స్పెషల్ సినిమా ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్

అల్లు శిరీష్, అనూఇమ్మాన్యుయేల్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం ఊర్వశివో రాక్షసివో.. ఈచిత్రానికి విజేత సినిమా ఫేమ్ రాకేష్ శశి దర్శకత్వం వహించారు.. మెగా నిర్మాత అలు అరవింద్ సమర్పణ లో జీఎ 2 పిక్చర్స్ బ్యానర్‌పై ధీరజ్ మొగిలినేని ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈచిత్రం నవంబర్ 4న విడుదలై మంచి విజయం అందుకుంది..అందులోభాగంగా సినిమా సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హాజరయ్యారు.అనంతరం అల్లు అర్జున్‌మాట్లాడారు.. ఈ



సినిమాను హిట్ చేసిన ప్రేక్షక దేవుళ్లకు థాంక్స్ అన్నారు. మా కుటుంబానికి ఇదో స్పెషల్ సినిమా అన్నారు. దీని తర్వాత ఎన్ని సినిమాలు వచ్చినా.. ఈసినిమా మా కుటుంబానికి ఒక స్వీట్‌మెమొరీ అన్నారు.. మాకు హిట్ ఇచ్చిన రాకేష్ శశికి థాంక్స్ అన్నారు.. ఈసినిమా రివ్యూస్‌లో కూడ శిరీష్ నటన గురించి చూస్తుంటే ఆనందం అన్పించిందన్నారు. పుష్ప1 తగ్గేదేలే అంటే.. పుష్ప2 అసలు తగ్గేదేలే అనేట్టుగా ఉండబోతోందని అన్నారు. నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, పాన్‌స్టార్‌గా ఎదిగిన బనీ, ఇపుడిప్పుడే ఎదుగుతున్న శిరీష్ నాకు ఇంతకంటే ఆనందం ఏముంటుందని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు రాకేష్ శశి, నిర్మాత బన్నీవాసు, అనూఇమ్మాన్యుయేల్, అల్లు శిరీష్ తదితరులు మాట్లాడారు.

# 'బుట్టబొమ్మ' టీజర్ విడుదల

వరుస చిత్రాల నిర్మాణంలోనే కాకుండా, వైవిధ్యమైన చిత్రాల నిర్మాణ సంస్థగా టాలీవుడ్‌లో ప్రఖ్యాతిగాంచిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఫార్చ్యూన్స్ ఫోర్ సినిమాస్‌తో కలిసి నిర్మిస్తున్న మరో చిత్రం బుట్టబొమ్మ.. అవిక సురేంద్రన్, అర్జున్‌దాస్, సూర్య వశిష్టలు నాయిక, నాయికలుగా నిర్మిస్తున్న ఈచిత్రానికి నాగవంశీ ఎస్. సాయిసౌజన్య నిర్మాతలు.. శౌరి చంద్రశేఖర్ రమేష్








దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. కాగా సోమవారం ప్రముఖ దర శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా బుట్టబొమ్మ ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు.. ఆద్యంతం ఆకట్టుకుంటూ ఆసక్తిని రేకెత్తిస్తోంది.. ప్రధాన పాత్రల తీరుతెన్నులు, అనిక సురేంద్రన్, అర్జున్‌దాస్, సూర్య వశిష్టల అభినయం ఆకట్టుకుంటోంది.. ఈసందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యంలో సాగే ప్రేమకథా చిత్రమని తెలిపారు. సహజంగా సాగుతూ ఆకట్టుకుంటుందన్నారు. ప్రేమలోని పలు సున్నితమైన పార్శ్యాలను స్పృశిస్తూ చిత్ర కథ, కథనాలు ఉంటాయనానరు.. విడుదలైన ఈ వీడియోనుచూస్తే ఆయన మాటలు నిజమనిపిస్తున్నాయి.. గణేష్‌కుమార్ రావూరి మాటలు అందిస్తు న్నారు.. నిర్మాణం పనులు పూర్తికావచ్చాయి. విడుదల తేదీకి సంబంధించిన వరాలను త్వరలో ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

# 'హనుమాన్' టీజర్ రిలీజ్ డేట్

క్రియేటివ్ డైరెక్టర్‌ప్రశాంత్ వర్మ ఫస్ట్‌ఎవర్ ఒరిజినల్ ఇండియన్ సూపర్‌హీరోస్‌చిత్రం హనుమాన్'తో వస్తున్నారు. యంగ్ హీరోగా తేజ సజ్జ టైటిల్ రోల్ పోషిస్తున్నారు. అమృత అయ్యర హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈ క్రేజీ పాన్‌ఇండియా చిత్రాన్నికె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు..



శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. ఎపుడెపుడా అని ఎదురుచూస్తున్న ఈసినిమా టీజర్ విడుదల తేదీని ప్రకటించారు.. నవంబర్ 16న ఈచిత్రం టీజర్‌ను విడుదల చేస్తున్నామని తెలిపారు.. ఈసందర్భంగా పోస్టర్‌ను విడుదలచేశారు. పోస్టర్‌లో రంగుల చొక్కా, పంచె ధరించి ఒక కొండపై నిల్చుని శంఖం పూరిస్తూ తేజ సజ్జ కన్పించారు.పొడవాటి జుట్టు, గడ్డం, కంప్లీట్ బాడీ ట్రాన్స్ ఫర్మేషన్‌లో తేజ లుక్‌అద్భుతంగా ఉంది.. ఈచిత్రంలో ప్రత్యేక శక్తులు కలిగిన సూపర్ హీరోగా కన్పించనున్నారాయన.. వరలక్ష్మి శరత్‌కుమార్, వినయ్ రాయ్, రాజ్ దీపక్ శెట్టి కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తోంది..

# క్రైమ్ థ్రిల్లర్ మూవీగా అధర్వ

పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై యంగ్‌హీరో కార్తీక్ రాజు ప్రధానపాత్రలో తెరకెక్కుతున్న కొత్త చిత్రం అధర్వ.. క్రైమ్ థ్రిల్లర్ మూవీగా డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రాబోతోంది.. ఈసినిమాకు మహేష్ రెడ్డి దర్శకత్వం వహించారు.. సుభాష్ నూతలపాటి నిర్మాణ బాధ్యతలు చేపట్టారు... నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో రాబోతున్న ఈచిత్రానికి విజయ, ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు.. ఓవైపు షూటింగ్ జరుపుకుంటూనే ప్రమోషన్స్‌ను స్టార్ట్‌చేశారు.. ఈసినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచేశారు. తెలుగు, తమిళ, కన్నడ,మలయాళ భాషల్లో ఏకకాలంలో ఎంతో గ్రాండ్‌గా రూపొందుతున్న ఈసినిమాపై హైప్ తీసుకొచ్చారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది చిత్రం..హీరో కార్తీక్‌రాజు పవర్‌ఫుల్ రోల్ చేస్తున్నారు. సిమ్రాన్‌చౌదరి, ఐరా కీలకపాత్రల్లో కన్పించనున్నారు. అరవింద్ కృష్ణ, కబీర్‌సింగ్ దుహాన్, గగన్ విహారి,రామ్ మిట్టకంటి, కిరణ్ మచ్చ , మారి ముత్తు, ఆనంద్ విజయరామరాజు నటిస్తున్నారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.



# చెఫ్ అన్విత రవళి శెట్టి



యంగ్ టాలెంట్ నవీన్ పోలిశెట్టి, అందాల తార అనుష్కశెట్టి హీరో హీరోయిన్లుగా యూవీ క్రియేషన్స్ సంస్థ ఓచిత్రాన్ని నిర్మిస్తోంది.. ఈ సినిమాకు పి.మహేష్ బాబు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో అనుష్క చెఫ్ పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది.. కాగా సోమవారం అనుష్క శెట్టి పుట్టిన రోజుసందర్భంగా ఆమె ఈచిత్రంలో పోషిస్తున్న అన్విత రవళి శెట్టి క్యారెక్టర్ లుక్ పోస్టర్‌ను యూనిట్ విడుదల చేసింది.. ఈ లుక్‌లో ఆమె కిచెన్‌లో డెలీషియస్ ఫుడ్ ప్రిపేర్ చేస్తున్నట్టు కన్పిస్తోంది. ఈస్పెషల్ పోస్టర్‌లో అనుష్కకు బర్త్‌డే గ్రీటింగ్స్ తెలిపారు.. వచ్చే ఏడాది వెండితెరపైకి ఈచిత్రం రాబోతోంది.. ఈ మూవీపై సినీ ప్రేమికుల్లోమంచి

# స్టార్‌భామ సమంత లేటెస్ట్ లుక్



సౌత్‌స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు.. తన తదుపరి చిత్రం 'యశోద'తో మళ్లీ ప్రేక్షకులకు చేరువకానున్నారు. ఈ శుక్రవారం ప్రపంచ వ్యాప్తగా థియేటర్లలో ఈచిత్రం విడుదల కాబోతోంది.. ఇదిలా ఉండగా దీనికి ముందు ఆమె తన సోషల్ ప్రొఫైల్స్‌ను తీసుకుని ఆసక్తికరమైన విషయా లను ప్రకటించారు..కొద్దిరోజుల క్రితం ఆమె తనకరు మైయోసైటిస్ ఉన్నట్టు తెలిపారు. కాగా ఇవాళ యశోదను ప్రమోట్ చేస్తున్నాను..అంటూ పోస్ట్‌పెట్టారామె..ఈచిత్రంలో సమంతతో పాటు ఉన్ని ముకుందన్, వరలక్ష్మీశరత్ కుమార్,రావురమేష్, మురళీ శర్మ, సంపత్ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీదేవి మూవీస్ పాన్‌ఇండియన్ మూవీగా నిర్మిస్తోంది.. హరి, హరీష్ దర్శకత్వం వహించారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. కాగా మరోవైపు సమంత లేటెస్ట్ లుక్ టాక్‌ఆఫ్‌ది టౌన్‌గా మారింది.. తను షేర్ చేసిన ఆ లుక్ ఫొటో వైరల్‌గా మారుతోంది..

# 'భేదియా' మూవీ నుంచి 'చిలిపి వరాలే ఇవ్వు..'



సూపర్‌హిట్ చిత్రాలను డిస్ట్రిబ్యూషన్ చేసిన గీతా ఫిలిం డిస్ట్రిబ్యూషన్ సంస్థ రీసెంట్‌గా కాంతార చిత్రంతో మంచి హిట్ అందుకుంది.. ఇపుడు వరుణ్ ధావన్ నటిస్తున్న భేదియా చిత్రంతో మరో హారర్-కామెడీ యూనివర్స్ సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందించటానికి సిద్ధమవుతోంది.. వరుణ్ ధావన్, కృతిసనోన్ నటిస్తు న్న ఈసినిమా నుంచి తుమ్కేశ్వరి అనే మొదటిపాట ఇటీవల విడుదలైంది. ఆ పాటకు మంచి స్పందన వచ్చింది. ఆ పాట విజయ వంతమైన తరుణంలో భేదియా నుంచి ఇపుడు ' చిలిపి వరాలే ఇవ్వు' అనే వీడియో సాంగ్‌ను అధికారి కంగా విడుదల చేశారు.. భేదియా చిత్రానికి సచిన్ జిగర్‌సంగీతం అంది స్తున్నారు..ఈ పాటను కార్తీక్ ఆలపించారు.. ఈ వీడియో సాంగ్ మంచి ఫీల్‌ను క్రియేట్ చేస్తోంది.. ఈచిత్రానికి అమితాబ్ భట్టాచార్య, యనమండ్ర రామకృష్ణ సాహిత్యం అందించారు. 2018లో వచ్చిన స్త్రీ, 2021లో వచ్చిన రూహి తర్వాత దినేష్ విజన్ యొక్క హారర్, కామెడీ యూనివర్స్‌లో వస్తున్న చిత్రమిది.. అమర్ కౌశిక్ దర్శకత్వం వహించారు. హిందీ, తమిళ, తెలుగులో పాన్‌ఇండియాస్థాయిలో నవంబర్ 25న థియేటర్లలోకి ఈచిత్రం రాబోతోంది. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తెలుగులో గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా భేదియా చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నారు.

# ఈ స్పందన హ్యాపీగా ఉంది: సుధీర్

సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న పక్కా మాస్ అండ్‌యాక్షన్ ఎంటర్‌టైనర్ గాలోడు.. గౌహ్నా సిప్పి హీరోయిన్‌గా నటించింది, రాజశేఖర్‌రెడ్డి పులిచర్ల దర్శకత్వం వహించారు.. ప్రకృతి సమర్పణలో సంస్కృతి ఫిలింస్ ఈచిత్రాన్ని నిర్మింస్తోంది తాజాగా విడుదలైన ఈచిత్రం ట్రైలర్ మంచి హిట్‌టాక్ అందుకుంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హీరో సుధీర్



మాట్లాడుతూ, గాలోడు ట్రైలర్‌కుమంచి స్పందన వస్తోందన్నారు.. కోవిడ్ టైంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని సినిమాపూర్తిచేసి రిలీజ్‌కు రెడీగా ఉన్నామని తెలిపారు. తనకు అవకాశం ఇచ్చిన దర్శకుడికి థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు రాజశేఖర్ పులిచర్ల, హీరోయిన్ గౌహ్నా సిప్పి తిదతరులుమాట్లాడారు. ఈచిత్రం నవంబర్ 18న గ్రాండ్‌గా రిలీజ్ చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# 'మాటల మాంత్రికుడు'కి బర్త్‌డే విషెస్





ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సోమవారం తన పుట్టినరోజు జరుపుకున్నారు. కాగా సూపర్‌స్టార్ మహేష్ బాబు తాజాగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఎస్ఎస్ఎంబి 28 మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. హారిక, హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సూర్యదేవర రాధాకృష్ణ ఎంతో భారీస్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇదిలా ఉంటే మహేష్, త్రివిక్రమ్ మంచి స్నేహితులు. త్రివిక్రమ్ పుట్టినరోజు సందర భంగా సూపర్‌స్టార్ మహేష్ బాబు ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. 'నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న త్రివిక్రమ్ గారికి ప్రత్యేక శుభాకాంక్షలు.. మీరు ఎల్లపుడూ ఆనందం, ఆరోగ్యంతో వర్ధిల్లాలి ..' అంటూ స్పెషల్‌గా తన సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా పోస్ట్‌చేశారు. మహేష్ పెట్టిన పోస్ట్ ఇపుడు వైరల్ అవుతోంది.

# కమల్‌హాసన్, మణిరత్నం కాంబినేషన్‌లో

రాజ్‌కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, రెడ్ జెయింట్ మూవీస్ క్రేజీ కాంబినేషన్‌లో కమల్‌హాసన్ 234వ చిత్రం 2024లో థియేటర్లలో రాబోతోందని మేకర్స్ ప్రకటించారు.. ఇందులో కమల్‌హాసన్ ప్రధానపాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రానికి మణిరత్నం దర్శకత వ్వం వహిస్తున్నారు.. ఈచిత్రానికి సంగీతం ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారు.. ఇద్దరు దిగ్గజాలు మ్యూజికల్ కలయిక లో వచ్చిన నాయగన్ కల్ట్ క్లాసిక్‌గా నిలిచింది.. దాదాపు 35 సంవత్సరాల తర్వాత మరోసారి ఆ



మ్యాజిక్ రిపీట్ కాబోతోంది.. కమల్‌హాసన్,మణిరత్నం, ఆర్.మహేంద్రన్, శివ అనంత్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. కమల్‌హాసన్ మాట్లాడుతూ, 35 సంవత్సరాలక్రితం మణిరత్నంతో పనిచేసినపుడు ఎంత ఉత్సాహంగా ఉన్నానో..ఇపుడు అంతే ఉత్సాహంగా ఉందన్నారు. ఒకేరకమైన మనస్తత్వంతో ఉన్న వారితో కలిసి పనిచేయటం గొప్ప ఉత్తేజాన్నిస్తోందన్నారు. ఈ ఉత్సాహంలో రెహమాన్ కూడ తోడుకావటం జరిగిందన్నారు.మిస్టర్ ఉదయనిధి స్టాలిన్‌తోకలిసి ఈ వెంచర్‌ను ప్రజంట్ చేయటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని అన్నారు. దర్శకుడు, నిర్మాత మణిరత్నం మాట్లాడుతూ, కమల్‌సార్‌తో మళ్లీ కలిసి పనిచేయటం సంతోషంగా, గౌరవంగా, ఉత్సాహంగా ఉందన్నారు. నటుడు,నిర్మాత ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ, కమల్‌గారి 234వ చిత్రాన్ని ప్రజెంట్ చేయటం గొప్ప గౌరవం, ఒక అద్భుతమైన అవకాశం అన్నారు. ఈ గొప్ప అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు అని అన్నారు. ఈచిత్రానికి సంబంధించిన మరిన్నివివరాలను త్వరలోనే తెలియజేస్తామన్నారు.

# నందమూరి కళ్యాణ్‌రామ్ 'అమిగోస్'



టాలీవుడ్‌లో డిఫరెంట్ కాన్సెప్ట్ చిత్రాలను చేస్తూ డీసెంట్ ఫ్యాన్ బేస్‌ను క్రియేట్ చేసుకున్న హీరో నందమూరి కళ్యాణ్ రామ్.. రీసెంట్‌గా బింబిసార చిత్రంతో సూపర్ హిట్ సాధించారు. ఈ భారీ విజయం తర్వాత ఆయన హీరోగా నూతన దర్శకుడు రాజేందర్ రెడ్డితో తన తదుపరి చిత్రం చేస్తున్నారు. ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఎన్‌కెఆర్ 19 చిత్రానికి 'అమిగోస్' అనే టైటిల్‌ను సోమ వారం మేకర్స్ ప్రకటించారు.. విభిన్న మైన పాత్రలు, సినిమాలు చేసే హీరో కళ్యాణ్‌రామ్ నటిస్తున్న ఈచిత్రం టైటిల్ కూడ డిఫరెంట్‌గా ఉండటంతో అందరిలో ఓ క్యూరియాసిటీ క్రియేట్ అయ్యింది. నిర్మాణ కార్యక్రమాలు తుది దశకుచేరుకున్నాయి.. అమిగోస్ అనేది స్పానిష్ పదం.. ఓస్నేహితు డిని సూచించటానికి లేదా రిఫర్ చేయటానికి ఈ పదాన్ని ఉపయోగిస్తుంటారు. ఈ టైటిల్ అనౌన్స్ చేయటంతోపాటు స్టైలిష్ ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ సినిమా కాన్సెప్ట్ ఏంటనే విషయాన్ని సూచిస్తోంది. కళ్యాణ్‌రామ్ పాత్ర మూడు షేడ్స్‌లో ఉంటుందనే విషయాన్ని ఈ పోస్టర్ ఎలివేట్ చేస్తోంది.. ఈ పోస్టర్‌తో సినిమాపైఉన్న అంచనాలను మేకర్స్ పెంచేశారు.. ఈ మూవీని వచ్చేఏడాది ఫిబ్రవరి 10న విడుదలచేస్తునానరు.. ఐనల్ షెడ్యూల్ చిత్రీకరణతో పాటు పోస్ట్‌ప్రొడక్షన్ పనులను పూర్తిచేయటంతో యూనిట్ బిజీగా ఉంది.. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ నిర్మిస్తున్న ఈచిత్రంలో కళ్యాణ్‌రామ్‌కు జోడీగా అషికా రంగనాథ్‌నటిస్తోంది.. గిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు.

# ఫుల్ జోష్ సినిమా 'రాజయోగం'

సాయిరోనక్, అంకిత సాహా, బిస్మి నాస్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం రాజయోగం.. ఈచిత్రాన్ని శ్రీ నవబాలా క్రియేషన్స్, వైష్ణవి నటరాజ్ ప్రొడక్షన్స్ పతాకాలపై మణి లక్ష్మణ్‌రావు నిర్మిస్తున్నారు. వైవిధ్యమైన కథాంశంతో దర్శకుడు రామ్‌గణపతి రూపొందిస్తున్నారు. తుది హంగులు హద్దుకుంటున్న ఈసినిమా డిసెంబర్ 9న విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా ఈసినిమా టీజర్‌ను



విడుదల చేశారు. విశ్వక్‌సేన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నిర్మాత మణి లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ, ఆద్యంతం ఆకట్టుకునేలా ఈచిత్రం ఉంటుందన్నారు. మాటీమ్ అందరికీ రాజయోగం తెస్తుందని ఆశిస్తున్నామన్నారు. రెండు గంటలపాటు ఇంటిల్లిపాది నవ్వుకునేలాసినిమా ఉంటుందన్నారు. అవుట్ పుట్ చాలా బాగా వచ్చిందన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు అరుణ్ మురళీధరన్, హీరోయిన్ అంకిత సాహా, హీరోయిన్ బిస్మి నాస్, దర్శకుడు రామ్ గణపతి, హీరో సాయిరోనక్ తదతరులు మాట్లాడారు. అజయ్ ఘోష్, ప్రవీణ్, గిరి, భద్రం, షకలక శంకర్, తాగుబోతు రమేష్ .చిత్రం శీను, తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

# మృతకణాలు పోవాలంటే..

**ప్రకాశవంతమైన చర్మం కావాలని కోరుకోనివారు ఎవరైనా ఉంటారా? అయితే కొన్ని సందర్భాల్లో చర్మ ఛాయ తగ్గి జీవం కోల్పోయినట్లుగా తయారవుతుంది. దీనికి కారణం చర్మంపై మృతకణాలు పేరుకుపోవడమే. మరి వీటిని తొలగించుకోవాలంటే బ్యూటీపార్లర్‌కే వెళ్లాల్సిన పనిలేదు. వంటింట్లో ఉండే సహజసిద్ధమైన పదార్థాలతో తయారుచేసుకున్న ప్యాక్‌లు, స్క్రబ్‌లు ఉపయోగిస్తే సరిపోతుందంటున్నారు నిపుణులు.**




**ముఖానికి ఇవి! ....** ముఖంపై పేరుకున్న మృతకణాల్ని ఈ ప్యాక్స్ ద్వారా తొలగించుకోవచ్చు.

- సమాన పాళ్లలో చందనం, బియ్యపిండి, శెనగపిండి తీసుకోవాలి. దీనికి కొద్దిగాపాలు రోజ్‌వాటర్ కలిపి చిక్కటి మిశ్రమంలా చేసుకోవాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి ఇరవై నిమిషాల పాటు అలా వదిలేయాలి. ఆ తర్వాత మృదువుగా చర్మాన్ని రుద్దుతూ ప్యాక్‌ని తొలగించి చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి.
- పది బాదం గింజల్ని తీసుకొని రాత్రంతా పాలల్లో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం తొక్క తీసి గింజలను మెత్తగా చేసుకోవాలి. ఇలా చేసేటప్పుడు పూర్తిగా పేస్ట్‌గా మారిపోకుండా కాస్త బరకగా ఉండేలా జాగ్రత్తపడాలి. దీనిని రెండు టీస్పూన్ల తేనె కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. దీని ముఖానికి, మెడకు అప్లై చేసి పది నుంచి పదిహేను నిమిషాల పాటు ఆరనిచ్చి గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.
- నారింజ తొక్కల పొడి, పెరుగు సమపాళ్లలో తీసుకొని పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లాగా వేసుకొని 15 నుంచి 20 నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత చేతివేళ్లను కొద్ది తడిచేసుకొని గుండ్రంగా, మృదువుగా రుద్దుకుంటే ముఖంపై పేరుకొన్న మృతకణాలు తొలగిపోతాయి.



**మేని మెరుపుకి...**
పంచదారతో తయారుచేసిన స్క్రబ్‌ని ఉపయోగించి చర్మంపై చేరిన మృతకణాలను సులభంగా తొలగించుకోవచ్చు. దీనికోసం అరకప్పు చక్కెరలో రెండు నుంచి మూడు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనె, అంతే పరిమాణంలో తేనె, కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి మిశ్రమంగా చేయాలి. దీన్ని చర్మానికి రాసుకొని మృదువుగా మర్దన చేసుకోవాలి. ఆ తర్వాత గోరు వెచ్చని నీటితో స్నానం చేస్తే సరిపోతుంది. ఈ చిట్కాను వారానికి రెండు సార్లు పాటిస్తే చర్మంపై పేరుకున్న మృతకణాలను ఎప్పటికప్పుడు తొలగించుకోవచ్చు. అయితే ఈ మిశ్రమాన్ని తయారు చేయడానికి ఉపయోగించే పంచదార చాలా సన్నగా ఉండేలా చూసుకోవాలి.



**అధరాలకు...**
కొన్ని సందర్భాల్లో గులాబీ రంగులో ఉండే పెదవులు సైతం నల్లగా, పొడిబారినట్లుగా తయారవుతాయి. దీనికి కారణం కూడా మృతకణాలే. దానిమ్మ గింజలను ఉపయోగించడం ద్వారా పెదవులను తిరిగి పూర్వపు స్థితికి తెచ్చుకోవచ్చు.

- దీనికోసం కొన్ని దానిమ్మ గింజలను తీసుకొని మెత్తగా చేసుకోవాలి. దీనికి కొంచెం మిల్క్‌క్రీంను కలిపి పెదవులకు రాసుకొని మృదువుగా మర్దన చేసుకొంటే మృతకణాలు తొలగిపోతాయి.
- కొన్ని దానిమ్మ గింజలను తీసుకొని పంచదార, కొద్దిగా ఆలివ్ నూనెతో మిశ్రమంగా చేసి దాంతో పెదవులను మర్దన చేసుకోవడం ద్వారా కూడా ఫలితం ఉంటుంది. ఈ చిట్కాలను పాటించిన అనంతరం చల్లటి నీటితో పెదవులను శుభ్రం చేసుకొని ఆరిన తర్వాత లిప్‌బామ్ రాసుకోవాలి.



**చేతులు..** కొందరిలో ముఖం ప్రకాశవంతంగానే ఉన్నా.. చేతులు మాత్రం జీవం కోల్పోయినట్లుగా తయారవుతాయి. దీనికోసం ఉప్పుతో తయారుచేసిన స్క్రబ్‌ని ఉపయోగిస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. కొద్దిగా ఉప్పులో లావెండర్ నూనె కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. ముందుగా చేతులను నీటితో శుభ్రం చేసుకొని ఈ మిశ్రమాన్ని ప్యాక్‌లాగా వేసుకోవాలి. ఆ తర్వాత మృదువుగా రుద్దుతూ ప్యాక్‌ని తొలగించుకోవాలి. ఈ చిట్కాను అప్పుడప్పుడూపాటించడం ద్వారా చేతులపై చేరిన మృతకణాలు, మురికి తొలగిపోతాయి.

**పాదాల విషయంలో ఇలా..** మృత కణాలు పేరుకు పోవడం వల్ల పాదాలు సైతం మృదుత్వాన్ని కోల్పోయి నిర్జీవంగా తయారవుతాయి. అయితే కాస్త సమయం కేటాయిస్తే పాదాలను తిరిగి మృదువుగా తయారుచేసుకోవచ్చు. దీనికోసం ముందుగా గోరువెచ్చని నీళ్లలో పాదాలను ఉంచాలి. అరగంట తర్వాత అరచెక్క నిమ్మరసంలో రెండు టేబుల్ స్పూన్ల చొప్పున ఆలివ్ ఆయిల్, బ్రౌన్ షుగర్ కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. దీనితో పాదాలను పావుగంట పాటు మృదువుగా మర్దన చేసుకోవాలి. ఆ తర్వాత నీటితో కడిగి పొడిగా తుడుచుకొని మాయిశ్చరైజర్ రాసుకోవాలి. స్క్రబ్ చేసుకోవడానికి ఉపయోగించిన మిశ్రమం పాదాలపై చేరిన మృతకణాలు, మురికిని తొలగించడంతో పాటు తేమను అందిస్తుంది. ఈ పద్ధతిని వారానికోసారి పాటించడం ద్వారా పాదాల్ని అందంగా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ❑



# గిరిబిడ్డల జీవితాల్లో వెలుగులు

**రైతు కష్టం వృథా కాకూడదనుకున్నారు. అందాకే.. అక్షరజ్ఞానం లేకున్నా గిరిబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం దళారులని ఎదురించారు. ఏడు మండలాల రైతులని ఏకం చేసి వాళ్లకు సారథ్యం వహిస్తున్న సరస్వతి స్ఫూర్తి గూర్చి తెలుసుకుందాం.**



శ్రీకాకుళం జిల్లాలోని చిన్న కిట్టాలపాడు సరస్వతిది. గిరిజన మహిళ. చిన్నవయసులోనే పెళ్లి, అయిదేళ్లకే భర్త వదిలేశాడు. ముగ్గురు పిల్లలు. అయినా కుంగిపోలేదావిడ. వాళ్లకు మంచి భవిష్యత్తు ఇవ్వడమే లక్ష్యంగా బతికారు. పశువులు కాయడం, పోడు వ్యవసాయంతో నచ్చిన ఆదాయమే జీవనాధారం. కష్టపడి పండించినా దళారులు తక్కువ ధరకే తీసుకునేవారు. దీన్ని గమనించిన సరస్వతి వాళ్లని ప్రశ్నించారు. అయినా మార్పు లేకపోవడంతో మరికొందరిని కూడగట్టుకొని బయట అమ్మడం ప్రారంభించారు. ఈ క్రమంలో ఎన్నో ఒత్తిళ్లు అయినా తగ్గలేదు. తన ప్రయాణానికి చుట్టుపక్కల గ్రామాలూ తోడయ్యాయి. వీళ్ల పోరాటాన్ని గమనించిన విద్యా పౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆరేళ్ల క్రింతం వీళ్ల గ్రామాన్ని దత్తత తీసుకుంది. పొలం పనులు లేనప్పుడు కూలికెలితేనే ఇక్కడి ప్రజలకు ఆదాయం. వీళ్లకు ఉపాధి కల్పించాలని ఈ సంస్థ ఎల్ఇడి బల్బుబల తయారీ పరిశ్రమ నెలకొల్పింది. సరస్వతి అందులో కార్మికురాలిగా చేరి, తోటి మహిళల్నీ చేర్పించారు. ఆర్థికంగా వారి కుటుంబాలు నిలదొక్కుకునేలా చేశారు. పంటను బహిరంగ విపణిలో అమ్ముకునేలానూ సంస్థ సాయమందించేది. రైతులు పండించిన ధాన్యాలు, జీడిపిక్కలు, చీపుర్లు, చింతపండు, పసుపు వంటి వాటిని సేకరించి సంస్థకు అందించే వారు. వాళ్ల విశాఖ పట్నం, శ్రీకాకుళం, విజయవాడ, హైదరాబాద్ తదితర డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో అధిక ధరలకు వీటిని విక్రయిస్తున్నారు.

ఏడొందల మందికి నాయకత్వం.... స్థానిక రైతులంతా నాబార్డు ఆధ్వర్యంలో 'గ్రీన్‌బర్డ్ రైతు ఉత్పత్తిదారుల సంఘం'గా ఏర్పడ్డారు. ఈమె నాయకత్వ లక్షణాలను గుర్తించిన స్వచ్ఛంద సంస్థ 2019లో సంఘానికి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా పోటీ చేయించింది. దళారీ వ్యవస్థ, దాని నిర్మూలనపై రైతులకు అవగాహన కల్పిస్తూ... వారి పంటకు మార్కెట్లో అధిక లాభాలొచ్చేలా చేస్తున్నారు. అందుకే 2020లో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ఈమెను ఛైర్‌పర్సన్‌గా ఎన్నుకున్నారు. మొదట్లో 100 మందితో ఉండే ఈ సంఘం సభ్యుల సంఖ్య ప్రస్తుతం 700కు చేరింది. నాబార్డు ఈమెను ఈ ఏడాది ఉత్తమ మహిళా ఛైర్‌పర్సన్‌గా ఎంపికచేసింది. పెసలు, మినుములను పప్పులుగా మార్చడానికి కావాల్సిన యంత్రాల కొనుగోలు కోసం రూ.5లక్షలు సమున్నతి పథకం ద్వారా రుణంగా తీసుకొన్నారు. వీటిని మార్కెట్లకు తరలించడానికి వీలుగా వాహనాన్నీ కొనుగోలు చేశారు. ఇప్పుడీ సంఘం టర్నోవర్ రూ.40 లక్షలు. ఇంతచేస్తున్నా ఈమెకు సంతకం మినహా ఏమీరాదు. సమస్యను గుర్తించడం, ప్రశ్నించేతత్వం ఉంటే ఏదైనా సాధ్యమటారీమె. ఆడపిల్లల్నీ డిగ్రీలు చదివించారు. కొడుకు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ❑

# అమ్మ ఆత్మీయ స్పర్శ ..

అమ్మ తనం గురించి ఎంత చెప్పినా తక్కువే. ప్రతి మహిళా ఈ దశను ఆస్వాదించాలనుకుంటుంది. కొత్తగా ఇంట్లోకి వచ్చిన పాపాయి బాధ్యతల్ని సమన్వయం చేసుకునే విషయంలో మాత్రం కాస్తంత ఒత్తిడికి గురవుతుంటారు అమ్మలు. అలాంటివారికోసమే ఈ సలహాలు.

- పాపాయిని ఎత్తుకోవడమూ, బుజ్జగించడమూ ఎలానో ఏ తల్లికీ ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఒక్కో చిన్నారి ఒక్కోలా ఉండొచ్చు. కాబట్టి ఇతరులతో పోల్చొద్దు. మీ బుజ్జాయి అవసరాలు క్రమంగా మీకే అర్థమవుతాయి. దానికోసం పెద్దగా ఆందోళన పడనక్కర్లేదు.



- మీ ఆత్మీయ స్పర్శ పాపాయిని మానసికంగా దృఢంగా ఉండేలా చేస్తే, పాలు చిన్నారిని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ విషయంలో అపోహలకు తావివ్వకండి. మీరు ఒత్తిడిని జయించాలన్నా, తల్లిపాలు శిశువుకి సమృద్ధిగా అందాలన్నా.. మీరూ సమతుల పోషకాహారాన్ని తీసుకోవాలి. అప్పుడే ఇద్దరికీ మంచిది. 3. పాపాయి రాకపూర్వం ఇంటి నిర్వహణ మాత్రమే ఉండేది. ఇప్పుడు తనని చూసుకుంటూనే ఆ పనులూ చేసుకోవాలి. ఇది కత్తిమీద సామే. రెండింటినీ సమన్వయం చేసుకోలేకపోతే ఒత్తిడి తప్పదు. ఇలాంటప్పుడు సరైన సమయ ప్రణాళికలు వేసుకుని ఓ క్రమపద్ధతిలో పూర్తి చేస్తేసరి. సులువుగా పనుల పూర్తవుతాయి. ఒత్తిడీ తగ్గుతుంది. ❑

# పర్వతాసనంతో ఉత్సాహం

**రక్తం సవ్యంగా సరఫరా కాకపోవడం, కండరాల బలంగా లేకపోవడం.. అనేక జబ్బులకు కారణమవుతాయి. పర్వతాసనంతో ఆ రెండు సమస్యలూ నయమై శారీరక, మానసిక ఆరోగ్యం చేకూరడమే కాదు రోజంతా ఉత్సాహంగా ఉంటుంది. మీరే ప్రయత్నించండి..**



**ఎలా చేయాలి..** కొండ ఆకృతిని తలపించేదే పర్వతాసనం. ముందుగా నిలబడి మెల్లగా శ్వాస వదులుతూ రెండు చేతులూ రెండు పాదాల పక్కన పెట్టాలి. ముందు కుడికాలును, తర్వా ఎడమకాలును వెనక్కి జరపాలి. పాదాలు పూర్తిగా కింద అనించి ఉంచాలి. తల, భుజాలు మెకాళ్లవైపు వెళ్లాలి. వీపు, మోకాళ్లు వంచకూడదు. తిన్నగా ఉండేలా చూడాలి. ఈ స్థితిలో ఉండగలిగినంత సేపు ఉండి, మెల్లగా మోకాళ్లను కింద పెట్టేసి కూర్చున్న స్థితిలో సేదతీరాలి. ఈ ఆసనం మొదలు పెట్టినప్పుడు కొంచెం తల బరువుగా ఉంటుంది. అలా అనిపిస్తే వెంటనే రిలాక్స్ అయిపోండి తర్వాత మళ్లీ చేయొచ్చు.

**ఇవీ ప్రయోజనాలు ...**

- ఈ అసనం వల్ల రక్తప్రసరణ సాఫీగా సాగుతుంది. శరీర భాగాలు బిగుసుకుపోక, కదలికలు తేలికవుతాయి.
- జీర్ణప్రక్రియ మెరుగవుతుంది. మానసిక ఒత్తిడి తగ్గుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి.
- చర్మం కాంతిమంతమవుతుంది. జుట్టు కుదుళ్లు దృఢంగా ఉంటాయి.
- . ఈ ఆసనం వల్ల కండరాలు బలాన్ని పుంజుకుంటాయి. వెన్నునొప్పి, మెకాళ్ల నొప్పులు రావు. నిద్రలేమి నుంచి బయటపడొచ్చు. సైనస్ సంబంద సమస్యలన్నీ తగ్గుతాయి. ❑

## చెలి చిట్కా



కొందరికి ప్రయాణం పడక వాంతులు, తలతిరగడం వంటి సమస్యలంఎదురవుతాయి. ప్రయాణానికి కనీసం అరగంట ముందు అలల్లం వేసి మరిగించిన నీటితో కాస్త తేనె కలిపి గోరువెచ్చగా తీసుకుంటే సమస్య ఉండదు.

# నువ్వుల చట్నీ

నువ్వులు-200 గ్రాములు,
వెల్లుల్లిరెబ్బలు-ఆరు,
నిమ్మరసం-కొద్దిగా,
పంచదార-ఒక టీస్పూన్,
కొత్తిమీర-ఒక కట్ట,
పచ్చిమిర్చి-నాలుగు,
ఉప్పు-తగినంత.

**కావలసినవి:** నువ్వులు-200 గ్రాములు,
వెల్లుల్లి రెబ్బలు-ఆరు,
నిమ్మరసం, కొద్దిగా,
పంచదార-ఒకటీస్పూన్,
కొత్తిమీర - ఒక కట్ట,
పచ్చిమిర్చి-నాలుగు, ఉప్పు-తగినంత.



**తయారీ :** ముందుగా నువ్వులను వేగించాలి. తరువాత మిక్సీలో వేసి పొడి చేయాలి. తరువాత అందులో కొత్తిమీర, పచ్చిమిర్చి, వెల్లు రెబ్బలు వేసి మరోసారి పట్టుకోవాలి. ఇప్పుడు నిమ్మరసం వేయాలి. కొద్దిగా ఉప్పు, పంచదారవేసి మరోసారి గ్రైండ్ చేసుకోవాలి. సర్వింగ్ బౌల్‌లోకి తీసుకున్ని అన్నం లేదా చపాతీలో వడ్డించాలి. ❑

# మహిళా సౌభాగ్యం 'కార్తికం'


**మహిళలకు** కోరిన వరాలు నిచ్చే సౌభాగ్య మాసం ఈ కార్తీక మాసం, ఉదయం దగ్గర్లోనే వున్న నదీ స్నానం ఆచరించి, శివాలయానికి వెళ్లి శివలింగానికి అభిషేకం చేయడం ఉత్తమం కార్తీకం ఎంతో విశిష్టమైనది. ఈ మాసంలోనే మహిళలు శ్రద్ధతో శివ పూజలు చేస్తారు. సాయంత్రం వాకిలి ముంగిట ముగ్గులు వేస్తారు. శ్రీలక్ష్మిదేవిని స్వాగతిస్తూ, అత్యంత భక్తి శ్రద్ధలతో కోలుస్తారు. ఈ కార్తీక మాసంలో విష్ణు సహస్రనామం జరిపించాలి. కొందరు లలితా సహస్రనామం, మరికొందరు శ్రీ దుర్గా, లక్ష్మి, సరస్వతిలను ఆరాధిస్తారు. మానవులకు పవిత్రమైన సందేశం అందజేసినది ఈ మాసం కావడం విశేషం కొన్ని ప్రాంతాలలో ఈ మాసంలో నోములు చేస్తారు. స్త్రీలు పసువు, పారాణి, ధరించి, ఆకిట్లో ముత్యాల ముగ్గులు వేసే కార్తీక మాసంనకు శుభ ఆహ్వానం పలుకుతారు. తెలుగింటి మహిళలు భక్తి శ్రద్ధలతో చేసుకునే పండుగ వాతావరణం ఈ మాసంలోనే మనకు కనిపిస్తుంది. ఈ మాసంలో సంధ్య సమయంలో దీపాలు వెలిగించి కైలాస గిరినాధుని అమ్మవారిని పూజస్తే సకల పౌభాగ్యాలు సిద్ధిస్తాయని నమ్మకం. అందరికీ శుభములు కలిగించే కార్తీక మాసం. మాసం ఎంతో శుభ దాయకం. అని పండితులు చెబుతారు. ముఖ్యంగా తెలుగు వారి పండుగలు ప్రారంభం అయ్యేది. ఈ మాసంలోనే కావడం విశేషం. కార్తీక మాసంలో హయగ్రీవ అవతారం ఉద్భవించింది. ఈ లోకానికి ధర్మస్థాపన అన్ని విధాలుగా సకల శుభకార్యాలకు పండుగల స్వీకారం ఈ మాసశుభ సమయం, శుభ ముహుర్తాలు కలిగివున్న మాసం ఈ కార్తీక మాసం హిందూ ధర్మ వికాసం కోసం అన్ని విధాలుగా శుభ ప్రదం ఈ మాసం మహిళలు తమ తమ ఇష్టదైవాలనుకార్తీక మాసంలో కొలిస్తే కార్యసిద్ధి కాగలదు. విశిష్టమైన గాయత్రీ దేవి మంత్రం భువికి వచ్చిన మాసం ఈ పవిత్రమైన మాసం ఈ కార్తీక మాస శుభోదయం కావడం విశేషం. ఈ మాసంలోనే కార్తీక దీపాలు నదిలో వదులుతారు. ఇది చాలా మంచి శుభములు కలిగిస్తుంది. మహిళలు భక్తి శ్రద్ధలతో చేసుకునే పండుగ మాసం ఈ కార్తీక మాసం.

- ఎల్.ప్రఫుల్ల చంద్ర

ఆధ్యాత్మికం

# ఇలా సర్దితే సౌకర్యమే !

**మనం ఎక్కువ సమయం గడిపే వంటగది ఏ మాత్రం అసౌకర్యంగా ఉన్నా.. దాని ప్రభావం ఇతర పనులపైనా పడుతుంది. మానసికంగానూ ఒత్తిడికి గురి చేస్తుంది. గది ఎంత చిన్నగా ఉన్నా.. చిన్న చిన్న చిట్కాలతో సౌకర్యవంతంగా తీర్చిదిద్దుకోవచ్చు.**



- పదార్థాలన్నీ కనిపించేటట్లు పెట్టుకుంటే.. వంట చేసేటప్పుడు హడావిడి తగ్గుతుంది. అందుకోసం పదార్థాలను పారదర్శకంగా ఉండే సీసాల్లో పోసి స్టిక్కర్ వేస్తే సరి. అలానే నిత్యం అవసరమయ్యే ఉప్పు, కారం, పసుపూ, తాలింపు గింజలు వంటి వాటిని చిన్న చిన్న బాటిళ్లలో వేసుకుని ఓ ట్రేలో పెట్టుకోండి. పచ్చళ్లు ఓ దాంట్లో, కాఫీ,టీ పొడి.. పంచదారల్ని మరో దాంట్లోపెడితే సరి. వంట చేసేటప్పుడు అవసరమైనది మాత్రం దగ్గర పెట్టుకుంటే సౌకర్యంగా ఉంటుంది. స్థలమూ సర్దుబాటు అవుతుంది.
- అల్మారాలను సర్దేటప్పుడు వాటి అడుగున సాధారణంగా వార్తాపత్రికలను వేస్తుంటాం. ఇవి కొన్ని రోజులకే పాతబడిపోతాయి. తరచూ మార్చాలంటే తీరిక దొరకదు అలాని వదిలేస్తే. చూడ్డానికీ బాగోదు. ఈ సారి వాటికి బదులుగా చార్ట్‌పేపర్లను వాడి చూడండి. ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయి. అలానే. ప్రత్యేకంగా వస్తోన్న డిజైనర్ షెల్ఫ్ షీట్స్‌నీ ఎంచుకోవచ్చు. వీటి వెనుక ఉన్న కాగితం తీసేస్తే నేరుగా అరలో అతికించేయొచ్చు. జిడ్డూ, నీళ్లూ వంటిపడ్డా. సులువుగా తుడిచేయొచ్చు.
- సరకులు తెచ్చాక కొన్నింటిని సీసాల్లో, డబ్బాల్లో పోస్తాం. మరికొన్ని మాత్రం అవసరమైనపప్పుడు చింపి అలానే పెట్టేస్తుంటాం. ఇలా తెరిచిన ప్యాకెట్లు చాలానే ఉంటాయి. ఇవి వంట గదిని చిందరవందరగా కనిపించేలా చేస్తాయి. తర్వాత ఆయా పదార్థాలూ పెద్దగా ఉపయోగపడవు. ఇలాంటి వాటిని పెట్టేందుకు ఓ పెద్ద ప్లాస్టిక్ డబ్బాని ఎంచుకోండి. ఓ సీలర్ కూడా కొనుక్కుంటే ప్యాకెట్లను సీల్‌చేసి అందులో భద్రపరిచేయొచ్చు. అవసరమున్నప్పుడు వాడుకోవచ్చు. ❑

# నెదర్లాండ్స్‌కు పాక్ రిటర్న్‌గిఫ్ట్!





**అడిలైడ్:** టి20 ప్రపంచకప్ సంచలనాలకు వేదిక అవుతోంది. అనుక్షణం ఉత్కంఠతో సాగుతోంది. సూపర్12 చివరిరోజుకూడా అదేజరిగింది. సెమీఫైనల్‌రేసుకు పక్కా అనుకున్న దక్షిణాఫ్రికా ఊహించని రీతిలో ఇంటిముఖం పట్టింది. ఇంటికెళ్లేందుకు బ్యాగ్‌లుసిద్ధంచేసుకున్న పాకిస్థాన్ జట్టు అనూహ్యంగా సెమీస్‌కు దూసుకువెళ్లింది. నెదర్లాండ్స్ జట్టు. ఈ చిన్నజట్టు ఉత్తమ ఆటతీరుతో సఫారీలకు షాకిచ్చింది. ఆజట్టు సెమీస్ ఆశలను సఫాచేసింది. తన తొలిమ్యాచ్‌లోభారత్‌చేతిలో అనూహ్యంగా ఓటమి పాలయిన పాకిస్థాన్ ఆ తర్వాత జింబాబ్వేపైనా అదేరీతిలో ఓటమిపాలయి సెమీస్ అవకాశాలను సంక్లిష్టంచేసుకుంది. తర్వాత గ్రూప్‌లో మిగతా మ్యాచ్‌ల ఫలితాలకోసం ఎదురుచూసింది. దక్షిణాఫ్రికాను భారత్ ఓడించాలని పాకిస్థాన్ ఫ్యాన్స్ కూడా ప్రార్థనలుచేసారు. అనంతరం భారత్‌ను బంగ్లాదేశ్ ఓడించాలని ఇదేవిధంగా కోరుకున్నారు. అయినా ఇవేమీ జరగలేదు. ఇక పాక్ ఆశలన్నీ వదిలేసుకున్న దశలో నెదర్లాండ్స్ సంచలనం నమోదుచేసింది. ఓటమి తర్వాత సఫారీలు మైదానంలో కంటతడిపెట్టుకున్నారు. దక్షిణాఫ్రికా ఓటమి పాలవడంతో అప్పటికే మెరుగైన రన్‌రేట్‌తో ఉన్న పాకిస్థాన్ అనూహ్యంగా సెమీస్‌రేసులోకి వచ్చింది. దీనికితోడు బంగ్లాదేశ్‌పై కాస్త కష్టపడటంతో మరోవిజయం నమోదుచేసి సెమీస్‌లోకి ఒకింత గర్వంగా అడుగుపెట్టింది. అయితే ఈ క్రెడిట్‌మొత్తం నెదర్లాండ్స్‌దే. డచ్ ఆటగాళ్లు ఇచ్చిన గిఫ్టకు పాక్‌ఫ్యాన్స్ థాంక్స్ చెపుతున్నారు. ఈక్రమంలో జట్టుకు పాక్ రిటర్న్ గిఫ్ట్‌కూడా ఇచ్చింది. పాక్ బంగ్లాదేశ్‌ను ఓడించడంతో నెదర్లాండ్స్‌కు తదుపరి టి20 ప్రపంచకప్‌లో పెద్దజట్లతోపాటు నేరుగా ఎంట్రీలభించింది. ఒకవేళ ఆమ్యాచ్‌లో బంగ్లాదేశ్ గెలిచి ఉంటే ఆరుపాయింట్లతో గ్రూపులో రెండోస్థానంలో నిలిచేది. అప్పుడు నెదర్లాండ్స్ నెక్ట్స్‌వరల్డ్‌కప్‌కోసం క్వాలిఫై మ్యాచ్‌లు ఆడాల్సి వచ్చేది. బంగ్లాదేశ్‌పై పాకిస్థాన్ విజయం సాధించి సెమీస్ బెర్త్‌ను ఖాయంచేసుకోవడంతోపాటు నెదర్లాండ్స్‌కు రిటర్న్ గిఫ్ట్‌కూడా ఇచ్చింది. సెమీస్‌లో ఇంగ్లండ్‌తో భారత్ ఈనెల పదవ తేదీ తలపడుతుంది. పాక్‌న్యూజిలాండ్‌నుతొమ్మిదవ తేదీ ఓడిస్తే చిరకాలప్రత్యర్థులమధ్య మరో ఆసక్తికరపోరుకు వేదిక సిద్ధం అవుతుంది. 2007 తరాహా మెగాఫైనల్‌పోరుజరగాలని అందులోభారత్ విజయం సాధించాలని టీమిండియా ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.



# సూర్య క్రీజులో ఉంటే బౌలర్లకు వణుకే

**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌లోసెమీస్‌పోరులో రెండోమ్యాచ్‌గా జరిగే ఇంగ్లండ్ వర్సెస్ భారత్ మ్యాచ్‌లో స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌పైనే అందరి ఫోకస్ పడింది. భారత్‌జట్టులో ఎస్కైను ఓడించడమే లక్ష్యంగా ఇంగ్లండ్‌జట్టుకెప్టెన్ ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో సెమీస్ మ్యాచ్‌లో ఇపుడు ఇతర బౌలర్లకు సూర్యకుమార్ అంటే వణుకుపుడుతున్నట్లు స్పష్టం అవుతోంది,. భారత్ అంటేనే అక్కసుతో రగిలిపోయే పాకిస్థాన్‌నుంచి కూడా సూర్యకుమార్‌పై ప్రశంసలు కురుస్తున్నాయి. మాజీ కెప్టెన్ వసీం అక్రమ్ అయితే ఎస్కైను పొగడ్తలతో ముంచెత్తాడు. విరాట్ కోహ్లీ ఆటతోకాకుండా మాస్‌ఆటతో ఎస్కై రెచ్చిపోతున్నాడని ఫీల్డ్‌కు తగ్గట్లు తన బ్యాటింగ్‌లోమార్పులుచేసుకుని పరుగులు సాధిస్తున్నట్లు తెలిపాడు. ఎస్కై యాదవ్ స్ట్రైకింగ్‌లో ఉంటే ఎలాంటి ఫీల్డింగ్ పెట్టాలో తెలియక ప్రత్యర్థి కెప్టెన్లు తలలు బాదుకుంటున్నారు. ఇక బౌలర్లు అయితే ఎటువంటి బంతులు వేయాలో అర్థంకాక బౌలింగ్‌ను మర్చిపోతున్నారు. జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో సూర్యకుమార్‌లోని అసలైన మిస్టర్ 360 ఆటగాడని ప్రపంచం చూసింది. ఔట్‌సైడ్ స్టంప్‌వేసిన బంతులను ఫైన్‌లెగ్ స్క్వేర్‌లెగ్ దిశలతోపాటుకవర్స్ మీదుగా భారీ షాట్లు ఆడిపరుగులు సాధించిన ఆతడి బ్యాటింగ్‌కు సలాం కొడుతున్నారు. అందువల్లే సెమీస్‌లో సూర్యను ఔట్‌చేయడమే మా టార్గెట్ అంటూ ఇంగ్లండ్ కెప్టెన్ జోస్‌బట్లర్‌పేర్కొన్నాడంటే సూర్య బ్యాటింగ్ తీరు ఏస్థాయిలో ఉందో అవగతం అవుతుంది.



## టి20 వరల్డ్‌కప్‌లో ఐసిసి బెస్ట్ మ్యాచ్‌లు ఇవే

**మెల్‌బోర్న్:** ప్రపంచకప్‌లో పోటీ జట్లమధ్యజరిగినా కూడా కేవలం సూపర్12దశలోనే మంచి ఉత్కంఠగా సాగాయి. ఈ ఏడాది మొదటిరౌండ్‌లోనే షాకింగ్‌ఫలితాలు వచ్చాయి. ఈదశలోనే వెస్టిండీస్ మెగా టోర్నీనుంచి నిష్క్రమించింది. రెండుసార్లు కప్పుగెలిచిన జట్టు కనీసం సూపర్12 దశకు కూడా చేరుకోలేకపోయింది. ఈదశలో సూపర్ 12దశలో బెస్ట్ మ్యాచ్‌ల జాబితాను విడుదలచేసింది. మొత్తం 8 మ్యాచ్‌ల వివరాలున్నాయి. ఐసిసి ప్రకటించిన జాబితాలో నెదర్లాండ్స్, సౌతాఫ్రికా మ్యాచ్ తొలి స్థానంలోఉంది. టి20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా చరిత్రనుదృష్టిలో ఉంచుకుంటే ఈసారి జట్టుసెమీస్‌కు చేరకపోవడం అందరికీ పెద్దషాక్‌ఇచ్చింది. గ్రూప్దశలో చివరిమ్యాచ్‌లో సఫారీలు పసికూన నెదర్లాండ్స్ చేతిలో ఓటమిపాల్యయ్యారు. ఇక బెస్ట్‌మ్యాచ్‌ల జాబితాలో ఐసిసి తొలిర్యాంక్ ఇచ్చింది. తర్వాత భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌మధ్య జరిగిన ఉత్కంఠ మ్యాచ్‌కు రెండోస్థానం వచ్చింది. విరాట్‌కోహ్లీ కెరీర్‌లోనే మంచి ఇన్నింగ్స్‌తో ఈమ్యాచ్‌ను గెలిపించాడు. ఐసిసి ప్రకటించిన ఎనిమిది ఉత్తమమ్యాచ్‌ల్లో తొలిరెండు స్థానాలు నెదర్లాండ్స్ సౌతాఫ్రికా,భారత్‌పాకిస్థాన్‌లు ఆక్రమించాయి.మూడోస్థానంలో ఇంగ్లం డ్‌పై ఐర్లాండ్ విజయం, పాకిస్తాన్‌తో జింబాబ్వే, బంగ్లాదేశ్ జింబాబ్వే, ఆరోస్థానంలో ఆస్ట్రేలియా ఆఫ్ఘనిస్తాన్, ఏడోస్థానంలో భారత్ దక్షిణాఫ్రికా, ఎనిమిదోస్థానంలో ఆస్ట్రేలియా న్యూజిలాండ్ మ్యాచ్‌లు నిలిచాయి.

## సెమీస్ మ్యాచ్‌కు ఇంగ్లండ్ జట్టుకు షాక్

### స్టార్ బ్యాటర్ డేవిడ్ మలాన్ ఔట్

**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌చివరిఘట్టానికి చేరుకుంది. 12 జట్లతో ఆరంభమైన సూపర్12 ముగిసింది. గ్రూప్‌వన్, గ్రూప్2లలో టాప్2లో నిలి చిన మొత్తం నాలుగుజట్లు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. గ్రూప్వన్‌నుంచి న్యూజిలాండ్, ఇంగ్లండ్ జట్లు సెమీస్‌కు చేరుకోగా గ్రూప్2నుంచి భారత్ పాకిస్థాన్ జట్లు సెమీస్‌చేరాయి. నవంబరు తొమ్మిదిన తొలిసెమీస్‌లో పాకిస్థాన్‌తో న్యూజిలాండ్ పదోతేదీ జరిగే సెమీస్‌లో భారత్ వర్సెస్ ఇంగ్లండ్ పోటాపోటీ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈమ్యాచ్‌కు ముందు ఇంగ్లండ్‌జట్టుకు భారీ షాక్‌తగిలింది. జట్టు స్టార్ బ్యాటర్ గాయంతో భారత్‌తోజరిగే మ్యాచ్‌లో ఆడే అవకాశం లేదు. సెమీస్‌కు చేరాలంటే తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో శ్రీలంకతో ఇంగ్లండ్ తలపడిన సంగతి తెలిసిందే. స్టార్‌బ్యాటర్ ఈమ్యాచ్‌లోనే డేవిడ్ మలన్ గాయపడ్డాడు. గజ్జల్లో ఆతడికి గాయం కావడంతో మ్యాచ్‌మధ్యలోనే మైదానం వీడిపోయాడు. ఇంగ్లండ్ ఛేదనలో ఓపెనర్లు బోణీ చేసారు. ఓపెనర్లు పెవిలియన్‌కు చేరాక ఇంగ్లండ్ ఇన్నింగ్స్ కుప్పకూలింది. కీలకసమయంలో మలాన్ రాకపోవడంతో వోక్స్‌లోకలిసి స్టోక్స్ ఇంగ్లండ్‌ను గెలిపించాడు.

## హమ్మయ్య ఆ అంపైర్ సెమీస్‌కు లేడు..

### రిచర్డ్ కెటిల్‌బరోపై క్రికెట్‌ఫాన్స్ మండిపాటు

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ సెమీఫైనల్ మ్యాచ్‌లకు సంబంధించిన మ్యాచ్‌ప్రతినిధులు అంపైర్లు, రిఫరీ జాబితాను ఐసిసి సోమవారం విడుదలచేసింది. సిడ్నీ వేదికగా న్యూజిలాండ్ పాకిస్థాన్‌జట్లమధ్య తొమ్మిదిన తొలిసెమీస్‌కు ఆన్‌ఫీల్డ్ అంపైర్లుగా మరయిస్ ఎరాస్మస్, రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్‌లు ఉంటారు. రిచర్డ్ కెటిల్‌బొరో, మైఖేల్ గాఫ్‌లు థర్డ్, ఫోర్త్ అంపైర్లుగా వెల్లడి అయ్యారు. ఈ మ్యాచ్‌కు రిఫరీగా క్రిస్‌బ్రాడ్ వ్యవహరించనున్నాడు. ఇక పదోతేదీ అడిలైడ్ వేదిగా భారత్ ఇంగ్లండ్ జట్లమధ్య జరిగే రెండో సెమీస్‌కు కుమారధర్మసేన, పాల్ రిఫిల్ ఫీల్డ్ అంపైర్లుగాను, క్రిస్ గఫానీ, రాడ్‌టక్కర్ థర్డ్, ఫోర్త్ అంపైర్లుగా డేవిడ్‌బూన్ మ్యాచ్ రిఫరీగా ఉంటారు. ఐసిసి టోర్నీల్లో టీమిండియాకు అచ్చిరాని అంపైర్‌గా ముద్రపడిన రిచర్డ్ కెటిల్‌బరో ఇంగ్లండ్‌తోమ్యాచ్‌కు ఐసిసి జాబితాలో లేకపోవడంతో భారత్‌పాన్స్ సంతోషంగా ఉన్నారు. కెటిల్‌బరో అంపైర్‌గా లేనందున టీమిండియా సెమీస్ గండం దాటినట్లేనని ఇంగ్లండ్‌పై గెలుపు మనదేనని ఫైనల్‌కు ఎవరువచ్చినా టీమిండియా విజయం ఆపలేరని ధీమాతో ఉన్నారు.

తొమ్మిదేళ్లుగా టీమిండియా ఐసిసి టైటిల్ గెలవకపోవడానికి పరోక్ష కారణం అయిన కెటిల్‌బోరో లేడుకాబట్టి రోహిత్‌సేన విజయంలాంఛనమేనన్న వాదన వినిపిస్తోంది. అయితే 2013నుంచి ఐసిసి టోర్నీల్లో కెటిల్‌బరో అంపైర్‌గా వ్యవహరించిన ప్రతి నాకౌట్ మ్యాచ్‌లోను టీమిండియా ఓటమి పాలయింది. దీనితో కెటిల్‌బోరోపై భారతీయుల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది.

# వచ్చే టి20 ప్రపంచకప్‌కు 12 జట్లు ఖరారు!



న్యూఢిల్లీ: వచ్చే ఏడాదిజరిగే టి20 ప్రపంచకప్‌లో ఆడే 12 జట్లు ఇప్పటికే ఖరారయ్యాయి. ఈ ఏడాదిగ్రూప్‌దశలో పోరాడిన నెదర్లాండ్స్, శ్రీలంకజట్లు కూడా ఈ జాబితాలోఉన్నాయి. ఈ ప్రపంచకప్‌లో టాప్ ఎనిమిదిస్థానాల్లో నిలిచిన జట్లు వచ్చే ఏడాదిప్రపంచకప్ ఆడేందుకు నేరుగా అర్హత సాధించాయి. వీటిలో నెదర్లాండ్స్‌కూడా ఈసారిచేరింది. ప్రస్తుత టి20 కప్ దాదాపు చివరిదశకు చేరింది. మరో వారంరోజుల్లో ఈ మెగా టోర్నీ ముగుస్తుంది. ఈ క్రమంలోనే అభిమానులు వచ్చే ప్రపంచకప్‌గురించి చర్చలు ప్రారంభిస్తారు. యుఎస్ఎ, వెస్టిండీస్ వేదికలుగా 2024లో ఈ మెగా టోర్నీ జరుగుతుంది. అయితే ఈటోర్నీలో ఆడేందుకు ఇప్పటికే 12 జట్లు అర్హత సాధించాయి. సఫారీలపై విజయంతో వచ్చే ఏడాదిజరిగే ప్రనపంచకప్‌లో ఆడేందుకు నెదర్లాండ్స్ నేరుగా అర్హత సాధించింది.మొత్తం 20 జట్లు ఆడే ఈ టోర్నీలో 12 జట్లు ఖరారుకావడం గమనార్హం. ఈఏడాది ప్రపంచకప్‌లో టాప్ ఎనిమిదిగా నిలిచిన జట్లు ఈజాబితాలోకి వచ్చాయి. బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లు కూడా ర్యాంకింగ్స్‌తో అర్హత సాధించాయి. టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్న కారణంగా అమెరికా, వెస్టిండీస్‌కూడా ఈజాబితాలో ఉన్నాయి. ప్రపంచకప్ అర్హతసాధించిన జట్లలో భారత్, ఇంగ్లండ్, పాకిస్థాన్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, నెదర్లాండ్స్, శ్రీలంక, యుఎస్ఎ, వెస్టిండీస్ జట్లు ఉన్నాయి.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. ఓ దశలో అమ్మకాలతో 600 పాయింట్లకుపైగా సెన్సెక్స్ నష్టపోయింది. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో తిరిగి సూచీలు పుంజుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలతో పాటు దేశీయంగా విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు మార్కెట్లను ముందుకు నడిపించాయి. ఉదయం సెన్సెక్స్ 61,188.13 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 234.79 పాయింట్లు పెరిగి 61,185.15 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 85.65 పాయింట్లు పెరిగి 18,202.80 పాయింట్ల వద్ద స్థిరపడింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతీ సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి, నెస్లే ఇండియా వంటి షేర్లు పుంజుకున్నాయి. ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, సన్‌ఫార్మా, టైటాన్ కంపెనీ, కోటాక్ మహీంద్రా బ్యాంకు, డాక్టర్ రెడ్డీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టపోయాయి. బ్రిటానియా ఇండస్ట్రీస్ షేరు ఇంట్రాడేలో 10శాతానికిపైగా పెరిగింది. చివరికి 8.43శాతం లాభంతో రూ.4,125 వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.92 వద్ద స్థిరపడింది.



# మళ్లీ పెరగనున్న సిమెంట్ ధరలు !

**న్యూఢిల్లీ, నవంబరు 7:** వ్యాపారాలను కాపాడుకోవడం కోసం కంపెనీలు ధరలను పెంచనున్నట్లు తెలుస్తోంది. గ్లోబల్ ఫైనాన్స్ సర్వీసెస్ లిమిటెడ్ నివేదిక ప్రకారం నవంబర్‌లో సిమెంట్ ధరను బస్తాకు రూ.10 నుంచి రూ.30 వరకు పెంచాలని యోచిస్తున్నాయని వెల్లడైంది. గత నెలలో ఇప్పటికే బస్తాకు మూడు నుంచి నాలుగు రూపాయలు పెరగ్గా, మళ్లీ 10-30 రూపాయల వరకు పెంచేందుకు సిమెంట్ కంపెనీలు సిద్ధమవుతున్నాయి. సిమెంట్ ఉత్పత్తి, ముడిసరకు ధరల ఆధారంగా ప్రతి నెలా సిమెంట్ బస్తా ధర 2 నుంచి 3శాతం పెరుగుతోంది. తూర్పు, దక్షిణ ప్రాంతాల్లో ఒక శాతం, ఉత్తర, మధ్య ప్రాంతాల్లో ఒకటి నుంచి రెండు శాతం మధ్య సిమెంట్ ధరలు పెరుగుతాయని గ్లోబల్ ఫైనాన్స్ సర్వీసెస్ లిమిటెడ్ పేర్కొంది. అందుకే నవంబర్‌లో సిమెంట్ కంపెనీలు దేశవ్యాప్తంగా సిమెంట్ ధరలను రూ.10-30 మధ్య పెంచాలని చూస్తున్నాయని వెల్లడించింది. వర్షాకాలం, పండుగల జాప్యం కారణంగా అక్టోబర్‌లో నిర్మాణ రంగం చాలా నష్టపోయిందని, అదే సమయంలో అక్టోబర్‌లో కార్మికుల కొరత ఏర్పడిందని తెలుస్తోంది. అయితే పండుగలు ముగియడంతో కంపెనీలు ధరలు పెంచే పనిలో పడ్డారు. అక్టోబర్‌లో పండుగల సీజన్ కారణంగా సిమెంట్ ధరల ద్రవ్యోల్బణం చాలా తక్కువగా ఉంది. రానున్న రోజుల్లో నిర్మాణ రంగం మరింతగా పెరగనున్నందున సిమెంట్ ధర కూడా పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. సిమెంట్ ధరల పెంపుతో నిర్మాణ రంగానికి కచ్చితంగా పెద్ద ఎదురుదెబ్బ తగులుతుందని తెలుస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో సిమెంట్ ముడిసరుకు ధర దాదాపు 30శాతం తగ్గింది. దీంతో సిమెంట్ ఉత్పత్తి వ్యయం తగ్గుతుందని రియల్ ఎస్టేట్ రంగం చెబుతోంది. కానీ సిమెంట్ కంపెనీలు మాత్రం ధరను పెంచే యోచనలో ఉండడం పెద్ద షాక్‌కు కారణమైంది.



## ట్విట్టర్ ఉద్యోగులకు గడువు ఇవ్వాల్సిందే



**న్యూఢిల్లీ, నవంబరు 7:** ట్విట్టర్‌లో భారీస్థాయిలో ఉద్యోగుల కోతపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఎలాన్ మస్క్ తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఖండించారు. దీనివల్ల ప్రభావితమయ్యే ఉద్యోగులకు కొంత సమయం ఇచ్చి ఉండాల్సిందని తెలిపారు. "భారత్‌లో ట్విట్టర్ తమ ఉద్యోగుల్ని తొలగించిన తీరుని మేం ఖండిస్తున్నాం. మరో ఉద్యోగంలోకి మారేందుకు వారికి తగినంత సమయం ఇచ్చి ఉండాల్సింది" అని వైష్ణవ్ తెలిపారు. ట్విట్టర్‌ను సొంతం చేసుకున్న ఎలాన్ మస్క్ ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగుల్ని తొలగించిన విషయం విదితమే. ఖర్చుల్ని తగ్గించుకోవడం, కంపెనీ నష్టాల్ని అదుపు చేయడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. తొలగింపులో భాగంగా భారత్‌లోని సంస్థ ఉద్యోగులను కూడా తొలగించారు. భారత్‌లో 230 మంది ట్విట్టర్‌లో పనిచేస్తున్నారు. వీరిలో దాదాపు 180 మందిని ఇంటికి పంపినట్లు సమాచారం.

## వాహన విక్రయాలు రయ్..రయ్

**న్యూఢిల్లీ, నవంబరు 7:** పండగ సీజన్ అయిన అక్టోబర్‌లో వాహన విక్రయాలు గణనీయంగా పెరిగాయి. గత యేడాదితో పోలిస్తే రిటైల్ అమ్మకాల్లో 48శాతం వృద్ధి నమోదైనట్లు వాహన డీలర్ల సమాఖ్య ఫాడా తెలిపింది. 2021 అక్టోబర్‌లో 14,18,726 వాహనాల రిజిస్ట్రేషన్‌లుగా కాగా, గత నెలలో అవి 20,94,378 యూనిట్లకు చేరాయి. కొవిడ్ విక్రయాలతో పోలిస్తే అమ్మకాలు 8శాతం పెరిగాయి. ప్రయాణ, వాణిజ్య, ద్విచక్ర ట్రాక్టర్లు, త్రిచక్ర వాహనాలు ఇలా అన్ని



విభాగాల్లో వృద్ధి నమోదు కావడం గమనార్హం. ప్రయాణికుల వాహనాల రిటైల్ విక్రయాలు 41శాతం పెరిగి 3,25,645 యూనిట్లకు చేరాయి. ద్విచక్ర వాహనాల్లో 51 శాతం వృద్ధితో 15,71,165 యూనిట్లు, వాణిజ్య వాహనాల విక్రయాలు 25శాతం పెరిగి 74,443 యూనిట్లుగా నమోదయ్యాయి. త్రిచక్ర వాహన విక్రయాల్లో 66శాతం, ట్రాక్టర్ అమ్మకాలు 17శాతం పెరిగాయి.

# ప్రభుత్వ రంగ బ్యాంకులు భేష్

**న్యూఢిల్లీ, నవంబరు 7:** ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంకు ఆఫ్ బరోడా (బిఒబి) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఆకర్షణీయ ఫలితాలు సాధించింది. జులై-సెప్టెంబరులో నికర లాభం 59శాతం పెరిగి రూ.3,313 కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం కూడా రూ.20,271 కోట్ల నుంచి రూ.23,080 కోట్లకు పెరిగింది. నికర వడ్డీ ఆదాయం మరింత అధికంగా 34శాతం పెరిగి రూ.10,714 కోట్లకు చేరింది. నికర వడ్డీ మార్జిన్లు 0.48 శాతంమెరుగై 3.33 శాతానికి చేరింది. స్థూల మొండి బకాయిలు 8.11శాతం నుంచి 5.31 శాతానికి, నికర ఎన్‌పిఎలు 2.83శాతం నుంచి 1.16 శాతానికి దిగివచ్చాయి. మొండి రుణాలకు ప్రొవిజన్లు రూ.2,754 కోట్ల నుంచి భారీగా తగ్గి రూ.1,628 కోట్లకు పరిమితమయ్యాయి. కనీస మూలధన నిష్పత్తి 15.25 శాతంగా నమోదైంది. అదేవిధంగా ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు (ఐఒబి) ఫలితాలు కూడా అనుకున్న రీతిలో ఉన్నాయి. జులై-సెప్టెంబర్‌లో నికర లాభం 33శాతంత పెరిగి రూ.501 కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో రూ.376 కోట్లు మాత్రమే సాధించింది. మొత్తం ఆదాయం రూ.5,028 కోట్ల నుంచి రూ.5,852కోట్లకు చేరింది. స్థూల మొండి బకాయిలు 10.66శాతం నుంచి 8.53 శాతానికి, నికర ఎన్‌పిఎలు 2.77 శాతం నుంచి 2.56 శాతానికి దిగివచ్చాయి. వడ్డీ ఆదాయం రూ.4,255 కోట్ల నుంచి రూ.4,718 కోట్లకు పెరిగింది.




# వాణిజ్యం

## అనిల్ కోసం ముఖేష్ తహతహ

**ముంబై, నవంబరు 7:** అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ దివాలా తీసిన విషయం విదితమే. అయితే ఈ కంపెనీ ఆస్తులను సొంతం చేసుకునే ప్రయత్నంలో ఉంది. అయితే ఆ సెటిల్‌మెంట్ ఎట్టకేలకు రెండేళ్ల తర్వాత ముగుస్తోంది. రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ ముంబైలోని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో తాజాగా దరఖాస్తును దాఖలు చేసింది. ఈ దరఖాస్తులో రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ కంపెనీని, దాని ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎస్క్రో ఖాతాలో 3,720 కోట్ల రూపాయలను డిపాజిట్ చేసేందుకు సిద్ధమని వెల్లడించింది. దీని ద్వారా దివాలా తీసిన రిలయన్స్ కమ్యూనికేషన్ టెలికం టవర్ అండ్ ఫైబర్ ఆస్తులను జియో చేజిక్కించుకోనుం



ది. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కమ్యూనికేషన్స్ టెలికం మార్కెట్లో తీవ్ర పోటీ కారణంగా కష్టమర్లను కోల్పోయింది. దీంతో బ్యాంకులకు చెల్లించాల్సిన రుణాలను డీఫాల్ట్ అయి కంపెనీ దివాళా తీసింది. అయితే కంపెనీకి రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ కింద ఉన్న ఆస్తులను కొనుగోలు చేసేందుకు రిలయన్స్ జియో ఎంపికైంది. అయితే ఆస్తులను సొంతం చేసుకోవడంలో జాప్యం జరుగుతోంది. అయితే రిజల్యూషన్ నిధుల పంపిణీపై రుణదాతల మధ్య వివాదాలు కొనసాగుతున్నందున వాటి విలువ తగ్గుతోందని అక్టోబరు 20న ఎన్‌సిఎల్‌టికి సమర్పించిన నివేదికలో జియో తెలిపింది. ముఖేష్ అంబానీ, అనిల్ అంబానీల మధ్య కొన్నేళ్లుగా అనేక సమస్యలు ఉన్నప్పటికీ రిలయన్స్ కమ్యూనికేషన్స్ దివాళా తీయడంతో అనిల్ అంబానీ సామ్రాజ్యం కుప్పకూలింది. దీంతో ఆర్ కామ్ ఆస్తులను కొనుగోలు చేసేందుకు ఎవరూముందుకు రాకపోవడంతో ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ జియో ఆసక్తి చూపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.